# ఉలూమ్ ఉల్ ఉస్రా

## పీఠిక

**అల్హందులిల్లాహ్ వస్సలాతు వస్సలాం అలా మల్లా నబి బాదహ్ వ అలైహి వ అస్హాబిహి అజ్మయీన్, అమ్మా బాద్ :**

ఇస్లాం తన అనుచరులకు జీవితపు ప్రతి విషయంలో మార్గదర్శకం చేస్తుంది. ఈ బోధనలను ఉలూమ్ ఉల్ ఉస్రాహ్ (----------) అంటారు. ఇవి పరివారపు జీవితానికి సంబంధించినవి. మానవులకు ఒకరిపై మరొకరికి గల హక్కులు, శిక్షణ మరియు సేవ ఎలా చేయాలి, ఇస్లామీ వాతావరణంలో పెళ్ళిళ్ళు ఎలా చేయాలి, ఇంట్లో ఇస్లామీ వాతావరనం ఎలా పెంపొందించాలి ఇత్యాది. ఇలాంటి ముఖ్య విషయాలపై ఈ పుస్తకంలో చర్చించబడింది. అంతేకాక, ముఖ్య సూచనలు, పారిభాషిక పదాలు, ఖుర్ఆన్ మరియు హదీస్ వెలుగులో ఇవ్వబడ్డాయి.

**నేర్చుకోవలసిన పాఠాలు :**

సమాజంలో రోజూ చాలా సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి, వీటి ప్రభావం ఇంట్లో మరియు

పరివారంపై పడుతుంది. వీటిని మనము వెంటనే ఇస్లామీ బోధనల ఆధారంగా పరిష్కరించకపోతే అనేక సంబంధాలు తెగిపోతాయి. ఇస్లామీ బోధనలను సమాజానికి చేరువ చేయడానికి మేము ప్రయత్నిస్తున్నాము. ఈ పుస్తకం అందులోని ఒక భాగమే. అల్లాహ్ మా ప్రయత్నాలను స్వీకరించుగాక, ఆమీన్.

## తయారు చేయబడ్డ బోధనలు :

అల్హందులిల్లాహ్  (అల్లాహ్ కృప వల్ల) 103 పాయింట్లతో "ఉస్రాహ్ అంటే పరివారం" కు సంబంధించిన సమస్యలను ఈ పుస్తకంలో వివరించడం జరిగింది. వీటి గురించి ముఖ్య సూచనలు, పారిభాషిక పదాలు, ఖుర్ఆన్ మరియు హదీస్ వెలుగులో ఇవ్వబడ్డాయి.

## మరజా ఆమా (________)

అనేక ఉలమాల (ఇస్లామీ విద్వాంసుల) కమిటీ ఈ పుస్తకాన్ని అధ్యయనం చేసింది. వారు విలువైన సూచనలు ఇచ్చారు. ఇన్షా అల్లాహ్ (అల్లాహ్ తలిస్తే) ఈ పుస్తకం ద్వారా అందరికీ లాభం చేకూరుతుంది.

## మరజా ఖాసాహ్ : (________)

అనేక ఉలమా (ఇస్లామీ విద్వాంసులు) ఇందులోని విషయాలను తీసివేసారు మరియు కొత్త విషయాలను జోడించారు. దీని వల్ల ఇది ప్రజల కొరకు చాలా లాభదాయకం అవుతుంది.

**ఈ పుస్తకం ఎవరికొరకు :**

వర్క్ షాప్ నడపడానికి లేదా ఉపదేశం ఇవ్వడానికి ఈ పుస్తక అవసరం పడుతుంది, ఇన్షా అల్లాహ్.

**కృతజ్ఞత తెలపడం**

ఈ సందర్భంలో నేను నాకు సహకరించిన ప్రతి ఉలమా మరియు ఇతరులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా షేఖ్ అబ్దుల్లాహ్ ఉమ్రీ, షేఖ్ నూరుద్దీన్ ఉమ్రీ, షేఖ్ అబ్దుర్ రహ్మాన్ ఉమ్రీ, షేఖ్ ముజాహిద్ ఉమ్రీ మరియు అస్క్ ఇస్లాం పీడియా టీం వారందరినీ అనేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అల్లాహ్ వీరందరికీ ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించు గాక, ఆమీన్.

నాలో ఈ ప్రతిభను పెంపొందించిన  నా గురువులు (జామియా దారుస్ సలాం, ఉమరాబాద్, తమిళనాడు, భారతదేశం మరియు జామియా ఇస్లామీయ మదీనా

మునవ్వరా, సౌదీ అరేబియా, అందరికీ నా కృతజ్ఞతలు. అల్లాహ్ అనుగ్రహం మరియు వీరి ప్రయత్నాల మూలంగా నేను ఖుర్ఆన్ ద్వారా ఈ కార్యం ప్రజలకు అందజేయగలుగుతున్నాను. అల్లాహ్ మా అందరి ప్రయత్నాలకు ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక, ఆమీన్!

నోట్ : అవసరమైన చోట మేము అనేక పుస్తకాలలోని వచనాలను మా పుస్తకంలో చేర్చాము. అల్లాహ్ ఆ పుస్తకాల రచయితలకు కూడా ఉత్తమ ప్రతిఫలం ఇవ్వుగాక !

వస్సలాం

షేఖ్ అర్షద్ బషీర్ ఉమరి మదని

స్థాపకుడు, డైరక్టర్, అస్క్ ఇస్లాం పీడియా

**విషయసూచిక**


- **A. ఇంటికి సంబంధించిన ముఖ్య బోధనలు**
- **B. ఇంటి బాగు మరియు శిక్షణకు సంబంధించి కొన్ని సూచనలు**
- **C. తల్లిదండ్రుల పట్ల సంతానం యొక్క బాధ్యతలు, నియమాలు**
- **D. సంతానం పట్ల తల్లిదండ్రుల బాధ్యతలు**

E. ------------- ప్రవక్త పట్ల బాధ్యతలు, నియమాలు
F. దంపతుల సమస్యలను పరిష్కరించే ప్రవక్త విధానాలు
G. దగ్గరి బంధువుల హక్కులు
H. సోదర సోదరీమణుల హక్కులు
I. అగత్యపరుల, పేదల హక్కులు
J. పెద్ద వయసు వారి హక్కులు
K. ఇంట్లో శిక్షణ కోసం కొన్ని సూచనలు
L. ఇంట్లో ఈమాన్ యొక్క ________
M. ఇస్లామీ చట్టం పాటించడం మరియు ఇంటి గురించి ------------ పై శ్రద్ధ
N. ఇంట్లో ధార్మిక చట్ట జ్ఞానం
O. ఇంటి ధార్మిక చట్టాలను తెలుసుకోవాలి
P. ఇంట్లో పిల్లలపై శ్రద్ధ చూపాలి
Q. ఇంటి బయట స్త్రీలు పని చేసే తీరు సంపాదనలో వృద్ధి
R. ఇంటి సమస్యల పరిష్కారం
S. లాభదాయకమైన సూచనలు
T. ఇస్లామీయ చట్ట ప్రకారం పెళ్లి
U. కొన్ని సమస్యలు
V. పిల్లల శిక్షణ – చెక్ లిస్టు
W. పారిభాషిక పదాలు
X. ఖుర్ఆన్ ఆయతులు
Y. హదీసులు

ఇంటికి సంబంధించిన ముఖ్య బోధనలు

1. తౌహీద్ (ఏకదైవారాధన), రిసాలత్ (ప్రవక్తపై విశ్వాసం) మరియు ఆఖిరత్ (పరలోకం) పై ఇంట్లో, ఇంటి బయట శిక్షణ ఇవ్వాలి. మన పెద్దల లేదా సమాజ భయంతో కాదు.
2. ఇల్లు పెద్ద అనుగ్రహం :
   సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :
   "అల్లాహ్ మీ కొరకు మీ ఇండ్లను విశ్రాంతి స్థలాలుగా చేశాడు." **(అల్ నహల్ : 80)**
   ఇమాం ఇబ్నె కసీర్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు : అల్లాహ్ తన దాసులపై తన అనుగ్రహాలను కురిపిస్తూ ఇలా అన్నాడు, ఇల్లు వీరి కోసం విశ్రాంతి స్థలంగా, సురక్షిత స్థలంగా మరియు వారు అన్ని రకాల లాభాలు పొందే స్థలంగా చేశాము." **(తఫ్సీర్ ఇబ్నె కసీర్ : 4/509)**
3. ఇంటి ప్రత్యేకత

   ఇల్లు మన విశ్రాంతి స్థలం కాదా? ఇది భార్యాభర్తలు ఏకాంతంగా ఉండే మరియు భార్యాపిల్లలతో కలిసి ఉండే స్థలం కాదా? ఇది స్త్రీలను పరదాలో ఉంచి, ఆమెను రక్షించే స్థలం కాదా? అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : (____________) "మీరు మీ ఇండ్లలోనే ఆగి ఉండండి. పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా మీ సింగారాన్ని చూపిస్తూ తిరగకండి." **(అల్ హుజురాత్:33)**

మీరు ఫుట్ పాత్ పై లేదా refugee camp లో జీవనం గడిపే,  ఇల్లు లేని వారి నెవరినైనా కలిస్తే, మీకు ఇంటి ప్రాధాన్యత తెలుస్తుంది. నాకు ఒక స్థిరమైన ఇల్లు లేదు, ఎక్కడ పడితే అక్కడ పడుకుంటాను అని చెప్పే మనిషిని చూస్తె మీకు ఇల్లు ఎంత పెద్ద అనుగ్రహమో తెలుస్తుంది. బనూ నజీర్ యూదులతో ప్రతీకారం తీసుకున్నప్పుడు, అల్లాహ్ వారి ఇండ్లను తీసుకొని వారిని రోడ్డుపైకి ఈడ్చాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : (____________)
"___________________________________"

## 4. ఇస్లామీ హోం సైన్స్

తినడం, త్రాగడం, ఇంటి పరిశుభ్రత ఇత్యాదియే ఇస్లామీ సైన్స్ కాదు, ఇంటిలో ఇస్లామీ వాతావరణం సృష్టించి శిక్షణ ఇవ్వడం కూడా ఇస్లామీ సైన్స్ లోని భాగం.

- ఇస్లామీ హోం సైన్స్ దేన్ని అంటారు?

## 5. సంబంధాల ప్రాధాన్యత

అరబీ భాషలో ఒక సామెత ఉంది : "------------------" మానవుడు స్వాభావికంగా ప్రతీది అర్థం చేసుకుంటాడు." **(ముఖద్దమా ఇబ్న్ ---------)**

ప్రపంచంలో మనిషిని వేరుగా ఉంచి కారాగారంలో వేయడం శిక్షించడం అవుతుంది. ఎందుకంటే ఒక మనిషికి మరో మనిషి కనబడకుండా ఉంటే, భయానికి, భీతికి గురిఅవుతాడు. ఇదే కారణంగా ఆదం అలైహిస్సలాం గారి భయం హవ్వా అలైహిస్సలాం ద్వారా దూరమయింది.

అల్లాహ్ భార్య గురించి ఇలా అన్నాడు : -------------

ప్రతి మనిషి ప్రేమను వెతుకుతాడు, కష్టాల్లో ఓదార్పు ఇచ్చేవారు, దుఖాన్ని పంచుకునే, ధైర్యాన్ని ఇచ్చే వారు ఉండాలని కోరుకుంటాడు. భార్యాభర్తలు ఒకరినొకరు ఈ అవసరాన్ని పూర్తి చేయగలరు.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : ______________

"మరి ఆయన సూచనలలో ఒకటేమంటే ; ఆయన మీ కోసం స్వయంగా మీలో నుంచే భార్యలను సృష్టించాడు – మీరు వారి వద్ద ప్రశాంతత పొందటానికి! ఆయన మీ మధ్య ప్రేమనూ, దయాభావాన్ని పొందుపరచాడు. నిశ్చయంగా ఆలోచించే వారి కోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి." **(అర్ రూమ్:21)**

బంధాలను దృఢంగా ఉంచాలి, లేకుంటే అల్లాహ్ శాపానికి గురి అవుతారు, తత్కారణంగా చాలా కోల్పోయే మరియు నష్టం చేకూరే అవకాశం ఉంటుంది.

-------------------------------------------------------

"మీకు ప్రపంచాన్ని  పాలించే అవకాశం దొరికితే, అందులో అత్యాచారం చేస్తారు మరియు బంధాలను

త్రెంచుతారు. ఇలాంటి వారినే అల్లాహ్ శపిస్తాడు మరియు వారి వినే శక్తి మరియు చూసే శక్తిని లాక్కుంటాడు."

- బంధాల ప్రాధాన్యత గురించి ఒక హదీసు తెలియపరచండి?

## B. ఇంటి బాగు మరియు శిక్షణకు సంబంధించి కొన్ని సూచనలు

6. మొదటిది : మనల్ని మరియు మన భార్యా పిల్లలను నరకాగ్ని నుండి కాపాడాలి : (-------------------------------) "ఓ విశ్వాసులారా ! మేరు మిమ్మల్నీ, మీ కుటుంబీకుల్ని అగ్ని బారి నుండి కాపాడుకోండి. (ఆ అగ్ని ఎటువంటిదంటే) మనుషులు, రాళ్ళు దాని ఇంధనం కానున్నారు.దానిపై కర్కషులు, బలిష్టులు అయిన దూతలు నియముతులై ఉన్నారు. అల్లాహ్ ఆజ్ఞలను పాలించటంలో వారు ఏమాత్రం ఆలక్ష్యం చేయరు. పైగా వారికి జారీ చేయబడిన ఆజ్ఞలను వారు ఖచ్చితంగా పాటిస్తారు." **(అల్ తహ్రీం:6)**

7. రెండవది : ఇంటి పెద్దపై ప్రముఖ బాధ్యత ఉంటుంది, దీని గురించి ప్రళయ దినాన అల్లాహ్ ముందు జవాబు ఇవ్వాల్సి ఉంటుంది : దైవప్రవక్త ﷺ ప్రవచించారు : "నిస్సందేహంగా ప్రతి బాధ్యత గల వ్యక్తిని, అతని బాహ్యత గురించి అల్లాహ్

ప్రశ్నిస్తాడు, అతడు దాన్ని నిర్వర్తించాడా లేక వృధా చేశాడా, ప్రతి మనిషిని తన భార్యా బిడ్డల గురించి ప్రశ్నించడం జరుగుతుంది." **(సహీహ్ బుఖారీ:893)**

8. మూడవది : ఇల్లు మనోవాంఛల నుండి రక్షిస్తుంది, చెడుల నుండి కాపాడుతుంది, చెడ్డ వారి నుండి దూరంగా ఉంచుతుంది మరియు నేర సమయంలో రక్షణ ఇస్తుంది :
దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "తన నాలుకపై నియంత్రణ, తన ఇల్లు తన కోసం శాంతి నిలయంగా ఉండే మరియు తన పాపాలపై రోదించే వారి కోసం శుభవార్త ఉంది." **(సహీహ్ తర్గీబ్:2140)**
ఎవరైతే ఈ ఐదు కార్యాల్లో ఏదైనా ఒకటి నిర్వర్తించినచో అల్లాహ్ అతనికి రక్షణ కల్పిస్తాడు : (అందులో ఒకటి) తన ఇంట్లో తన వల్ల ఇతర కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండాలి మరియు అతను ఇతరుల నుండి సురక్షితంగా ఉండాలి."
**(సహీహ్ తర్గీబ్:1268)**
"ఒక ముస్లిం తన చేతులతో చెడును ఆపే శక్తి లేనప్పుడు, సమస్యల వలలో చిక్కుకున్నప్పుడు, అతనికి ఉండే చోటు దక్కితే, అతడు అధర్మ (హరాం) కార్యాల నుండి తనను తాను కాపాడుకోగలడు, తన ఇంటివారిని అందాన్ని ప్రదర్శించడం నుండి రక్షించగలడు మరియు తన పిల్లలను చెడు సహవాసం నుండి కాపాడగలడు."
9. నాలుగవది : ప్రజలు అధిక సమయం తమ ఇండ్లలో గడుపుతారు, ముఖ్యంగా అధిక వేడి, అధిక చలి

మరియు అధిక వర్గాలలో, ఉదయం పూట మరియు రాత్రి సమయంలో తన పనులు పూర్తి చేసుకున్నాక, ఈ సమయాన్ని అల్లాహ్ దాస్యంలో గడపడం చాలా అవసరం, లేకుంటే ఈ సమయం చెడు కార్యాల్లో వృధా అవుతుంది.

**10.** ఐదవది : ముస్లిం సమాజం యొక్క బాగు కోసం ఇంటిపై ధ్యానం ఇవ్వడం చాలా అవసరం. సమాజంలో బాగు ఇంటి ద్వారానే అవుతుంది. ఇండ్ల నుండి ప్రాంతాలు (బస్తీలు) పుడుతాయి, దాని ద్వారానే సమాజం ఉనికిలోకి వస్తుంది. అందువల్ల ఇండ్ల వాతావరణంఇంటి వారి సరిగ్గా ఉన్నప్పుడు సమాజం కూడా అల్లాహ్ ఆదేశాలకు అనుగుణంగా దృఢంగా ఉంటుంది. అల్లాహ్ శత్రువులకు దీటుగా నిలబడగలదు. మంచిని ప్రేరేపిస్తుంది మరియు చెడు నుండి కాపాడుతుంది. ఈ విధంగా ముస్లిం ఇండ్ల నుండి సమాజాన్ని నిర్మించే, తీర్చిదిద్దే వారు ఉనికిలోకి వస్తారు. అందరికీ ఉదాహరణగా ఉండే వారు, ధర్మాన్ని ప్రవచించేవారు, సత్యవంతులు, ఉత్తమ లక్షణాలు గల భార్యాభర్తలు మరియు అన్ని రంగాల్లో ఉత్తములు ప్రభవిస్తారు.

- ఇంటివారిని తీర్చిదిద్దే ఇంకొన్ని విధానాలను తెలియజేయండి?
- సమస్యల వలయంలో ఉన్నప్పుడు ఏం చేయాలి? ఒకవేళ ఇంట్లోనే సమస్యలు ఉంటే ఏం చేయాలి?

### C. తల్లిదండ్రుల పట్ల సంతానం యొక్క బాధ్యతలు, నియమాలు

## 11. మొదటిది : తల్లిదండ్రులను గౌరవించాలి

తల్లిదండ్రులను గౌరవించడం చాలా ప్రముఖమైనది. అల్లాహ్ తనను ఆరాధించమని ఆజ్ఞాపించినప్పుడు, తల్లిదండ్రులను గౌరవించడం మరియు విధేయత చూపడం గురించి కూడా గట్టిగా తాకీదు చేశాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "నీ ప్రభువు స్పష్టంగా ఆజ్ఞాపించాడు : మీరు ఆయనను తప్ప మరొకరెవరినీ ఆరాధించకూడదు. తల్లిదండ్రుల యెడల ఉత్తమంగా వ్యవహరించాలి. నీ సమక్షంలో వారిలో ఒకరుగాని, ఇద్దరుగానీ వృద్ధాప్యానికి చేరుకొని ఉంటే వారి ముందు (విసుగ్గా) "ఉఫ్" అని కూడా అనకు. వారిని కసురుకుంటూ మాట్లాడకు. పైగా వారితో మర్యాదగా మాట్లాడు. అణకువ, దయా భావం ఉట్టి పడే విధంగా నీ భుజాలను వారి ముందు అణచిపెట్టు. "ఓ ప్రభూ ! బాల్యంలో వీరు నన్ను (ప్రేమానురాగాలతో) పోషించినట్లుగానే నీవు వీరిపై దయ చూపు" అని వారి కోసం ప్రార్థిస్తూ ఉండు." **(బనీ ఇస్రాయీల్:23-24)** అస్మా బింత్ అబీ బక్ర్ రజిఅల్లాహుఅన్హా గారు తన తల్లి అవిశ్వాసిగా ఉన్నప్పుడు తన వద్దకు వచ్చిందని అన్నారు. నేను దైవప్రవక్త ﷺ తో అన్నాను : ఓ దైవప్రవక్తా ! నా తల్లి నా వద్దకు వచ్చింది. ఆమె ఇస్లాం స్వీకరించలేదు. నేను ఆమెతో మంచిగా వ్యవహరించాలా? దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : "ఔను (ఆమెతో మంచిగా వ్యవహరించు)." **(సహీహ్ బుఖారీ:2620)**

## 12. రెండవది : తల్లిదండ్రుల ఆజ్ఞ శిరసావహించాలి

తల్లిదండ్రుల ఆజ్ఞ పాటించే విషయంలో అల్లాహ్ చాలా గట్టిగా తాకీదు చేశాడు. వారు షిర్క్ (బహుదైవారాధన) తప్ప ఏది ఆజ్ఞాపించినను దాన్ని తప్పకుండా శిరసాహించాలి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మరి మేము మానవునికి అతని తల్లిదండ్రుల విషయంలో గట్టిగా తాకీదు చేశాము – అతని తల్లి అతణ్ణి ప్రయాసపై ప్రయాసకు ఓర్చుకుంటూ తన గర్భంలో మోసింది. మరి అతని పాలను విడిపించటానికి రెండు సంవత్సరాలు పట్టింది. (కనుక ఓ మానవుడా!) నువ్వు నాకూ, నీ తల్లిదండ్రులకూ కృతజ్ఞుడువై ఉండు. (ఎట్టకేలకు మీరంతా) మరలి రావలసింది నా వద్దకే. ఒకవేళ నీకు తెలియని వారినెవరినైనా నాకు భాగస్వాములుగా నిలబెట్టమని వారిద్దరూ నీపై ఒత్తిడి తీసుకువస్తే మటుకు నువ్వు వారి మాట వినకు. ప్రపంచంలో మాత్రం వారి యెడల ఉత్తమరీతిలో మసలుకో. అయితే (మార్గానుసరణ విషయంలో మాత్రం) నా వైపు మరలి ఉన్న వారినే ఆదర్శంగా తీసుకో. ఆ తరువాత మీరంతా నా వైపుకే మరలి రావలసి ఉంటుంది. అప్పుడు నేను మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మలన్నింటినీ తెలియ పరుస్తాను." **(లుఖ్మాన్:14-15)**

ముఘైరా రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "నిస్సందేహంగా

అల్లాహ్ మీ తల్లుల అవిధేయతను మీపై హరాం (అధార్మికం) చేశాడు." **(సహీహ్ బుఖారీ:6473, సహీహ్ ముస్లిం:4486)**
అనస్ రజిఅల్లాహుఅన్హు ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త ﷺ గారిని పెద్ద పాపాల గురించి అడిగినప్పుడు, ఆయన ﷺ ఇలా ప్రవచించారు : "అల్లాహ్ తో షిర్క్ (బహుదైవారాధన) చేయడం, ఎవరినైనా అకారణంగా హత్య చేయడం, తల్లిదండ్రుల అవిధేయత మరియు అసత్య సాక్ష్యం ఇవ్వడం." **(సహీహ్ బుఖారీ:5977, సహీహ్ ముస్లిం:261)**

**13.** మూడవది : తల్లిదండ్రులతో ఉత్తమ రీతిలో మెలగాలి

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "తండ్రి దాస్యం మరియు అతనితో ఉత్తమ రీతిలో మెలగడం యొక్క ఉత్తమ ఉదాహరణ, అతని మరణం తరువాత అతని మిత్రులతో సంబంధం ఉంచడం మరియు తండ్రి ప్రేమను అతని మిత్రులకు పంచడం."
**(సునన్ అబూ దావూద్:5143, సహీహ్)**
అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : ఆ మనిషి అవమానం పాలు కాను, గౌరవ భంగం కాను, నిందించబడు కాను, అడగబడింది : ఓ దైవప్రవక్తా, ఎవరు? ఆయన ﷺ ప్రవచించారు : "ఆ మనిషి ఎవరైతే,

తన తల్లిదండ్రులు ఇద్దరినీ లేదా వారిలో ఒక్కరిని పొంది కూడా, (వారిని సంతోషపెట్టి) స్వర్గం పొందలేక పోయాడో." **(సహీహ్ ముస్లిం:651)**
తల్లిదండ్రులతో ఉత్తమ రీతిలో మెలగడంపై అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "రండి, మీ ప్రభువు మీపై నిషేధించిన వస్తువులు ఏవో మీకు చదివి వినిపిస్తాను. అవేమంటే : అల్లాహ్ కు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లిదండ్రుల యెడల ఉత్తమరీతిలో మెలగండి. పేదరికపు భయంతో మీ సంతానాన్ని హతమార్చకండి. మేము మీకూ ఆహారం ఇస్తున్నాము. వారికీ ఇస్తాము. సిగ్గుమాలిన పనులు – అవి బాహాటంగా జరిగేవైనా, గుట్టుగా జరిగేవైనా – వాటి దరిదాపులకు కూడా వెళ్ళకండి. సత్య (న్యాయ) బద్ధంగా తప్ప అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణినీ హతమార్చకండి. మీరు ఆలోచించి పనిచేస్తారని, అల్లాహ్ మీకు ఈ విషయాలను గురించి గట్టిగా తాకీదు చేశాడు. **(సూరా అనాం:151)**
అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : మేము ఇస్రాయీల్ వంశస్థుల నుండి వాగ్దానం తీసుకున్నాము (దాన్ని గుర్తుకు తెచ్చుకోండి) : "అల్లాహ్ ను తప్ప వేరెవరినీ ఆరాధించకూడదు. తల్లిదండ్రుల యెడల ఉత్తమంగా మెలగాలి. అలాగే బంధువులను, అనాథలను, అగత్యపరులను (ఆదరించాలి). ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి. నమాజును నెలకొల్పుతూ ఉండాలి, జకాత్ ఇస్తూ ఉండాలి." అయితే మీలో కొద్దిమంది

తప్ప అందరూ మాట తప్పారు, ముఖం తిప్పుకున్నారు. **(సూరా బఖరహ్:83)**
ఇంకా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అల్లాహ్ ను ఆరాధించండి, ఆయనకు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించండి. బంధువుల పట్ల, తండ్రిలేని బిడ్డల పట్ల, నిరుపేదల పట్ల, ఆత్మీయులైన పొరుగువారి పట్ల, బంధువులు కాని పొరుగు వారి పట్ల, ప్రక్కనున్న మిత్రులపట్ల, బాటసారుల పట్ల, మీ అధీనంలో ఉన్న బానిసల పట్ల ఔదార్యంతో మెలగండి. నిశ్చయంగా అల్లాహ్ అహంకారంతో విర్రవీగేవారిని, బడాయి కొట్టే వారిని ఎంతమాత్రం ఇష్టపడడు." **(సూరా నిసా:36)**
మరోచోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మేము మనిషికి, తన తల్లిదండ్రుల యెడల ఉత్తమరీతిలో వ్యవహరించవలసినదిగా తాకీదు చేశాము. అతని తల్లి బాధను భరిస్తూ గర్భంలో అతన్ని మోసింది. బాధను భరిస్తూనే అతన్ని ప్రసవించింది. అతన్ని గర్భంలో మోయటానికి, అతని పాలు విడిపించటానికి ముప్పై మాసాల కాలం పట్టింది. తుదకు అతను పూర్తి పరిపక్వతకు, అంటే నలభై ఏళ్ల ప్రాయానికి చేరుకున్నప్పుడు ఇలా విన్నవించుకున్నాడు : "నా ప్రభూ ! నీవు నాపై, నా తల్లిదండ్రులపై కురిపించిన అనుగ్రహ భాగ్యాలకుగాను కృతజ్ఞతలు తెలుపుకునే, నీ ప్రసన్నతను చూరగొనే విధంగా సత్కార్యాలు చేసే సద్బుద్ధిని నాకు ప్రసాదించు. ఇంకా నా సంతానాన్ని కూడా సజ్జనులుగా తీర్చిదిద్దు. నేను నీ వైపునకే

మరలుతున్నాను, నేను నీ విధేయులలో ఒకణ్ణి." **(సూరా అహ్ఖాఫ్:15)**
అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ అల్ ఆస్ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "అల్లాహ్ సంతోషం తల్లిదండ్రుల సంతోషంలో ఉంది, మరియు అల్లాహ్ ఆగ్రహం తల్లిదండ్రుల ఆగ్రహంలో ఉంది." **(సునన్ తిర్మిజి:1899, అస్ సిల్సిలతుల్ సహీహా:516)**

- తల్లిదండ్రుల ప్రాముఖ్యత పై బుఖారీ మరియు ముస్లిం హదీసులను తెలుపండి?

**14.** నాలుగవది : తల్లిదండ్రుల జీవిత అవసరాలను తీర్చాలి :

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "తాము ఏం ఖర్చు చేయాలి? అని వారు నిన్ను ప్రశ్నిస్తున్నారు. మీరేం ఖర్చు చేసినా అది మీ తల్లిదండ్రుల కొరకూ, బంధువుల కొరకూ, అనాథల కొరకూ, నిరుపేదలు, బాటసారుల కొరకూ ఖర్చు చేయాలి. మీరు ఏ మేలు చేసినా అల్లాహ్ కు దాని గురించి తెలుసు అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. **(సూరా బఖరహ్:215)**
మావియా బిన్ జాహెమా రజిఅల్లాహుఅన్హా కథనం, నా తండ్రి దైవప్రవక్త ﷺ సమక్షంలో హాజరై ఇలా విన్నవించుకున్నారు, నాకు యుద్ధంలో పాల్గొనాలని

ఉంది. మీతో సంప్రదించడానికి వచ్చాను. ఆయన ﷺ, నీ తల్లి ఉందా? అని అడిగారు. అతను ఔను, అని అన్నాడు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు : "ఆమె సేవను నీ కర్తవ్యంగా భావించు, ఎందుకంటే తల్లి కాళ్ళ కింద స్వర్గం ఉంది." **(సునన్ నసాయి:3102, షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ దీన్ని హసన్ అన్నారు)**

**15.** ఐదవది : తల్లిదండ్రులను తిట్టకూడదు :

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ అల్ ఆస్ రజిఅల్లాహుఅన్హు కథనం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : తల్లిదండ్రులను తిట్టడం మహా పాపం. ఎవరైనాతన తల్లిదండ్రులను తిడతాడా? అని అడగబడింది. ఆయన ﷺ సెలవిచ్చారు : "అవును, ఇతరుల తండ్రిని తిడితే ఎదుటి వాడు అతని తండ్రిని తిడుతాడు, మరియు ఇతరుల తల్లిని తిడితే, ఎదుటి వాడు అతని తల్లిని తిడుతాడు." **(సహీహ్ ముస్లిం:313)**

**16.** ఆరవది : తల్లిదండ్రుల కోసం దుఆ (ప్రార్థన) చేయాలి :

అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ఒక విశ్వాసికి మరణం తరువాత కూడా పుణ్యం చేకూర్చే కార్యాలు – ఒకటి జ్ఞానం, తాను నేర్చుకున్నది మరియు దాన్ని

ఇతరులకు నేర్పినది, రెండోది పుణ్య కార్యాలు చేసే సంతానం, మూడోది అతడు ఇతరులకు చదవడానికి ఇచ్చిన ఖుర్ఆన్, నాలుగవది అతడు నిర్మించిన మస్జిద్, ఐదవది అతడు బాటసారుల కోసం నిర్మించిన బాటసారుల శాల, ఆరవది అతడు స్థాపించిన నీళ్ళ బావి, ఏడవది అతడు తన జీవితంలో తన ధనం నుండి చేసిన దానం – ఈ కార్యాల పుణ్యం మరణించిన తరువాత కూడా లభిస్తుంది."

తల్లిదండ్రుల కొరకు ఈ విధంగా దుఆ చేయండి : "మా ప్రభూ ! నన్ను, నా తల్లిదండ్రులను, విశ్వాసులను లెక్క తేల్చే రోజున క్షమించు." **(సూరా ఇబ్రాహీం:41)**

"ఓ ప్రభూ ! బాల్యంలో వీరు నన్ను (ప్రేమానురాగాలతో) పోషించినట్లుగానే నీవు వీరిపై దయ జూపు." **(సూరా బనీ ఇస్రాయీల్:24)**

**17.** కొన్ని కార్యాలు తల్లిదండ్రులను కష్టపెడతాయి, వాటి నుండి దూరంగా ఉండడం చాలా అవసరం.

1. వారిని దుఃఖపెట్టడం
2. వారిని భయపెట్టడం
3. వారి హృదయాల్లో నిరాశ నింపడం
4. వారికి కళ్ళు చూపడం
5. వారికి అవిధేయత చూపడం

6. వారి మాటలను నిర్లక్ష్యం చేయడం
7. తమ ఆంతరంగిక సమస్యలు వారికి తెలుపడం
8. వారిపై ఖర్చు చేయడంలో పిసినారితనం చూపడం
9. వారిపై చేసిన ఉపకారాలను గుర్తు చేయడం
10. వారి మరణం కోరడం

(_____________)

- తల్లిదండ్రులు అధార్మిక (హరాం) కార్యం చేయమని ఆజ్ఞాపిస్తే ఏం చేయాలి?
- తల్లిదండ్రులకు జ్ఞానం లేనిచో వారితో ఎలా వ్యవహరించాలి?

## D. సంతానంపై తల్లిదండ్రుల బాధ్యతలు

**18.** మొదటిది : పుణ్య సంతానం యొక్క దుఆ :

మొదటి బాధ్యత ఏమిటంటే, తనకు పుణ్య సంతానం ప్రసాదించమని అల్లాహ్ ను వేడుకోవాలి. అల్లాహ్ ఖుర్ఆన్ లో ఈ కార్యాన్ని విశ్వాసుల ప్రతీక అన్నారు. వారు ఇలా ప్రార్థిస్తూ ఉంటారు : “ఓ మా ప్రభూ ! నువ్వు మా భార్యల ద్వారా, మా సంతానం ద్వారా మా కళ్ళకు చలువను ప్రసాదించు. మమ్మల్ని దైవభక్తిపరుల

(ముత్తఖీన్ ల) నాయకునిగా చేయి." **(సూరా ఫుర్ఖాన్:74)**

హసన్ బస్రీ రహిమహుల్లాహ్ గారిని ఈ ఆయత్ గురించి అడిగితే ఆయన ఇలా అన్నారు, ఒక ముస్లిం తన భార్య, తన సోదరులు మరియు తన బంధువులను అల్లాహ్ విధేయులుగా చూడడం – దీని కంటే గొప్ప కంటి చలువ ఏముంటుంది? ఇబ్నె జరీహ్ ఇందులో కొంత జోడించారు - బంధువులు పాపాలు చేసి మాకు అడ్డుగా ఉండకూడదు." **(తైసీర్ ఉర్ రహ్మాన్:1307/0)**

అల్లాహ్ తల్లిదండ్రులకు సంతానం ప్రసాదించినప్పుడు, వారి మంచి కోసం అల్లాహ్ ను వేడుకోవాలి. దీని గురించి అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "మూడు దుఆల స్వీకరణ గురించి ఎలాంటి సందేహం లేదు : పీడితుని దుఆ, ప్రయాణికుని దుఆ మరియు తల్లిదండ్రులు తమ సంతానం కోసం చేసే దుఆ." **(సునన్ ఇబ్న్ మాజహ్:3863, అల్ సిల్సిలా సహీహా:596)**

**19.** రెండోది : సజ్జనులైన భార్య భర్తల ఎంపిక

భార్య ఎంపిక మంచిగా ఉంటే, పిల్లల శిక్షణ మంచిగ ఉంటుంది. ఇదే భర్త ఎంపికలో కూడా వర్తిస్తుంది.

**20.** మూడవది : పిల్లలను హతమార్చరాదు :

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "రండి, మీ ప్రభువు మీపై నిషేధించిన వస్తువులు ఏవో మీకు చదివి వినిపిస్తాను. అవేమంటే; అల్లాహ్ కు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లిదండ్రుల యెడల ఉత్తమ రీతిలో మెలగండి. పేదరికపు భయంతో మీ సంతానాన్ని హతమార్చకండి. మేము మీకూ ఆహారం ఇస్తున్నాము, వారికీ ఇస్తాము. సిగ్గు మాలిన పనులు – అవి బాహాటంగా జరిగేవైనా, గుట్టుగా జరిగేవైనా – వారి దరిదాపులకు కూడా వెళ్ళకండి. సత్య (న్యాయ)బద్ధంగా తప్ప అల్లాహ్ నిషేధించిన ఏ ప్రాణినీ హతమార్చకండి. మీరు ఆలోచించి పనిచేస్తారని, అల్లాహ్ మీకీ విషయాలను గురించి గట్టిగా తాకీదు చేశాడు." **(సూరా అల్ అనాం:151)**

అల్లాహ్ మరో చోట ఇలా సెలవిచ్చాడు : "దారిద్ర్య భయంతో మీరు మీ సంతానాన్ని చంపేయకండి. వారికీ, మీకూ ఉపాధిని ఇచ్చేది మేమే. ముమ్మాటికీ వారి హత్య మహాపాతకం." **(సూరా బనీ ఇస్రాయీల్:31)**

భార్యాభర్తలు ఇద్దరూ గర్భం రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు, ఒకవేళ :

1. ప్రాణానికి ఆపద ఉంటే,
2. ఏదైనా హానికరమైన వ్యాధి అందేశం ఉంటే,
3. సుఖం కోసం (భార్యాభర్తల మధ్య).

అకారణంగా లేదా దారిద్ర్యపు భయంతో గర్భాన్ని పడగొట్టడం మహాపాపం. **(వివరణ కోసం చూడండి : ఆదాబ్ అల్ జఫాఫ్ అల్బానీ)**

**21.** నాలుగవది : సంతానానికి మంచి పేరు పెట్టాలి, అఖీఖా (ముండనం) చేయాలి :

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "పిల్లాడు తన అఖీఖా కు తాకట్టు పెట్ట బడి ఉన్నాడు, ఏడవ దినం అతని తరఫున (జంతు) బలి ఇవ్వబడుతుంది, అతనికి నామకరణం చేయబడుతుంది, అతని తల వెంట్రుకలు తీయబడతాయి." **(సునన్ ఇబ్నె మాజహ్:3165, సునన్ నసాయి:4225, సునన్ అబీ దావూద్:2837, షేఖ్ అల్బానీ గారు దీన్ని సహీహ్ అన్నారు – అల్ ఇర్వా:1165)**

దైవప్రవక్త ﷺ పేర్ల గురించి ఇలా ప్రవచించారు : "మీ పేర్లలో అల్లాహ్ కు అధికంగా నచ్చే పేర్లు : అబ్దుల్లాహ్ మరియు అబ్దుర్ రహ్మాన్." "మరో ఉల్లేఖనంలో 'హారిస్' అనే పేరు కూడా ప్రస్తావించబడింది." **(సహీహ్ ముస్లిం:5587, అల్ సిల్సిలతుల్ సహీహా:904)**

చెడ్డ పేరు పెట్టడం వల్ల చాలా సమస్యలు ఎదురవుతాయి. దీని గురించి సయీద్ బిన్ ముసైబ్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు :
"మా తాతగారు (హజన్ బిన్ అబీ వహబ్) దైవప్రవక్త ﷺ సేవలో హాజరయ్యారు. దైవప్రవక్త ﷺ మీ పేరు ఏమిటి?

అని అడిగారు. ఆయన, 'హజన్' (అంటే కఠినం) అని అన్నారు. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు, నీవు 'సహల్' (అంటే మృదుత్వం) అని అన్నారు. దానికి ఆయన నా పేరు మా తండ్రి గారు పెట్టారు, నేను దీన్ని మార్చను అన్నారు. ఆ తరువాత మా పరివారంలో కఠినం మరియు సమస్యల పరంపర సాగింది, అని సయీద్ బిన్ ముసైబ్ రహిమహుల్లాహ్ అన్నారు. **(సహీహ్ బుఖారీ:6190)**

**22.** ఐదవది : సంతానానికి మంచి శిక్షణ ఇవ్వాలి :

ఈ విషయంలో ఇబ్న్ ఖయ్యిం రహిమహుల్లాహ్ ఇలా అన్నారు : ఎవరైతే తన సంతానానికి శిక్షణ ఇవ్వడంలో బాధ్యతారహితంగా ప్రవర్తించారో, వారు చాలా పెద్ద పొరపాటు చేశారు, ఎందుకంటే సంతానంలో అధిక శాతం కీడు తల్లిదండ్రుల ద్వారానే వస్తుంది. తలిదండ్రులు బాధ్యతారహితంగా ఉండి, ధార్మిక జ్ఞానాన్ని ఇవ్వకుంటే, ఆ సంతానం స్వయానికి మరియు తల్లిదండ్రులకు ఎలాంటి లాభం చేకూర్చదు. ఒక తండ్రి తన కొడుకును అతని దుర్వ్యవహారంపై కోప్పడితే, అతను ఇలా అన్నాడు : నాన్నగారు! చిన్నతనంలో మీరు నా హక్కును నెరవేర్చలేదు, అందువల్ల నేను పెద్దయ్యాక నీతో దుర్వ్యవహారం చేశాను. మీరు నన్ను చిన్నతనంలో వృధా చేస్తే, పెద్దయ్యాక నేను మిమ్మల్ని వృధా చేశాను.

ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, సరిఅయిన శిక్షణ ఇవ్వకపోవడం (శిక్షణ హత్య) శారీరక హత్య కంటే పెద్దది. (__________)

**23.** సంతానానికి మంచి శిక్షణ ఇవ్వకపోవడం యొక్క నష్టాలు :

1. మరణం తరువాత తల్లిదండ్రులు సంతానపు ప్రార్ధనలు (దుఆలు) పొందలేరు.
2. సమాజంలో తల్లిదండ్రులకు గౌరవం దక్కదు.
3. అనేక సమయాల్లో తల్లిదండ్రులకు సిగ్గు పడాల్సి వస్తుంది.
4. వృద్ధాప్యంలో పిల్లల వల్ల శాంతి లభించదు, సరికదా వారి మోసానికి గురవుతారు.
5. పిల్లలు తల్లిదండ్రుల సంపదకై జగడమాడుతారు.
6. సరిఅయిన శిక్షణ పొందని పిల్లలు పెళ్లి తరువాత తమ సంసార జీవితాన్ని పాడుచేసుకుంటారు.
7. పరివారపు జగడాల్లో ఇంకా వృద్ధి అవుతుంది.
8. జాతి సామగ్రులు నాశనం అవుతాయి.
9. ప్రళయ దినం నాడు అల్లాహ్ వద్ద ప్రశ్నించబడతారు.
10. తమ సంతానానికి మంచి శిక్షణ ఇవ్వలేని తల్లిదండ్రులు మోసానాకి పూనుకుంటారు.

**24.** వాట్స్ అప్ మరియు పేస్ బుక్ వాడే విధానాలు :

- ఖుర్ఆన్ లేదా హదీస్ వచనాలు మీ వద్ద వచ్చినప్పుడు వాటిని ఫార్వర్డ్ చేసే ముందు చెక్ చేసుకోవాలి లేదా యోగ్యుడైన ధార్మిక విద్వాంసుడిని సంప్రదించాలి. ఎందుకంటే అందులో ఏదైనా నిరాధారమైన హదీసు ఉంటే, దాన్ని ఇతరులకు పంపిన పాపం మానపై ఉంటుంది.
- వాట్స అప్ ను ఇతరుల చెడులను తెలియజేసే సాధనంగా వాడకూడదు. ఒక్క చాడీను వ్యాపింపజేస్తే లక్షల మంది యొక్క పాపపు భారం మీపై ఉంటుంది, అది కూడా మీకు తెలియకుండానే.
- ఇతరులను అగౌరవపరచకూడదు, ఇతరుల రహస్యాలు తెలుసుకునే ప్రయత్నం చేయకూడదు, ఎందుకంటే ఇతరుల గౌరవాన్ని భంగం చేసే వాడిని అల్లాహ్ అవమానపరుస్తాడు.
- తేనెటీగగా మారండి, అది సువాసనపైనే ఉంటుంది మరియు ఇతరులకు లాభదాయకమైన తేనే ఇస్తుంది. ఎవరికీ ఎలాంటి లాభం చేకూర్చని విషయాలను వాట్స అప్ ద్వారా వ్యాపింపజేయకూడదు. ఇతరులకు సంతోషాన్ని ఇచ్చే విషయాలు తప్ప దుఖాన్ని పంచే విషయాలు తెలుపకూడదు. అశుద్ధం, మాలిన్యంపై కూర్చునే ఈగలా ఉండకండి.
- మన నేత మరియు దేశం గురించిన చెడు విషయాలను ఇతరులకు చేరవేయకండి.

బాధ్యత గల పౌరునిగా మెలగండి. స్వతంత్రంగా మీ ధర్మాన్ని పాటించగలుగుతున్నారు, దీని కోసం అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపండి.

- ఇతరుల, ప్రత్యేకంగా ఉలమా (ధార్మిక విద్వాంసుల) లోపాలను బహిరంగం చేయకూడదు. ఇతరుల లోపాలను వెదికే బదులు స్వయంగా తమ లోపాలను తెలుసుకొని వాటిని సరిదిద్దుకోవాలి. ఇతరుల లోపాలను ఎత్తి చూపడానికి అందరి వద్ద నాలుక ఉంటుంది.
- ఏ విషయాన్ని అయినా షేర్ చేసే ముందు చెక్ చేసుకోవాలి, ఎందుకంటే తెలియకుండా ఏదైనా షరియత్ కు (ఇస్లామీ చట్టానికి) విరుద్ధమైన మాట వ్యాపింపజేస్తే అవకాశం ఉంటుంది.
- ఎవరికైనా ఏదైనా మెసేజ్ పంపేటప్పుడు అది సరిఅయిన సమయమా లేదా అని చూసుకోవాలి.
- మీ వద్ద వచ్చిన ప్రతి విషయాన్ని షేర్ చేయడం తప్పనిసరి కాదు. దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : “విన్న ప్రతి విషయాన్ని చెబుతూ తిరగడం, మనిషి అసత్యుడు అని తెలియజేస్తుంది.” అందువల్ల నిరూపితమైన విషయాన్నే షేర్ చేయాలి.
- ఎల్లప్పుడూ వాట్స్ అప్ వాడకూడదు. బంధువులతో ఉన్నప్పుడు, క్లాస్ లో ఉన్నప్పుడు, తల్లిదండ్రులతో ఉన్నప్పుడు మరియు స్నేహితులతో ఉన్నప్పుడు వాట్స

అప్ ను మూసివేయాలి. అంటే, అవసరమైనప్పుడే దాన్ని వాడాలి.

- ఎంత సమయం వాట్స్ అప్ లో వాడుతున్నామో చూసుకోవాలి. మరియు ఎంత సమయం ఖుర్ఆన్ అర్థం చేసుకుంటూ చదవడంలో, ధర్మ జ్ఞానం పొందడంలో వాడుతున్నామో చూసుకోవాలి. ఇంకా ఎంత సమయం వేరే విషయాల్లో వాడుతున్నాము అని అధ్యయనం చేయాలి. ఆ తరువాత సమయాన్ని సరిగ్గా వాడే విధానం తయారు చేసుకోవాలి.
- ప్రజలకు సరిఅయిన ఖుర్ఆన్, హదీసు జ్ఞానాన్ని తెలియజేసి, వారిలో ఉన్న భ్రమలను, తప్పుడు పోకడలను దూరం చేయాలి. కాని తౌహీద్ ను మూలం చేసుకొని పనిచేయాలి.
- ఇతరులకు పంపించే విషయాలు అన్నీ మీ కార్య పత్రంలో లిఖించబడుతుంది. అందువల్ల మనము ఎల్లప్పుడూ మన కార్య పత్రంలో పుణ్యాలు రాయబడాలని ప్రయత్నించాలి మరియు పాప కార్యాలు లిఖించబడకుండా జాగ్రత్తపడాలి.

**25.** ఆరవది : నమాజ్ చేయమని ప్రోత్సహించాలి :

పిల్లలు ఏడు సంవత్సరాలకు చేరినప్పుడు వారికి నమాజ్ అలవాటు చేయాలి. వారు 10 సంవత్సరాలకు చేరినప్పుడు నమాజ్ కోసం వారిని

శిక్షించవచ్చు. ఈ వయసులో వారి పడకను కూడా వేరు చేయాలి.
అల్లాహ్ నమాజ్ గురించి ఖుర్ఆన్ లో ఇబ్రాహీం అలైహిస్సలాం దుఆ ను పేర్కొన్నారు : "నా ప్రభూ! నన్ను నమాజును నెలకొల్పేవానిగా చెయ్యి. నా సంతతి నుండి కూడా (ఈ వ్యవస్థను నేలకొల్పే వారిని నిలబెట్టు). ప్రభూ! నా ప్రార్థనను ఆమోదించు."
**(సూరా ఇబ్రాహీం:40)**

దైవప్రవక్త ఇలా ప్రవచించారు : "మీ పిల్లలు 7 సంవత్సరాల వయసుకు చేరినప్పుడు వారికి నమాజ్ చేయమని ఆదేశించండి, 10 సంవత్సరాల వయస్సుకు చేరినప్పుడు నమాజ్ కోసం వారిని కొట్టండి, వారిని వేరుగా పడుకోబెట్టండి." **(ముస్నద్ అహ్మద్:181/2, షేక్ షుఐబ్ గారు దీన్ని ధ్రువీకరించారు).**
కొట్టడం అంటే హాని కలిగే విధంగా కొట్టడం కాదు, శిక్షణ కోసం కొట్టే దెబ్బలు. **(ఫతావా షేఖ్ అల్బానీ)**

ఈసా అలైహిస్సలాం గురించి ఖుర్ఆన్ లో ఇలా ఉంది : "అతను తన కుటుంబీకులకు నమాజు గురించి, జకాత్ గురించి ఆదేశిస్తూ ఉండేవాడు. అతను తన ప్రభువు సన్నిధిలో ప్రియతముడు."
**(సూరా మర్యం:55)**

అందువల్లే అల్లాహ్ దైవప్రవక్త ﷺ గారికి తమ ఇంటివారిని నమాజ్ గురించి ఆదేశించండి అని

అన్నారు : “నీ కుటుంబీకులకు నమాజు గురించి తాకీదు చెయ్యి. నువ్వు సయితం దానిపై స్థిరంగా ఉండు. మేము నీ నుంచి ఉపాధిని అడగటం లేదు. పైగా మేమే నీకు ఉపాధిని ఇస్తున్నాము. చివరికి మంచి జరిగేది భయభక్తులకే.” **(సూరా తాహా:132)**

“కొందరి అభిప్రాయం ప్రకారం ఇది పూర్తి జాతికి వర్తిస్తుంది. అంటే ప్రతి ఒక్కరు తమ ఇంటి వారిని నమాజ్ గురించి ఆదేశించాలి. దైవప్రవక్త ﷺ ఈ ఆదేశంలో అందరికంటే ముందు. మీరు నమాజును పాటించండి అని ఆయనతో ﷺ అనబడింది. ప్రపంచ కార్యాల్లో పడి నమాజును మరువకూడదు.” **(తైసీర్ ఉర్ రహ్మాన్:915/1)**

**26.** ఏడవది : పిల్లలతో ప్రేమానురాగాలతో మెలగాలి :

ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : “ఏ దాసుడు లేదా దాసిని పై అల్లాహ్ కూతుళ్ళ భారం వేస్తాడో, వారు వారితో ఉత్తమ రీతిలో వ్యవహరిస్తే, ఆ కూతుళ్ళు వారిని నరకం నుండి కాపాడే సాధనం అవుతారు.” **(సహీహ్ బుఖారీ:5995)**
అబూ సయీద్ ఖుద్రీ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : “ఎవరి పోషణలో అయితే ముగ్గురు కూతుళ్ళు లేదా సోదరీమణులు కలిగి ఉండి, వారితో ఉత్తమంగా

వ్యవహరిస్తారో, వారికి స్వర్గం లభిస్తుంది." **(సహీహ్ అల్ అదబ్ అల్ ముఫ్రద్ అల్ అల్బానీ:103/1)**
దైవప్రవక్త ﷺ సమాజంలో ప్రేమానురాగాలను పెంపొందించడానికి విలువైన మార్గదర్శకాలు చేశారు : "చిన్న వారిపై దయ చూపని వారు మరియు పెద్ద వారిని గౌరవించని వారు, మాలోని వారు కారు." **(సునన్ తిర్మిజి:19191, సిల్సిలా సహీహా:2196)**
ఆయన ﷺ ప్రబోధన ఇలా ఉంది : "దయ చూపని వాడిపై కూడా దయ చూపబడదు." **(సహీహ్ బుఖారీ:5997)**

**27.** ఎనిమిదవది : ఇస్లాం ధార్మిక బోధనలు బోధించాలి :

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "జ్ఞానం అర్జించడం ప్రతి ముస్లింపై అనివార్యం." **(సునన్ ఇబ్నె మాజహ్ : 22)**
జ్ఞానం అనగా రెండు రకాల జ్ఞానం : ధార్మిక జ్ఞానం మరియు ప్రాపంచిక జ్ఞానం. ఇందులో ధార్మిక జ్ఞానం అనివార్యం, ప్రాపంచిక జ్ఞానం మాత్రం అనివార్యం కాదు.
తల్లిదండ్రులు తమ పిల్లలను మంచిని బోధించాలి మరియు చెడు నుండి ఆపాలి.

**28.** తొమ్మిదవ : న్యాయం మరియు సమానత్వం స్థాపించాలి :

సంతానంలో  న్యాయం మరియు సమానత్వం గురించి ఇమాం బుఖారీ మరియు ఇమా ముస్లిం నుమాన్ బిన్ బషీర్ రజిఅల్లాహుఅన్హు గారి హదీసును ఉల్లేఖించారు. ఆయన కథనం, మా తండ్రి గారు నన్ను తీసుకొని దైవప్రవక్త ﷺ సమక్షంలో హాజరయి ఇలా అన్నారు, నేను నా కొడుకు కోసం ఒక బానిసను ఇచ్చివేశాను. దైవప్రవక్త ﷺ ఇలా ప్రశ్నించారు : నీవు ఇలాగే ప్రతి కొడుకుకు బానిసను ఇచ్చావా? లేదు, అని ఆయన జవాబిచ్చారు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : "నీవు ఇతని దగ్గర నుండి కూడా వాపసు తీసుకో." **(సహీహ్ బుఖారీ:2586, సహీహ్ ముస్లిం:4186)**
మరో ఉల్లేఖనంలో దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు అని ఉంది : నీవు ఇతర సంతానంతో కూడా ఇలాగే చేశావా? లేదు, అని ఆయన జవాబిచ్చారు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు : "అల్లాహ్ కు భయపడు, మీ సంతానంతో న్యాయంగా, సమానత్వంతో వ్యవహరించు."
మరో ఉల్లేఖనంలో దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు అని ఉంది : నీవు ఇతర కొడుకులకు కూడా ఇలాగే బానిసను ఇచ్చావా? లేదు, అని ఆయన అన్నారు. దానికి దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "నన్ను సాక్షిగా చేయకు. నేను అన్యాయానికి సాక్షిగా ఉండను. ఆ తరువాత ఇలా అన్నారు : నీ సంతానంలో అందరూ నిన్ను సమానత్వంగా చూడాలని నీకు ఉండదా? ఔను, అని అతను అన్నాడు. ఆయన ﷺ ఇలా అన్నారు : "కావున నీవు కూడా వారితో

వ్యవహారంలో సమానత్వం పాటించు." **(సునన్ ఇబ్నె మాజహ్: 2375)**

**29.** పదవది : సంతానం కోసం సాధ్యమైనంత ధనం ఉంచాలి :

సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ రజిఅల్లాహుఅన్హు కథనం, నేను మక్కాలో అనారోగ్యానికి గురయ్యాను, దైవప్రవక్త ﷺ నన్ను పరామర్శించడానికి వచ్చారు. నేను ఇలా అన్నాను : ప్రవక్తా నా వద్ద ధనం ఉంది, నా ధనం అంతా నేను దానం చేయగలనా? దైవప్రవక్త ﷺ ప్రవచించారు : లేదు. సగం ధనం చేయగలనా, అని నేను అడిగాను. లేదు, అని దైవప్రవక్త ﷺ జవాబిచ్చారు. సరే, మూడో వంతు చేయగలనా, అని నేను అడిగాను. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "సరే ! కాని మూడో వంతు కూడా ఎక్కువే. నీవు నీ వారసులను ధనవంతులుగా వదలివెళ్ళడం దీని కంటే మంచిది. వారు ఇతరుల ముందు చేయి చాచేలా, వారిని అగత్యపరులుగా వదలి వెళ్ళకూడదు. నీవు ఖర్చు చేసినదంతా నీ కోసం దానం (పుణ్యం) అవుతుంది. నీవు నీ భార్య నోటిలో వేసే ముద్ద కూడా దానమే. అల్లాహ్ నిన్ను జీవించి ఉంచుతాడని ఆశిద్దాము మరియు నీ ద్వారా కొందరికి లాభం, కొందరికి నష్టం చేకూర్చుతాడు." **(సహీహ్ బుఖారీ:2742)**

- తల్లిదండ్రులు తమ సంతానం విషయంలో మంచి శిక్షణ ఇవ్వకపోతే, వారి హక్కు నెరవేర్చకపోతే ఏమవుతుంది?
- సంతాన శిక్షణ విషయంలో ఉమర్ రజిఅల్లాహుఅన్హు హదీసును ఉల్లేఖించండి?
- సోషల్ మీడియా ఉపయోగించే విధానాన్ని తెలుపండి?

## E. భార్యాభర్తల మధ్య అనివార్యమైనవి మరియు వారి బాధ్యతలు

### (1) భార్య అనివార్యపు కార్యాలు

**30.** మొదటిది : భర్తను సంతోషపెట్టాలి :

అల్లాహ్ సెలవిచ్చాడు : "భర్తలకు స్త్రీలపై హక్కులున్నట్లే స్త్రీలకు కూడా వారిపై హక్కులున్నాయి – కాని ఉత్తమ రీతిలో! కాకపోతే పురుషులకు స్త్రీలపై ఒకింత ప్రాధాన్యత ఉంది. అల్లాహ్ సర్వాధికుడు, వివేచనాపరుడు." **(సూరా బఖరహ్:228)**

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ఐదు పూటల నమాజు పాటించే స్త్రీ, రమజాన్ ఉపవాసాలు పాటించే స్త్రీ, తన శీలాన్ని పరిరక్షించే స్త్రీ, భర్తకు విధేయత చూపే స్త్రీ, అతణ్ణి సంతోషపెట్టే స్త్రీ కొరకు స్వర్గపు

ఎనిమిది ద్వారాలు తెరిచి ఉంచబడతాయి, ఇందులో ఏ ద్వారం నుండి అయినా ప్రవేశించవచ్చు." **(సహీహ్ అల్ జామె:660)**

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "భర్త ఇంటిలో ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా నఫిల్ (ఐచ్ఛిక) ఉపవాసం పాటించరాదు, భర్త ఉన్నప్పుడు అతని అనుమతి లేకుండా ఎవరినీ ఇంటిలోనికి రానివ్వకూడదు, భర్త సంపాదన నుండి అతని అనుమతి లేకుండా దానధర్మాలు చేయవచ్చు, దీని సగ భాగం పుణ్యం భర్తకు లభిస్తుంది." **(సహీహ్ బుఖారీ:5192, సహీహ్ ముస్లిం:2370)**

**31.** రెండవది : భర్త ఆజ్ఞను శిరసావహించాలి :

ఇంట్లో వ్యవస్థ స్థాపించడానికి అల్లాహ్ భర్తను అధికారిగా చేశాడు : అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "పురుషులు స్త్రీలపై అధికారులు. ఎందుకంటే అల్లాహ్ ఒకరికి ఇంకొకరిపై విశిష్టతను వొసగాడు. అదీగాక పురుషులు తమ సంపదను (వారిపై) ఖర్చుపెట్టారు. కనుక గుణవంతులైన స్త్రీలు విధేయులై ఉంటారు. తమ భర్తలు లేని సమయంలో అల్లాహ్ రక్షణలో ఉంటూ (తమ శీలాన్ని, భర్త సంపదను) కాపాడుతారు. ఏ స్త్రీలు అవిధేయతకు పాల్పడతారని మీకు భయం ఉంటుందో వారికి నచ్చజెప్పండి. (అవసరమైతే) పడక దగ్గర వారిని వేరుగా ఉంచండి. వారిని కొట్టండి. ఆ తరువాత వారు గనక మీకు విధేయులైతే వారిని

అనవసరంగా వేధించే ఉద్దేశ్యంతో సాకులు వెతక్కండి. నిశ్చయంగా అల్లాహ్ సర్వోన్నతుడు, గొప్పవాడు." **(సూరా నిసా:34)**

- భర్తపై పోషించే బాధ్యత వేయబడింది, స్త్రీపై కాదు.
- ఉన్నత స్థానం బాధ్యతతో వస్తుంది : ఉన్నత స్థానం బడాయి కోసం కాదు, బాధ్యత నెరవేర్చడానికి.
- ఖుర్ఆన్ లో జర్బ్ అనుమతి ఇవ్వబడింది. దీని వివరణ మరియు హద్దు దైవప్రవక్త ﷺ నిర్ణయించారు.
- "జర్బా ఘైర్ ముబ్రహ్" గాయం రాని దెబ్బ.
- స్త్రీని కొట్టడం అల్లాహ్ కు నచ్చదు.
- దైవప్రవక్త ﷺ తన జీవితంలో భార్యలను కోప్పడ్డారు, కాని ఎన్నడూ ఏ భార్యను కొట్టలేదు.
- "నషోజా" అంటే పెద్ద తప్పులు, చిన్న చిన్న తప్పులు కావు.
- కొట్టడానికి దూరంగా ఉండండి.
- వదలడం వల్ల స్త్రీ జీవితం పాడయ్యే అవకాశం ఉండి, కొట్టడం వల్ల బాగుపడే అవకాశం ఉంటే, కొట్టవచ్చు – కాని హద్దులో ఉండి.
- కొట్టడం వల్ల పెద్ద గాయం అయితే, భర్త పరలోకం పాడయ్యే అవకాశం ఉంది.

అందువల్ల కొట్టడం తేలిక కాదు. దీని నుండి దూరంగా ఉండాలి, ఎందుకంటే :

1. అల్లాహ్ కు నచ్చనిది, 2. ప్రతి నియమం పాటించడం తేలిక కాదు, 3. దైవప్రవక్త ﷺ ఎన్నడూ కొట్టలేదు.

దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : “కోపంలో తన భార్యను కొట్టడం నాకు అయిష్టం, అదే రోజు అతను ఆమెతో సంభోగం చేయవచ్చు.” **(బుఖారీ:5204)**

ఈ హదీసు ద్వారా తెలిసేది ఏమిటంటే :

1. కొట్టక పోవడం మంచిది.
2. దైవప్రవక్త ﷺ ద్వారా కొట్టడం నిరూపితం కాలేదు.

దైవప్రవక్త ﷺ ప్రవచించారు : “భర్త తన వైపు చూసినప్పుడు అతణ్ణి సంతోషపెట్టే స్త్రీ, భర్త ఆజ్ఞాపించిన దాన్ని శిరసావహించే స్త్రీ, తన విషయంలో గాని తన సంపాదన విషయంలో గాని భర్తకు అయిష్టమైన విషయం మాట్లాడని స్త్రీ అందరికంటే ఉత్తమ స్త్రీ.” **(సిల్సిలతుల్ సహీహా:1838)**

**32.** మూడవది : భర్త సంపాదనను పరిరక్షించడం :

దైవప్రవక్త ﷺ ప్రవచించారు : "తన ఇంటిని సురక్షితంగా ఉంచే బాధ్యత స్త్రీది, దాని గురించి ఆమెను అడగడం జరుగుతుంది." **(సహీహ్ బుఖారీ:893)**

దైవప్రవక్త ﷺ ప్రవచించారు : "నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో అతని ప్రమాణం! తన భర్త హక్కును నేరవేర్చనంత వరకు స్త్రీ అల్లాహ్ హక్కును నెరవేర్చలేదు." **(సునన్ ఇబ్నె మాజహ్:1853, అల్ సిల్సిలా సహీహా:1203)**

**33.** నాలుగవది : భర్తకు కృతజ్ఞత చూపాలి :

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ఈ రోజు నేను నరకాన్ని చూశాను, ఇలాంటి దృశ్యం (ఇంతకూ ముందు) ఎన్నడూ చూడలేదు, నరకంలో నేను స్త్రీల ఆధిక్యత చూశాను." "ఓ దైవప్రవక్తా! వారు ఎవరు?" అని సహాబా విన్నవించుకున్నారు. ఆయన ﷺ సెలవిచ్చారు : "తన భర్తకు కృతఘ్నత చూపే మరియు పరోపకారాన్ని విస్మరించే స్త్రీ, మీరు ఒక స్త్రీపై అనేక ఉపకారాలు చేసిననూ, ఆమె ఇష్టానికి విరుద్ధంగా (ఏదైనా) చేస్తే ఇలా అంటుంది : నేను నీ నుండి ఎలాంటి మంచి పొందలేదు." **(సహీహ్ ముస్లిం:2109)**

అబూ సయీద్ ఖుద్రీ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం, దైవప్రవక్త ఈద్ ఉల్ అజ్హా లేదా ఈద్ ఉల్ ఫితర్ నాడు ఈద్ గాహ్ కు వెళుతుండగా, స్త్రీల విషయం వస్తే ఆయన ﷺ ఇలా ప్రవచించారు : "ఓ స్త్రీలు! దానం చేయండి, నేను నరకంలో స్త్రీలు ఎక్కువ ఉండటాన్ని చూశాను, స్త్రీలు విన్నవించుకున్నారు : ఓ దైవప్రవక్తా! దీని కారణం ఏమిటి? ఆయన ﷺ ప్రవచించారు : మీరు ఎక్కువ ఆరోపణలు చేస్తారు మరియు తమ భర్తకు కృతఘ్నత చూపుతారు."
నరకంలో స్త్రీల ఆధిక్యత ఉంది, అలాగే స్వర్గంలో కూడా స్త్రీల ఆధిక్యత ఉంది. దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : ప్రతి స్వర్గ వాసికి ఇద్దరు స్త్రీలు దొరుకుతారు." **(సహీహ్ బుఖారీ:304)**

- మంచి స్త్రీ విశేషాలు తెలుపండి?
- పవిత్ర మరియు ఉత్తమ భార్య విశేషాలపై పరిశోధించండి.

## 34. (2) భర్తల అనివార్యపు కార్యాలు

దైవప్రవక్త ﷺ ప్రవచించారు : "ప్రపంచమంతా అందంతో నిండి ఉంది, అందులో ఉన్నతమైనది, పవిత్ర స్త్రీ." **(సహీహ్ ముస్లిం:3649)**

భర్తపై భార్య హక్కు ఉన్నట్లే, భార్యపై భర్త హక్కులు కూడా ఉన్నాయి, క్రింద వాటిని వివరంగా వివరించాము. దైవప్రవక్త ﷺ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిఅల్లాహుఅన్హు తో ఇలా అన్నారు : "నిస్సందేహంగా నీ భార్య హక్కు నీపై ఉంది." **(సహీహ్ బుఖారీ:1974)**

**35.** మొదటిది : మంచిని చేయాలి / వీలైనంత సంతోషంగా ఉంచాలి :

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "విశ్వసించిన ఓ ప్రజలారా! మీరు బలవంతంగా స్త్రీలకు వారసులై కూర్చోవటం మీకు ధర్మసమ్మతం కానేరదు. మీరు వారికి ఇచ్చిన దానిలో (మహర్) నుంచి కొంత సొమ్ము కాజేసే ఉద్దేశ్యంతో వారిని ఆపి ఉంచుకోకండి. ఒకవేళ వారు గనక బాహాటంగా ఏదైనా నీతి మాలిన పనికి పాల్పడితే అది వేరే విషయం. వారితో ఉత్తమ రీతిలో కాపురం చేయండి. ఒకవేళ వారు మీకు నచ్చకపోతే బహుశా ఏదో ఒక్క విషయం మూలంగా మీకు నచ్చకపోవచ్చు. కాని మీకు నచ్చని ఆ విషయంలోనే అల్లాహ్ అపారమైన శుభాన్ని పొందుపరచాడేమో! (మీకేం తెలుసు?)" **(సూరా నిసా:19)**

దైవప్రవక్త ﷺ ప్రవచించారు : "స్త్రీల విషయంలో ఎల్లప్పుడూ మంచిని, శుభాన్ని కోరండి." **(సహీహ్ బుఖారీ:3331, ముస్లిం:3644)**

**36.** రెండవది : తిట్లకు, దూషణలకు దూరంగా ఉండాలి :

హకీమ్ బిన్ ముఆవియహ్ తన తండ్రి ద్వార ఉల్లేఖించారు, ఆయన ఇలా అన్నారు : ఓ ముహమ్మద్! మా భార్యలకు మాపై ఏ హక్కు ఉంది? ఆయన ﷺ ప్రవచించారు : "మీరు తిన్నప్పుడు వారిని కూడా తినిపించండి, మీరు తొడిగినప్పుడు వారికి కూడా తొడిగించండి, వారి ముఖంపై కొట్టకండి, వారిని దూశించకండి, ఇంట్లో తప్ప బయట వారితో వేరుగా ఉండకండి." **(సునన్ అబీ దావూద్:2142, షేఖ్ అల్బానీ దీన్ని ధ్రువీకరించారు).**

దైవప్రవక్త ﷺ హదీస్ : "ఒక ముస్లింను దూషించడం కపటం మరియు అతనితో జగడం చేయడం అవిశ్వాసం." **(సహీహ్ బుఖారీ:6044)**

మరో హదీసులో ఇలా ఉంది : "ఇతరులను దూషించే వాడు, అశ్లీలంగా, చెడుగా మాట్లాడేవాడు, విశ్వాసి కాడు." **(సునన్ తిర్మిజి:1977, అల్ సిల్సిలతుల్ సహీహా:320)**

**37.** మూడవది : ఉత్తమ రీతిలో వ్యవహరించాలి :

ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం, దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "మీ భార్యతో ఉత్తమంగా మెలిగేవాడు మీలో ఉత్తముడు, నేను నా భార్యల విషయంలో మీ

అందరికంటే ఉత్తముణ్ణి, అని ఆయన ﷺ అన్నారు." **(సునన్ అబూ దావూద్:1977, అల్ సిల్సిలతుస్ సహీహా:285)**

అల్లాహ్ స్త్రీలతో ఉత్తమంగా వ్యవహరించండి అని చెబుతూ ఇలా అన్నాడు : "ఉపవాస కాలంలోని రాత్రులలో మీరు మీ భార్యలను కలుసుకోవటం మీ కొరకు ధర్మసమ్మతం చేయబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు. మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారనే సంగతి అల్లాహ్ కు తెలుసు. అయినప్పటికీ ఆయన క్షమాగుణంతో మీ వైపుకు మరలి, మీ తప్పును మన్నించాడు. ఇకనుంచి మీరు మీ భార్యలతో (ఉపవాసపు రాత్రులందు) రమించడానికీ, అల్లాహ్ మీ కొరకు రాసిపెట్టిన దాన్ని అన్వేశించటానికీ మీకు అనుమతి ఉంది. తొలిజాములోని తెలుపు నడిరేయి నల్లని చారలో నుండి ప్రస్ఫుటం అయ్యే వరకూ తినండి, త్రాగండి. ఆ తరువాత (వీటన్నింటినీ పరిత్యజించి) రాత్రి చీకటి పడే వరకు ఉపవాసం ఉండండి. ఇంకా – మీరు మస్జిదులలో 'ఏతెకాఫ్' పాటించే కాలంలో మాత్రం మీ భార్యలతో సమాగమం జరపకండి. ఇవి అల్లాహ్ (నిర్ధారించిన) హద్దులు. మీరు వాటి దరిదాపులకు కూడా పోకండి. ప్రజలు అప్రమత్తంగా ఉండగలందులకుగాను అల్లాహ్ తన ఆయాతులను ఇలా విడమరచి చెబుతున్నాడు." **(సూరా బఖరహ్:187)**

అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "ప్రజలారా! భార్యలతో మంచి రీతిలో మెలిగే విషయం గురించి నా మాట వినండి, నిస్సందేహంగా వీరి (స్త్రీల) సృష్టి ఫక్లీ తో అయ్యింది, ఫక్లీ లో వంకర ఉంటుంది, మీరు ఆ వంకరను (గట్టిగా) సరిచేయడానికి ప్రయత్నిస్తే అది విరిగిపోతుంది, దాన్ని అలాగే వదలిపెడితే అది ఎన్నటికీ సరికాదు. అందువల్ల భార్యలతో ఉత్తమ రీతిలో మెలగే విషయంలో నా మాట వినండి." **(సహీహ్ బుఖారీ:3331, సహీహ్ ముస్లిం:3644)**

మరో హదీసులో ఇలా ఉంది : స్త్రీ ఫక్లీ ద్వార సృష్టించబడింది, నీవు ఎట్టి పరిస్థితుల్లో దాన్ని సరి చేయలేవు, నీవు ఆన్ని (ఆమెను) వంకరగా ఉంచి ఆనందం పొందితేనే ఆనందం పొందగలవు, దాన్ని (ఆమెను) సరి చేయడానికి ప్రయత్నిస్తే విరిగిపోతుంది, విరగడం అంటే తలాఖ్ (------)." **(సహీహ్ ముస్లిం:1468)**

**38.** నాలుగవది : కొట్టకూడదు :

అబ్దుల్లాహ్ బిన్ ---------- రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "మీలో ఎవరూ తమ భార్యను ఉదయంపూట కొట్టి, రాత్రి వేళ ఆమెతో సంభోగం చేయడం చేయకండి." **(సహీహ్ బుఖారీ:5204)**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ఏ స్త్రీలు అవిదేయతకు పాల్పడతారని, మీకు భయం ఉంటుందో వారికి నచ్చజెప్పండి. (అవసరమైతే) పడక దగ్గర వారిని వేరుగా ఉంచండి. వారిని కొట్టండి. ఆ తరువాత వారు గనక మీకు విధేయులైతే వారిని అనవసరంగా వేధించే ఉద్దేశ్యంతో సాకులు వెతక్కండి." **(సూరా నిసా:34)**

**39.** ఐదవది : సమయం ఇవ్వండి :

ఇమాం బుఖారీ రహిమహుల్లాహ్ గారు అబూ జాఫర్ రజిఅల్లాహుఅన్హు ద్వారా ఇలా ఉల్లేఖించారు : దైవప్రవక్త ﷺ సల్మాన్ మరియు అబూ దర్దా రజిఅల్లాహుఅన్హుం మధ్య సంధి చేశారు. సల్మాన్ రజిఅల్లాహుఅన్హు అబూ దర్దా రజిఅల్లాహుఅన్హు ఇంటికి వెళ్ళారు. అక్కడ ఉమ్మె దర్దా రజిఅల్లాహుఅన్హా మలినమైన దుస్తులు ధరించి ఉన్నారు. ఆయన అన్నారు : మీ పరిస్థితి ఇలా ఎందుకు ఉంది? మీ సోదరుడు అబూ దర్దా కు ప్రపంచంతో ఎలాంటి సంబంధం లేదు, అని ఆమె అన్నారు. అప్పుడు అబూ దర్దా వచ్చి, ఆమె కోసం భోజనం తయారు చేసి ఇలా అన్నారు : తినండి. నేను ఉపవాసంలో ఉన్నాను, అని ఆమె అన్నారు. సల్మాన్ రజిఅల్లాహుఅన్హు ఇలా అన్నారు : మీరు తిననంత వరకు నేను కూడా తినను. అప్పుడు అబూ దర్దా రజిఅల్లాహుఅన్హు కూడా తిన్నారు. రాత్రి అయ్యింది, అబూ దర్దా రజిఅల్లాహుఅన్హు నమాజ్ కోసం

వెళ్ళసాగారు, అప్పుడు సల్మాన్ రజిఅల్లాహుఅన్హు ఇలా అన్నారు : పడుకోండి. రాత్రి చివరి ఘడియలో సల్మాన్ రజిఅల్లాహుఅన్హు గారు అబూ దర్దా రజిఅల్లాహుఅన్హు తో ఇలా అన్నారు : నీపై అల్లాహ్ హక్కు కూడా ఉంది, నీ శరీరం హక్కు కూడా ఉంది, నీ ఇంటి వారి హక్కు కూడా ఉంది, అందువల్ల ప్రతి ఒక్కరికి వారి హక్కు ఇవ్వాలి. అబూ దర్దా రజిఅల్లాహుఅన్హు దైవప్రవక్త ﷺ గారి సన్నిధిలో హాజరయి ఈ విషయాన్ని చెప్పారు. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం, "ఆమె ఒక ప్రయాణంలో దైవప్రవక్త ﷺ తో పాటు ఉన్నారు. ఆమె దైవప్రవక్త ﷺ తో ఒక పరుగు పోటీలో పాల్గొని గెలిచారు. (కొంత సమయం తరువాత) ఆమె శరీరం కాస్త బరువెక్కింది. మరో ప్రయాణంలో ఇలాగే పరుగు పందెంలో పాల్గొనారు. అప్పుడు దైవప్రవక్త ﷺ గెలిచారు. **(సహీహ్ బుఖారీ:1968)**
ఆయన ﷺ ఇలా ప్రవచించారు : "ఆయిషా ! ఇది ఆ పరుగు పందానికి ప్రతీకారం." **(సునన్ అబి దావూద్:3578, సహీహ్)**

40. ఆరవది : నరకాగ్ని నుండి రక్షించాలి :

అల్లాహ్ తాలా ఇలా సెలవిచ్చాడు :
"ఓ విశ్వాసులారా! మీరు మిమ్మల్నీ, మీ కుటుంబీకుల్ని అగ్ని బారి నుండి కాపాడుకోండి. (ఆ అగ్ని ఎటువంటిదంటే) పురుషులు, రాళ్ళు దాని

ఇంధనం కానున్నారు. దానిపై కర్కషులు, బలిష్టులు అయిన దూతలు నియమితులై ఉన్నారు. అల్లాహ్ ఆజ్ఞను పాటించడంలో వారు ఏమాత్రం ఆలక్ష్యం చేయరు. పైగా వారికి జారీ చేయబడిన ఆజ్ఞలను వారు ఖచ్చితంగా పాలిస్తారు." **(అత్ తహ్రీం:6)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "మీలో ప్రతి ఒక్కరు బాధ్యులు, ప్రతి ఒక్కరితో వారి పరివారం మరియు వారి క్రింద పని చేసే వారి గురించి ప్రశ్నించబడుతుంది. నేత అతని ప్రజల గురించి ప్రశ్నించబడుతాడు. పురుషుడు తన ఇంటికి బాధ్యుడు, కావున అతని ఇంటివారి గురించి అతడు ప్రశ్నించబడుతాడు. స్త్రీ తన భర్త ఇంటికి బాధ్యురాలు, కావున దాని గురించి ఆమె ప్రశ్నించబడుతుంది. దాసుడు తన అధికారి సంపదకు బాధ్యుడు, కావున దాని గురించి అతడు ప్రశ్నించబడుతాడు. మీలో ప్రతి ఒక్కరు బాధ్యులు, ప్రతి ఒక్కరితో వారి పరివారం మరియు వారి క్రింద పని చేసే వారి గురించి ప్రశ్నించబడుతుంది. **(సహీహ్ బుఖారీ:893, సహీహ్ ముస్లిం:1829)**

41. ఏడవది : భార్యపై ఖర్చు చేయాలి :

అబూ మసూద్ అన్సారీ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "నిస్సందేహంగా ముస్లిం (విశ్వాసి) తన భార్యా బిడ్డలపై ఖర్చు చేసి, దాని ప్రతిఫలం ఆశిస్తే, అది అతని కోసం దానంగా

లెక్కించబడుతుంది." **(సహీహ్ బుఖారీ:4006, సహీహ్ ముస్లిం:2322)**
అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఒక దీనార్ నీవు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తావు, ఒక దీనార్ బానిసను విడిపించడానికి ఖర్చు చేస్తావు, ఒక దీనార్ పేదవారిపై ఖర్చు చేశావు, మరియు ఒక దీనార్ ఇంటివారిపై ఖర్చు చేశావు, అందులో ఇంటివారిపై ఖర్చు చేసిన దీనార్ ప్రతిఫలం అధికం." **(సహీహ్ ముస్లిం:995)**
సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "నీవు అల్లాహ్ సంతోషాన్ని ఆశించి చేసే ప్రతి పనిలో నీకు ప్రతిఫలం లభిస్తుంది. నీవు నీ భార్య నోటిలో వేసే అన్నపు ముద్దకు కూడా అల్లాహ్ ప్రతిఫలమిస్తాడు." **(సహీహ్ బుఖారీ:4409, సహీహ్ ముస్లిం:1628)**

42. ఎనిమిదవది : మహర్ (వధువుకు ఇచ్చే కట్నం) :

ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "స్త్రీలకు మీరు మహర్ సొమ్మును మనస్ఫూర్తిగా ఇవ్వండి. ఒకవేళ వారు గనక తమంతట తాముగా – ఇష్టపూర్వకంగా – మహర్ లో కొంత మొత్తాన్ని వదలిపెట్టినట్లయితే సంతోషంగా (నిస్సంకోచంగా) దాన్ని అనుభవించండి." **(నిసా:4)**
దైవప్రవక్త ﷺ ప్రవచనం : "అల్లాహ్ వద్ద మహా పాపం ఉంది – ఆ పురుషునికి ఎవరైతే స్త్రీని వివాహమాడి, తన అవసరాలను తీర్చుకొని, ఆమెకు విడాకులిచ్చి,

ఆమె మహర్ ను కూడా ఇవ్వనివాడు." **(అల్ సిల్సిలతుస్ సహీహా:999)**

43. తొమ్మిదవది : భార్యను ఇంటి అందంగా భావించాలి :
భార్యకు ఇంట్లో సదుపాయాలు కలిగించాలి, కష్టాల్లో వేయకూడదు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మీరు మీ ఇండ్లలోనే ఆగి ఉండండి. పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా మీ సింగారాన్ని చూపిస్తూ తిరగకండి. నమాజు చేస్తూ ఉండండి, జకాతు ఇస్తూ ఉండండి, అల్లాహ్ కు ఆయన ప్రవక్తకు విధేయత చూపుతూ ఉండండి. ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయాలన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధపరచాలన్నది అల్లాహ్ అభిలాష."
**(అహ్జాబ్:33)**

- ఏ విషయం అల్లాహ్ కు చాలా బాధిస్తుంది, హదీసు వెలుగులో తెలపండి?
- భర్తపై తన భార్య హక్కులు ఏమిటో, హదీసు వెలుగులో తెలపండి?

## F. దంపతుల సమస్యలను పరిష్కరించే ప్రవక్త విధానాలు

1. చిరునవ్వుతో సమస్యలను పరిష్కరించాలి.

2. చూసీ చూడనట్టుగా ఉండాలి.

3. మంచి ఉద్దేశ్యంతో చర్చ జరిపి ఇద్దరి మధ్య సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాలి.

4. కావాలని చేసే పొరపాటును శిక్షణ ద్వారా సరి చేయాలి.

5. అప్పుడప్పుడు చిన్నపాటి కోపాన్ని ప్రదర్శించాలి.

6. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పొరపాటుకు కారణం తెలుసుకోవాలి.

7. న్యాయమైన నిర్ణయం తీసుకోవాలి.

8. కాస్త అసంతృప్తి చూపి వారి తప్పును తెలుసుకునేలా చేయాలి.

9. ప్రతి విషయంలో సలహా తీసుకోవాలి.

10. ఇక విడాకులు తప్ప వేరే దారి లేనిచో, ఎలాంటి అత్యాచారం చేయకుండా విడాకులు ఇచ్చివేయాలి.

నోట్ : దైవప్రవక్త ﷺ ఎన్నడూ కొట్టడం, తిట్టడం చేయలేదు. కావున ఇలాంటి చేష్టలకు పాల్పడే వారిని అల్లాహ్ సద్బుద్ధి నొసగుగాక.

- భార్యాభర్తల సమస్యలను పరిష్కరించే దైవప్రవక్త ﷺ విధానాల హదీసులను ఒక చోట

సమకూర్చండి. వాటి ఆధారాలు కూడా తెలుపండి.

## G. దగ్గరి బంధువుల హక్కులు

దైవప్రవక్త ﷺ కు పూర్వం సమాజంలో జాతి ప్రాముఖ్యత చాలా ఉండేది. ఆయన దీన్ని పూర్తిగా నాశనం చేశారు. సమాజానికి ఆరోగ్యవంతమైన విధానాలు మరియు ప్రజల మధ్య కరుణ, ప్రేమను పెంపొందించారు. ఈ విప్లవం ద్వారా సమాజంలో ఉన్న పక్షపాతము అంతమైపోయింది. పవిత్ర ఖుర్ఆన్ లో బంధువులతో ఉత్తమ రీతిలో మెలగాలని అనేక చోట్ల అనబడింది : “అల్లాహ్ న్యాయం చేయమని, ఉపకారం (అహ్సాన్) చేయమని, బంధువుల హక్కులను నేరవేర్చమని ఆజ్ఞాపిస్తున్నాడు.” **(సూరా నహల్:90)**

46. మొదటిది : ఉత్తమ రీతిలో మెలగాలి :

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం: “ఎవరైతే ఉత్తమ వ్యవహారానికి బదులుగా ఉత్తమ వ్యవహారం చేస్తారో, వారు ఉత్తమ వ్యవహారం చేయలేరు. బంధువులు తనతో చెడు వ్యవహారం చేసిననూ, వారితో ఉత్తమంగా మెలిగేవాడే ఉత్తమ వ్యవహారం చేయగలడు.” **(సహీహ్ బుఖారీ:5991)**

అల్లాహ్ చెడు శైలిని నిందించాడు : "మానవులారా! మిమ్మల్ని ఒకే ప్రాణి నుంచి పుట్టించి, దాన్నుంచే దాని జతను కూడా సృష్టించి, ఆ ఇద్దరి ద్వారా ఎంతో మంది పురుషులను, స్త్రీలను వ్యాపింపజేసిన మీ ప్రభువుకు భయపడండి. ఎవరి పేరుతో మీరు పరస్పరం మీకు కావలసిన వాటిని అడుగుతారో ఆ అల్లాహ్ కు భయపడండి. బంధుత్వ సంబంధాల తెగత్రేంపులకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ మీపై నిఘా వేసి ఉన్నాడు." **(సూరా నిసా:1)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "బంధం అర్ష్ (అల్లాహ్ సింహాసనానికి)కు వేలాడి ఉంది, అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : దీన్ని కలిపేవాడిని నేను కలుపుతాను, మరియు దీన్ని త్రెంచే వాడిని నేను త్రెంచుతాను." **(సహీహ్ బుఖారీ:5988)**

ఉమర్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "అల్లాహ్ దాసులపై ప్రేమ, కరుణ చూపే వారిపై అల్లాహ్ ప్రత్యేక ప్రేమ, కరుణ ఉంటుంది. మీరు భూమిపై ఉన్నవారి పై కరుణ చూపండి, ఆకాశంపై ఉన్నవాడు మీపై కరుణ చూపుతాడు." **(సునన్ అబీ దావూద్:4941, సునన్ తిర్మిజి:1924, అస్ సిల్సిలతుస్ సహీహా:922)**

జరీర్ బిన్ అబ్దుల్లాహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఇతరులపై కరుణ చూపని వాడిపై అల్లాహ్ కరుణ చూపడు." **(సహీహ్ బుఖారీ:7376, సహీహ్ ముస్లిం:6030)**

47. రెండవది : ఉత్తమ వ్యవహారం చేయాలి :

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అల్లాహ్ ను ఆరాధించండి. ఆయనకు సహవర్తులుగా ఎవరినీ కల్పించకండి. తల్లిదండ్రుల పట్ల ఉత్తమంగా వ్యవహరించండి. బంధువుల పట్ల, తండ్రి లేని బిడ్డల పట్ల, నిరుపేదల పట్ల, ఆత్మీయులైన పొరుగువారి పట్ల, బంధువులు కాని పొరుగువారి పట్ల, ప్రక్కనున్న మిత్రుల పట్ల, బాటసారుల పట్ల, మీ అధీనంలో ఉన్న బానిసల పట్ల ఔదార్యంతో మెలగండి. నిశ్చయంగా అల్లాహ్ అహంకారంతో విర్రవీగేవారిని, బడాయి కొట్టే వారిని ఎంతమాత్రం ఇష్టపడడు." **(సూరా నిసా:36)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "విశ్వాసుల మధ్య బంధం ఒక శరీరంలా ఉండాలి, శరీరంలోని ఒక భాగానికి బాధ కలిగితే, శరీరం మొత్తం ఆ బాధను అనుభవించాలి." **(సహీహ్ ముస్లిం:6586)**

48. మూడవది : న్యాయం, ధర్మం చేయాలి :

మహోన్నతుడైన అల్లాహ్ సెలవిచ్చాడు : "అల్లాహ్ న్యాయం చేయమనీ, ఉపకారం (అహ్సన్) చేయమనీ, బంధువుల హక్కులను నేరవేర్చమనీ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా – నీతిబాహ్యమైన పనుల నుండీ, చెడుల నుండీ,

దౌర్జన్యం నుండీ ఆయన ఆపుతున్నాడు. మీరు గుణపాఠం, గ్రహించటానికి ఆయన స్వయంగా మీకు ఉపదేశిస్తున్నాడు." **(సూరా నహల్:90)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "అత్యాచారం మరియు చెడు వ్యవహారం యొక్క శిక్ష అల్లాహ్ ప్రళయం నాడే కాదు, ఈ లోకంలో కూడా ఇస్తాడు. (ఈ రెండు పాపలు తప్ప వేరే ఇతర పాపాలకు అల్లాహ్ ఇలా చేయడు)." **(సునన్ తిర్మిజి:2511, సునన్ అబీ దావూద్:4902, షేఖ్ అల్బానీ దీన్ని సహీహ్ అన్నారు).**

49. నాలుగవది : బంధువులకు సహాయ పడాలి :

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అల్లాహ్ న్యాయం చేయమనీ, ఉపకారం (అహ్సన్) చేయమనీ, బంధువుల హక్కులను నేరవేర్చమనీ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇంకా – నీతిబాహ్యామైన పనుల నుండీ, చెడుల నుండీ, దౌర్జన్యం నుండీ ఆయన ఆపుతున్నాడు. మీరు గుణపాఠం, గ్రహించటానికి ఆయన స్వయంగా మీకు ఉపదేశిస్తున్నాడు." **(సూరా నహల్:90)**

సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "బంధువుల, నిరుపేదల, ప్రయాణీకుల హక్కును వారికి ఇస్తూ ఉండు, దుబారా ఖర్చు చేయకు." **(సూరా బనీ ఇస్రాయీల్:26)**

సర్వోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మీలోని ఐశ్వర్యవంతులు, స్థితిమంతులు తమ బంధువులకు,

నిరుపేదలకు అల్లాహ్ మార్గంలో స్వస్థలం వదలి వచ్చిన వారికి 'ఇవ్వబోము' అని ఒట్టేసుకోరాదు. పైగా వారిని క్షమించాలి. అల్లాహ్ మాత్రం తప్పులను క్షమించేవాడు, కరుణామయుడు." **(సూరా అన్ నూర్:22)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఒక పేదవానిపై చేసే దానం కేవలం దానం అవుతుంది, అదే దానం ఒక బంధువుపై చేస్తే, అది రెండింతలు అవుతుంది. ఒకటి దానం, రెండోది మంచి వ్యవహారం." **(సునన్ తిర్మిజి:658)**

50. ఐదవది : ఒకరికొకరు బాధపెట్టే వచనాలు పలకకూడదు మరియు చేసిన ఉపకారాన్ని గుర్తు చేయకూడదు :

సర్వోన్నతుడైన అల్లాహ్ సెలవిచ్చాడు : (ఓ ప్రవక్తా!) నా దాసులతో, వారు తమ నోట అత్యంత మంచి మాటలనే పలకాలని చెప్పు. ఎందుకంటే షైతాన్ వారి మధ్య కలతలు రేపుతాడు. నిశ్చయంగా షైతాన్ మానవుని పాలిట బహిరంగ శత్రువు." **(సూరా బనీ ఇస్రాయీల్:53)**

- బంధువులు మనతో చెడుగా వ్యవహరిస్తే మనము ఏం చేయాలి?
- బంధువుల మధ్య సంధి చేస్తే వచ్చే పుణ్యం ఎలాంటిది?

## H. సోదర సోదరీమణుల హక్కులు

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : “దైవప్రవక్తకు విశ్వాసులపై స్వయంగా వారి ఆత్మల కన్నా ఎక్కువ హక్కు ఉంది. అతని భార్యలు విశ్వాసుల కొరకు తల్లులు. మరి దైవగ్రంథం ప్రకారం రక్తసంబంధీకులు ఇతర విశ్వాసుల, ముహాజిర్ల కన్నా పరస్పరం ఎక్కువ హక్కుదారులు. ఒకవేళ మీరు మీ స్నేహితుల యెడల సద్వ్యవహారం (ఏదన్నా) చేయదలిస్తే అది వేరే విషయం. ఈ ఉత్తర్వు (దైవ) గ్రంథంలో లిఖితమై ఉంది.” **(సూరా అహ్జాబ్:6)**

మరో చోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : “ఆస్తిని పంచుకునే సమయంలో బంధువులు, తండ్రి లేని బిడ్డలు, నిరుపేదలు వస్తే అందులో నుంచి వారికీ కొంత ఇవ్వండి. (ఆ సందర్భాన) వారితో మృదువుగా మాట్లాడండి.” **(సూరా నిసా:8)**

జాబిర్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : “ఉత్తమ వ్యవహారంలో ఎలాంటి విషయాన్ని సులువుగా తీసుకోకండి. మీరు మీ పాత్రతో మీ సోదరుని గిన్నెలో నీళ్ళు వేయండి.” **(ముస్నద్ అహ్మద్:344/3)**

## I. అగత్యపరుల, పేదల హక్కులు

అగత్యపరుల, పేదల హక్కులు ఇస్లాంలో ధనవంతులపై నిర్ణయించబడ్డాయి. తత్కారణంగా వారు కూడా (పేదలు)

తమ జీవితాన్ని సులువుగా గడపవచ్చు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "నిరుపేదలకు అన్నం పెట్టే విషయంలో ఒకరొకరు ప్రోత్సహించుకోరు." **(అల్ ఫజ్ర్:18)**

ఇంకా అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "దానాలను కేవలం నిరుపేదల కొరకూ, అభాగ్య జీవుల కొరకు వాటి వసూళ్ళ కోసం నియమితులైన వారి కొరకు, హృదయాలను ఆకట్టుకోవలసి ఉన్న వారి కొరకు, మెడలను విడిపించటానికీ, రుణగ్రస్తుల కొరకూ, దైవమార్గం కొరకూ, బాటసారుల కొరకు వెచ్చించాలి. ఇది అల్లాహ్ తరఫున నిర్ణయించబడిన ఒక విధి. అల్లాహ్ మహాజ్ఞాని, మహావివేకి." **(సూరా తౌబా:60)**

పవిత్ర ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "తాము ఏం ఖర్చు చెయ్యాలి? అని వారు నిన్ను ప్రశ్నిస్తున్నారు. మీరేం ఖర్చు చేసినా అది మీ తల్లిదండ్రుల కొరకూ, బంధువుల కొరకూ, అనాధల కొరకూ, నిరుపేదలు, బాటసారుల కొరకూ ఖర్చు చేయాలి. మీరు ఏ మేలు చేసినా అల్లాహ్ కు దాని గురించి తెలుసు అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు." **(సూరా బఖరహ్:215)**

ఖుర్ఆన్ లో మరో చోట ఇలా అనబడింది : "తీర్పు (దినము)ను ధిక్కరించే వాడిని నీవు చూశావా?!వీడే అనాథను గెంటివేసేవాడు. నిరుపేదకు అన్నం పెట్టమని కనీసం (ఇతరులకు) ప్రేరేపించనివాడు." **(సూరా మాఊన్:1-3)**

అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "వితంతువు మరియు పేదవారిని

చూసుకునేవాడు, అల్లాహ్ మార్గంలో సయీ చేసేలాంటి వాడు." **(సహీహ్ బుఖారీ:6008)**

- పేదవారు మరియు అగత్యపరుల విశిష్టత గురించిన దృఢమైన హదీసును పేర్కొనండి?

## J. పెద్ద వయసు వారి హక్కులు

ఇస్లామీ సమాజంలో వృద్ధులకు ప్రత్యేక స్థానం ఇవ్వబడింది. ఇస్లామీయ బోధనలలో వృద్ధులను ప్రేమ మరియు ఆప్యాయతతో చూడాలని, వారిని గౌరవించాలని బోధించబడింది. దైవప్రవక్త ﷺ వృద్ధులను గౌరవించాలని గట్టిగా తాకీదు చేశారు. చిన్న వయసు వారు పెద్ద వయసు వారిని గౌరవించాలి మరియు వారి హోదాను దృష్టిలో పెట్టుకోవాలి. దైవప్రవక్త ﷺ ప్రవచనం : "తన కంటే చిన్నవారిని ప్రేమించని మరియు పెద్దవారిని గౌరవించని వారు మాలోని వారు కారు." **(సునన్ తిర్మిజీ:1919, అస్ సహీహతుస్ సహీహా:2196)**

54. మొదటిది : సమాజపు విషయాలను గౌరవించాలి :

సాధారణమైన సామాజిక విషయాల్లో కూడా పెద్దలను గౌరవించాలి అని దైవప్రవక్త ﷺ బోధించారు. అబ్దుల్లాహ్

బిన్ సహల్ మరియు ముహీసహ్ బిన్ మసూద్ రజిఅల్లాహుఅన్హుమా ఖస్బర్ చేరుకున్నాక వారిద్దరూ వనంలో వేరు అయ్యారు. అబ్దుల్లాహ్ బిన్ సహల్ హత్యచేయబడ్డారు. అప్పుడు అబ్దుర్ రహ్మాన్ బిన్ సహల్ మరియు మసూద్ కొడుకు హువైసహ్ మరియు ముహీసహ్ రజిఅల్లాహుఅన్హుమా దైవప్రవక్త ﷺ సన్నిధిలో హాజరయ్యారు. తమ విషయాన్ని వివరించినప్పుడు, అబ్దుర్ రహ్మాన్ ముందుగా మొదలుపెట్టారు. ఆయన అందరిలో చిన్నవాడు. దీనిపై దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : "పెద్దల హెూదాను, గౌరవాన్ని దృష్టిలో పెట్టుకోవాలి." **(సహీహ్ బుఖారీ:5891, సహీహ్ ముస్లిం:1669)**

55. రెండోది : పెద్ద వయస్సు వారిని గౌరవించడం (అల్లాహ్ ను గౌరవించడం) లోని భాగం :

అబూ మూసా అష్ అరీ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "వృద్ధ ముస్లింను గౌరవించడం అల్లాహ్ ను గౌరవించడం లోని భాగం. ఇలాగే హద్దుమీరని ఖుర్ఆన్ విద్వాంసుడు (ఆలిం) మరియు న్యాయం చేసే రాజును కూడా గౌరవించాలి." **(సునన్ అబూ దావూద్:4843)**

56. మూడవది : వృద్ధులను గౌరవించడం ఈమాన్ లోని భాగం :

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజిఅల్లాహుఅన్హు కథనం దైవప్రవక్త ﷺ ప్రవచనం : "మన చిన్న వారిపై దయ

చూపనివాడు మరియు పెద్దవారిని గౌరవించనివాడు మాలోని వాడు కాడు." **(సునన్ తిర్మిజి:1920)**

57. నాలుగవది : వృద్ధులను సమృద్ధి అనుకోవడం :

అబూ ఉమామా రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "మన పెద్ద వారి వల్లనే మనలో శ్రేయం (మంచి) మరియు సమృద్ధి ఉంది. మనలోని చిన్న వారిపై దయ చూపనివాడు మరియు పెద్ద వారిని గౌరవించని వాడు, మనలోని వాడు కాడు." **(సహీహ్ ఇబ్నె హిబ్బాన్:559)**

58. ఐదవది : జీవితంలో సులువును ప్రసాదించటంలో వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలి :

వృద్ధులకు జీవిత సదుపాయాలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలి అని ఇస్లాం బోధిస్తుంది : ఈ హక్కును ఖుర్ఆన్ ఈ ఆయాతు ద్వారా వివరించింది : అతను (మూసా) మద్యన్ దిక్కుకు ప్రయాణమైనప్పుడు, "నా ప్రభువు నన్ను సరైన మార్గంలోనే తీసుకుపోతాడని ఆశిస్తున్నాను" అన్నాడు. అతను మద్యన్ నీటి (బావి) వద్దకు చేరుకున్నప్పుడు, అక్కడ ఓ ప్రజా సమూహం (తన పశువులకు) నీరు త్రాగిస్తున్నట్లు చూశాడు. మరో వైపు ఇద్దరు స్త్రీలు వేరుగా నిలబడి తమ (పశువులను) ఆపుతూ ఉండటం కనిపించింది. "ఇంతకీ మీ సమస్య ఏమిటి?"

అని మూసా దర్యాప్తు చేయగా, "ఈ పశువుల కాపరులు తిరిగిపోనంతవరకూ మేము (మా పశువులకు) నీరు త్రాగించలేము. మా నాన్నగారేమో మరీ ముసలి వారు" అని ఆ పడతులు చెప్పారు. అందువల్ల అతను (స్వయంగా ముందుకు వచ్చి) వారి పశువులకు నీరు త్రాగించారు. ఆ తరువాత నీడ ఉన్న చోటికి తిరిగి వచ్చి, "ప్రభూ! నువ్వు నా వద్దకు ఏ మేలును పంపినా నాకు దాని అవసరం ఎంతైనా ఉంది" అని చెప్పుకున్నాడు. **(సూరా ఖాసస్:22-24)**

మూసా అలైహిస్సలాం గారి ఈ సంఘటన వృద్ధులకు సులువు కలిపించాలని బోధిస్తుంది. ఇలాగే యూసుఫ్ అలైహిస్సలాం గారి సోదరుల గురించి ఖుర్ఆన్ లో ఇలా ఉంది : "అప్పుడు వారు, ఓ అజీజ్! (ఓ ఇజిప్టు అధినేతా!) ఇతని తండ్రి మరీ ముసలివాడు, మీరు ఇతనికి బదులుగా మాలో ఎవరినైనా సరే తీసుకోండి. (ఇతన్ని మాత్రం విడిచిపెట్టండి). మీరు మాకు పుణ్యాత్మునిలా కనబడుతున్నారు" అని విన్నవించుకున్నారు. **(సూరా యూసుఫ్:78)**

59. ఆరవది : తన సామర్ధ్యం కన్నా ఎక్కువ బారు వేసుకోరాదు :

అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం దైవప్రవక్త ﷺ ప్రవచనం : "మీలో ఎవరైనా నమాజు చదివించినప్పుడు (ఇమాం) సులువైన నమాజు చదివించాలి. ఎందుకంటే, నమాజు చదివే వారిలో కొందరు బలహీనులు, రోగగ్రస్తులు

మరియు వృద్ధులు ఉంటారు. మీరు ఒక్కరే నమాజు చేస్తున్నప్పుడు, ఎంత పొడవైనా చదవండి.” **(సహీహ్ బుఖారీ:671)**

పైన పేర్కొన్న వాటిలో ఇస్లాం వృద్ధులకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో తెలిసివస్తుంది. వారితో ఉత్తమ ప్రవర్తన, వారికి సులభము కలిగించాలని తాకీదు చేస్తుంది. ప్రధానంగా వృద్ధ తల్లిదండ్రులతో చాలా వినయంగా ప్రవర్తించాలని ఖుర్ఆన్ లో ఆజ్ఞాపించబడింది : “నీ ప్రభువు స్వయంగా ఆజ్ఞాపించాడు : మీరు ఆయనను తప్ప మరొకరెవరినీ ఆరాధించకూడదు. తల్లిదండ్రుల యెడల ఉత్తమంగా వ్యవహరించాలి. నీ సమక్షంలో వారిలో ఒకరుగాని, ఇద్దరుగానీ వృద్ధాప్యానికి చేరుకొని ఉంటే వారి ముందు (విసుగ్గా) “ఊఁహ్” అని కూడా అనకు. వారిని కసురుకుంటూ మాట్లాడకు. పైగా వారితో మర్యాదగా మాట్లాడు. అణకువ, దయా భావం ఉట్టిపడే విధంగా నీ భుజాలను వారి ముందు అణచిపెట్టు. “ఓ ప్రభూ! బాల్యంలో వీరు నన్ను (ప్రేమానురాగాలతో) పోషించినట్లుగానే నీవు వీరిపై దయజూపు” అని వారి కోసం ప్రార్థిస్తూ ఉండు. **(సూరా బనీ ఇస్రాయీల్:23,24)**

తెలిసింది ఏమిటంటే, ఇహ పర లోకాల సాఫల్యం వృద్ధులు, ప్రత్యేకంగా ముసలి తల్లిదండ్రులను గౌరవించడం మరియు వారి సేవ చేయడంలో ఉంది. ఒకవేళ మనిషి వృద్ధులను గౌరవించకపోతే పైన పేర్కొన్న హదీసు ప్రకారం, దైవప్రవక్త ﷺ జాతి నుండి తీసివేయబడతారు. కావున మనము వృద్ధులను గౌరవించాలి మరియు వారి సేవ చేయాలి.

- వృద్ధి వృద్ధుల వల్ల అవుతుందా?
- తల్లిదండ్రులు లేదా బంధువులు వృద్ధులు అయితే, వారితో ఎలా మెలగాలి?
- ఇస్లాం ధర్మంలో వృద్ధులకు ఇవ్వబడిన ప్రాధాన్యత ఎలాంటిది?

## K. ఇంట్లో శిక్షణ కోసం కొన్ని సూచనలు

60. 1- ఖానా సాజి (ఇంటిని సర్దట)

భార్య / భర్త ను ఉత్తమంగా ఎంచుకోవాలి :

“మీలో వివాహం కాకుండా ఉన్న స్త్రీ పురుషుల వివాహం చేయండి. అలాగే మంచి నడవడిక గల మీ బానిసల, బానిస స్త్రీల వివాహం కూడా జరిపించండి. ఒకవేళ వారు పేదవారై ఉంటే అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని దంపతులుగా చేస్తాడు. అల్లాహ్ విశాల సంపన్నుడు, సమస్తమూ తెలిసిన వాడు.” **(సూరా నూర్:32)**

ఇంటి వారు క్రింద పేర్కొన్న కొన్ని షరతులతో ఉత్తమురాలైన భార్యను ఎంచుకోవాలి. బుఖారీ, ముస్లిం హదీసులో ఇలా ఉంది : “స్త్రీతో వివాహం నాలుగు కారణాలను చూసి చేయాలి. ఆమె ధనం వల్ల, ఆమె పరివారం వల్ల, ఆమె అందం వల్ల మరియు ఆమె ధర్మం (ధార్మిక చింతన) మూలంగా. ధార్మిక చింతన గల స్త్రీను ఎంచుకోవడం వల్ల

సాఫల్యం లభిస్తుంది. నీ రెండు చేతులు మాడి మసై పోతాయి." **(సహీహ్ బుఖారీ:5090)**

61. 2 – భార్యను సరిదిద్దే ప్రయత్నం :

ఒకవేళ భార్య ఉత్తమురాలైతే చాలా మంచిది. ఇది అల్లాహ్ అనుగ్రహం. కాని ఆమెలో మంచితనం లేనిచో, భర్త ఆమెను సరిదిద్దే ప్రయత్నం చేయడం తప్పనిసరి. ఇలా చేయడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి :

- ❖ ఒక మనిషి ధార్మిక చింతన లేని స్త్రీతో వివాహం చేసుకుంటాడు. ఎందుకంటే అతని దృష్టిలో ధార్మిక భావానికి ఎలాంటి ప్రాధాన్యత లేదు.
- ❖ ఆమెను సరిదిద్దుకోగలను అనే భావంతో వివాహం చేసుకున్నాడు.
- ❖ పరివారపు ఒత్తిడి వల్ల వివాహం చేసుకున్నాడు.

కాని ఇప్పుడు అతను ఆమెను సరిదిద్దుకోవడానికి పూనుకోవాలి. అన్నిటికంటే ముందు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే మార్గదర్శకం కేలవం అల్లాహ్ తరఫునే అవుతుంది. అల్లాహ్ యే ఎవరినైనా సరిదిద్దగలడు. అల్లాహ్ జకరియా అలైహిస్సలాం పై తన

ఉపకారాన్ని తెలుపుతూ ఇలా అన్నాడు : “మేము అతని ప్రార్థనను స్వీకరించి, అతనికి యహ్యాను ప్రసాదించాము. అతని భార్యను అతని కోసం బాగు చేశాము.” **(సూరా అంబియా:90)**

అది శారీరిక బాగు లేదా ధార్మిక బాగు అవవచ్చు. ఇబ్నె అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం, ఆమె గొడ్రాలు. ఆమెలో పిల్లలను జన్మనిచ్చే సామర్థ్యం లేకుండింది. ఐననూ ఆమె పిల్లాడికి జన్మనిచ్చారు. ఆమె నాలుక చాలా పెద్దది అని అనబడుతుంది. అల్లాహ్ ఆమె బలహీనతను బాగు చేశాడు.” **(తఫ్సీర్ ఇబ్నె కసీర్:36/5)**

3. భార్య / భర్త ను సరిదిద్దడం

1) అన్నిరకాల ఆరాధనలను సరిదిద్దే ప్రయత్నం.

2) ఈమాన్ ను వృద్ధి చేసే ప్రయత్నం చేయాలి,

ఉదాహరణ :

a) తహజ్జుద్ నమాజ్ కోసం తయారు చేయాలి.

b) ఖుర్ఆన్ పఠించడం.

c) నిరూపితమైన దుఆలను కంఠస్థం చేసి, సరిఅయిన సమయంలో వాటిని చదవడం.

d) దానధర్మాలపై ప్రోత్సహించాలి.

e) లాభదాయకమైన పుస్తకాలను చదవాలి.

f) లాభదాయకమైన జ్ఞానం లభించే మరియు ఈమాన్ ను పెంచే ప్రసంగాలను వినాలి.

g) ధార్మిక భావన గల స్నేహితులను ఎంచుకోవాలి. వారితో మంచి సంబంధం స్థాపించాలి. వారితో ప్రేమగా మెలగాలి. వారితో మంచి సంభాషణ జరపాలి.

h) చెడు స్నేహితులకు మరియు చెడు స్థలాలకు దూరంగా ఉండి, చెడు ద్వారాలను మూసివేయాలి.

- ఇంటి వాతావరణం చెడిపోవటానికి కారణాలు ఏమిటి?
- ఇంటి వాతావరాణాన్ని బాగు చేసే విధానాలు తెలుపండి?

## 63. L. ఇంట్లో ఈమాన్ యొక్క ________

1. ఇంటిని అల్లాహ్ నామస్మరణతో నింపివేయాలి :

దైవప్రవక్త ﷺ కథనం : "అల్లాహ్ నామస్మరణ జరిగే ఇల్లు మరియు అల్లాహ్ నామస్మరణ జరగని ఇల్లు, జీవంతో మరియు మరణం తో సమానం." **(సహీహ్ ముస్లిం:రియాజుస్ సాలిహీన్:1442)**

కావున ప్రతి చోట అల్లాహ్ నామస్మరణ చేయాలి. అది నోటితో కావచ్చు, మనసుతో కావచ్చు, నమాజు ద్వారా

కావచ్చు, ఖుర్ఆన్ పఠంనం ఇత్యాది ద్వారా కావచ్చు. ముస్లింల అనేక ఇళ్ళు అల్లాహ్ నామస్మరణ లేకుండా స్మశానంగా మారిపోయాయి. ఇంకా విచిత్రమేమిటంటే, అనేక ఇళ్ళలో అల్లాహ్ నామస్మరణకు బదులుగా సంగీతం, పాటలు, చాడీలు, ఆరోపణలు సర్వసాధారణమైపోయాయి.

కొన్ని ఇళ్ళలోనైతే షైర్ మహ్రం ముందు స్త్రీలు శృంగారం చేసుకుని తిరుగుతారు మరియు ధర్మ అధర్మ (హరాం హలాల్) ల బేధం లేకుండా కలిసిపోతారు. వీరి పరిస్థితి ఎలా?

ఇలాంటి ఇండ్లలో దైవదూతలు (ఫరిష్తే) ఎలా ప్రవేశిస్తారు? కావున ఓ దైవదాసులారా! మీపై అల్లాహ్ కరుణ కురియుగాక, మీ ఇండ్లను అల్లాహ్ నామస్మరణతో జీవింపజేయండి.

64. 2- తమ ఇండ్లను ఖిబ్లా చేయండి :

ఖిబ్లా చేయడం అంటే ఇళ్ళను నమాజ్ చేసే స్థలాలుగా చేయండి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : “మీరిద్దరూ మీ వాళ్ళ కోసం ఈజిప్టులో నివాస గృహాలను ఏర్పాటు చేయండి. ఆ ఇల్లు ఖిబ్లా దిశలో ఉండేట్లు, చూసుకోండి. నమాజును నెలకొల్పండి. (మూసా!) నీవు విశ్వాసులకు శుభవార్తను అందజేయి” అని మేము మూసాకు, అతని సోదరునికీ వహీ పంపాము. **(సూరా యూనుస్:87)**

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు కథనం, ఇండ్లను మస్జిద్ లు చేయండి అని అజ్ఞాపించబడింది.

ఇమాం ఇబ్నె కసీర్ కథనం, (వల్లాహు ఆలం - అల్లాహ్ కు బాగా తెలుసు) ఫిరౌన్ తన జాతి వారిపై కష్టాల పర్వతాన్ని వేసినప్పుడు, జాతి వారికి చాలా కష్టాలు ఎదురయ్యాయి, అప్పుడు వారికి ఖచ్చితంగా నమాజ్ పాటించమని ఆదేశించబడింది, అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ఓ విశ్వాసులారా! సహనం మరియు నమాజు ద్వారా సహాయం అర్థించండి." **(సూరా బఖరహ్:153)**

దైవప్రవక్త ﷺ గారికి ఏదైనా సమస్య వస్తే, వారు నమాజ్ చేసేవారు.

దీనివల్ల ఇండ్లలో ఆరాధనకు గల ప్రాధాన్యత తెలిసివస్తుంది. ప్రత్యేకంగా కష్ట సమయంలో ముస్లింలు అవిశ్వాసుల ముందు ---------- నమాజ్ చదవలేరు. మర్యం అలైహిస్సలాం ప్రస్తావన కూడా వస్తుంది. ఆమె ఆరాధనా స్థలాన్ని అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : జకరియ్యా ఆమె కుటీరానికి వెళ్లినప్పుడల్ల ఆమె వద్ద ఆహార పదార్థాలు కనిపించేవి." **(సూరా ఆలె ఇమ్రాన్:37)**

సహాబా (దైవప్రవక్త ﷺ అనుచరులు) నఫిల్ (ఐచ్ఛిక) నమాజులు ఇండ్లలో చదవడానికి ఇష్టపడేవారు. దీని గురించి ఒక సంఘటన – ముహమ్మద్ బిన్ రబీ అన్సారీ రజిఅల్లాహుఅన్హు కథనం ప్రకారం ఉత్బాన్ బిన్ మాలిక్ రజిఅల్లాహుఅన్హు (అన్సార్ సహాబి), దైవప్రవక్త వద్ద హాజరై ఇలా అన్నారు : "ఓ దైవప్రవక్తా! నా దృష్టి తగ్గిపోయింది. నేను మా జాతి ఇమాంను. వర్షం పడినప్పుడు మా మధ్య ఉన్న ప్రాంతం అంతా నీటితో నిండిపోతుంది. ఆ సమయంలో నేను మస్జిద్ కు వెళ్లి నమాజు చేయించలేకపోతాను. నా మన్నవి ఏమనగా మీరు మా

ఇంటికి రండి. మీరు నా ఇంట్లో నమాజు చేయండి. నేను ఆ స్థానాన్ని నమాజు చేసే స్థానంగా చేసుకుంటాను. అప్పుడు దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : "త్వరలోనే వస్తాను ఇన్షా అల్లాహ్."

ఉత్బాన్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ మరియు అబూ బకర్ రజిఅల్లాహుఅన్హు ఉదయం పూట ఇంటికి వచ్చారు. దైవప్రవక్త ﷺ ఇంట్లో ప్రవేశించడానికి అనుమతి కోరారు. నేను అనుమతి ఇచ్చాను. ఆయన ﷺ ఇంట్లో ప్రవేశించారు. ఆయన ﷺ ప్రవచించారు : నీవు ఇంట్లో ఎక్కడ నమాజ్ చదవదలిచావు? నేను నేను ఒక ప్రక్క చూపించాను. దైవప్రవక్త ﷺ నిలబడి, అల్లాహు అక్బర్ అన్నారు. మేము కూడా పంక్తిలో నిలబడ్డాము, దైవప్రవక్త మాకు రెండు రకాతుల నమాజు చదివించాక సలాం చేశారు (నమాజు ముగించారు). **(సహీహ్ బుఖారీ:ఫత్హుల్ బారి:1, pg 519)**

65. 3 – పరివారపు వారికి ఈమాన్ (విశ్వాసం) శిక్షణ :

ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం : "దైవప్రవక్త ﷺ రాత్రిపూట నమాజ్ చేసేవారు, వితర్ నమాజ్ చేసినప్పుడు మాత్రం ఇలా అనేవారు : ఆయిషా! నిలబడు, నీవు కూడా వితర్ చదువు." **(సహీహ్ ముస్లిం, షరహ్ నవవి:23/6)**

"రాత్రిపూట నిలబడి నమాజ్ చేసి, తన భార్యను కూడా లేపి నమాజ్ చేయించే, ఆమె లేవనిచో ఆమె ముఖంపై

నీళ్ళు చల్లే వానిపై అల్లాహ్ కరుణ ఉండుగాక." **(ముస్నద్ అహ్మద్: సహీహుల్ జామె:3488)**

ఇంట్లో స్త్రీలకు దానంపై ప్రోత్సహించినచో, వారి ఈమాన్ లో వృద్ధి అవుతుంది. ఈ మహాకార్యాన్ని ప్రోత్సహిస్తూ దైవప్రవక్త ఇలా అన్నారు : "ఓ మహిలల్లారా! దాన ధర్మాలు చేయండి, ఎందుకంటే నేను నరకంలో మిమ్మల్ని (స్త్రీలను) ఎక్కువగా చూశాను." **(సహీహ్ బుఖారీ:vol 1, pg 405)**

## 66. M. ఇస్లామీ చట్టం పాటించడం మరియు ఇంటి గురించి ------------ పై శ్రద్ధ

1 – ఇంట్లో ప్రవేశించే దుఆలు :

ఇమాం ముస్లిం తన పుస్తకం సహీహ్ ముస్లింలో దైవప్రవక్త ﷺ ప్రవచనాన్ని ఉల్లేఖించారు : "మనిషి తన ఇంట్లో ప్రవేశించినప్పుడు మరియు భోజనం ప్రారంభించినప్పుడు అల్లాహ్ పేరు తీసుకుంటే, షైతాన్ తన వారితో ఇలా అంటాడు : ఇక్కడ మీరు పడుకోలేరు మరియు తినలేరు. ఇంట్లో ప్రవేశించేటప్పుడు, అల్లాహ్ పేరు తీసుకోనిచో, షైతాన్ ఇలా అంటాడు : నిద్రపోయే స్థలం అయితే దొరికింది, ఒకవేళ భోజనం చేసేటప్పుడు కూడా అల్లాహ్ పేరు తీసుకోనిచో, భోజనం కూడా లభిస్తుంది. మీకు భోజనం మరియు నిద్రపోయే స్థలం రెండూ దొరికాయి." **(ముస్నద్ ఇమాం అహ్మద్: 3:346, ముస్లిం:1599:3)**

ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం దైవప్రవక్త ﷺ ఇంట్లో ప్రవేశించాక ముందుగా మిస్వాక్ చేసేవారు. **(సహీహ్ ముస్లిం:44)**

ఇంట్లో ప్రవేశించేటప్పుడు :

1. బిస్మిల్లాహ్ అనాలి. (తలుపు మూసేటప్పుడు కూడా బిస్మిల్లాహ్ తప్పకుండా అనాలి).

2. సలాం చేయాలి.

3. కుడి కాలు వేయాలి.

4. మిస్వాక్ చేయాలి.

నోట్ : ఇంట్లో ప్రవేశించేటప్పుడు చదవాల్సిన దుఆ : బిస్మిల్లాహ్ వలజ్నా వ బిస్మిల్లాహి ఖరజ్నా -------. ఇది నిరాధారమైనది.

67. 2 – ఇంటి నుండి బయటకు వచ్చేటప్పటి దుఆ :

సునన్ అబూ దావూద్ కథనం ప్రకారం దైవప్రవక్త ﷺ ఇలా ప్రవచించారు : (అల్లాహ్ పేరు తీసుకొని బయటికి వెళుతున్నాను, అల్లాహ్ పై నమ్మకం ఉంది, అల్లాహ్ సహాయం లేకుండా మంచిని చేసే, చెడు నుండి ఆగే శక్తి లేదు), అతనితో అనబడుతుంది : "సరే నీకు మార్గదర్శకం చేయబడుతుంది, నీకు రక్షణ దొరికింది, నీవు రక్షించబడ్డావు." ఆ తరువాత అతని వద్దకు షైతాన్ వచ్చినప్పుడు, మరో షైతాన్ ఇలా అంటాడు, "నీ

షడయంత్రాలు, మార్గదర్శకం పొందిన, రక్షణ ఇవ్వబడిన మరియు సురక్షితం చేయబడ్డ ఇతనిపై ఎలా ప్రభావితం అవుతాయి." **(అబూ దావూద్:5095, తిర్మిజి:3426, సహీహ్ అల్ జామె:499)**

68. 3 – ఇంటి నుండి షైతాన్ ను వెళ్లగొట్టడానికి సూరా బఖరహ్ నిరంతరంగా చదవాలి :

ఈ విషయంలో కొన్ని హదీసులు వచ్చాయి : "మన ఇండ్లను స్మశానాలు చేయకండి, సూరా బఖరహ్ పఠించబడ్డ ఇంటిలో షైతాన్ పరిగెడుతాడు." **(సహీహ్ ముస్లిం:539/1)**

సూరా బఖరహ్ అంతిమ రెండు ఆయాతుల ప్రాముఖ్యత మరియు దాని పఠనం గురించి దైవప్రవక్త ﷺ ప్రవచనం : "అల్లాహ్ ఆకాశాన్ని మరియు భూమిని సృష్టించడానికి రెండు వేల సంవత్సరాల ముందు ఒక గ్రంథాన్ని వ్రాశాడు మరియు రెండు ఆయతులను అవతరింపజేశాడు. అవి సూరా బఖరహ్ చివరి రెండు ఆయాతులు. మూడు రాత్రులు ఈ ఆయతులను పఠించబడ్డ ఇంట్లో షైతాన్ రాలేడు." **(సునన్ తిర్మిజి:2882, సహీహుల్ జామె:1799)**

## 69. N. ఇంట్లో ధార్మిక చట్ట జ్ఞానం

1 – ఇంటివారికి జ్ఞానం అందజేయడం :

ఇంటివారికి ఇస్లామీ జ్ఞానం మరియు శిక్షణ ఇవ్వడం, ఇంటి పెద్ద బాధ్యత. ఖుర్ఆన్ లో ఇలా అనబడింది : "ఓ విశ్వాసులారా! మీరు మిమ్మల్నీ, మీ కుటుంబీకుల్నీ అగ్ని బారి నుండి కాపాడుకోండి. (ఆ అగ్ని ఎటువంటిదంటే) మనుషులు, రాళ్ళు దాని ఇంధనం కానున్నారు." **(సూరా తహ్రీం:6)**

ఇంటి వారికి జ్ఞానం మరియు శిక్షణ ఇవ్వడం, మంచిని చేసే ఆదేశం మరియు చెడు నుండి ఆపే ప్రయత్నం చేయడం ఎంత ముఖ్యమో, ఈ ఆయతులు తెలుపుతున్నాయి. ఇంటివారికి శిక్షణ ఇచ్చే ఈ ఆయాతుల గురించి కొందరు ముఫస్సిరీన్ (ఖుర్ఆన్ విద్వాంసులు) కథనం : హజ్రత్ ఖతాదహ్ ఇలా అన్నారు : ఇంటి పెద్ద తన ఇంటివారికి అల్లాహ్ కు విధేయత చూపాలని ఆజ్ఞాపించాలి, అవిధేయత నుండి ఆపాలి, వారికి అల్లాహ్ ఆదేశాలను బోధించే విషయంలో వారికి సహాయం చేయాలి. వారు ఏదైనా తప్పు చేస్తే, వారిని మందలించాలి." **(అల్ తబ్రీ)**

- ఇంటివారిని ఇస్లామీయ చట్టపు విద్యను అందజేయడానికి మనము ఏమి చేయగలము?
- ప్రఖ్యాత ఇస్లామీయ విద్వాంసులు స్త్రీలు మరియు పిల్లల శిక్షణ కోసం సూచించిన విధానాలను తెలుపండి?

## 70. 2 – ఇంటిలో ఇస్లామీయ పుస్తకాల గ్రంథాలయం - లైబ్రరీ స్థాపించండి :

ఇంటిలో ఒక ఇస్లామీ లైబ్రరీ స్థాపించాలి. మన ఇంటివారిని శిక్షించడానికి మరియు వారికి ధార్మిక జ్ఞానం కలగజేయడానికి ఇది చాలా అవసరం. లైబ్రరీ పెద్దగా ఉండడం కాదు, అందులోని పుస్తకాలు ఎంపిక ముఖ్యమైనది. అందరికీ సులువుగా లభించే చాయ పుస్తకాలను పెట్టాలి.

ఇంటివారి కోసం ఇంటిలోపల ఒక చోట లైబ్రరీ స్థాపించాలి. అలాగే అతిథులను కూర్చొబెట్టే చోట కూడా ఒక లైబ్రరీ ఉండాలి.

ఉత్తమ స్థాయి పుస్తకాలు ఉంచాలి. అవి అందరి కొరకూ లాభాదాయకమైనవై ఉండాలి. ఇందులో పెద్దలకు, పిల్లలకు, స్త్రీలకు, పురుషులకు, అతిథులకు, పిల్లల స్నేహితులకు మరియు స్త్రీల స్నేహితురాళ్లకు కూడా ఉపయోగపడే మరియు వారికి బహుమతిగా ఇవ్వబడే పుస్తకాలు ఉండాలి.

## 71. 3 – ఉర్దూ పుస్తకాల ఒక లిస్టు :

### తఫ్సీర్ :

1) తఫ్సీర్ ఇబ్నె కసీర్ (ముతర్జిం).

2) తైసీరుర్ రహ్మాన్ : లుఖ్మాన్ సలఫీ.

3) తఫ్సీర్ తర్జుమాన్ అల్ ఖుర్ఆన్ : మౌలానా ఆజాద్.

4) తఫ్సీర్ ఆహ్సన్ ఉల్ బయాన్

5) తఫ్సీర్ తైసీరూల్ ఖుర్ఆన్ : అబ్దుల్ రహ్మాన్ కీలానీ.

**అహాదీస్ :**

1) తైసీరూల్ బారి తర్జుమా సహీహ్ బుఖారీ : మౌలానా ముహమ్మద్ అద్వారాజ్.

2) దీగర్ కుతుబ్ తర్జుమా జామ్దార్ ఇస్లాం.

3) రియాజుస్ సాలిహీన్.

4) మష్కారహ్.

5) బులూఘుల్ మరాం.

6) అహ్మదుల్ అహ్కాం.

7) అల్ ఆదాబుల్ ముఫ్రద్.

8) సునన్ దార్మీ .

9) ముఖత్తా ఇమాం మాలిక్.

**అఖాఎద్ వ ఈమానియాత్ :**

1) తఖ్వియతుల్ ఈమాన్.

2) ఇఖ్బాల్ కీలానీ గారి పూర్తీ సెట్.

3) బున్యాదీ మౌజూఆత్ సెట్, ఖుసూసన్ ఫిఖ్హుల్ హదీస్.

4) దారుల్ ఇస్లాం వారి అఖాఎద్ మరియు ఆమాల్ పై ఉత్తమ పుస్తకాలు.

**అహ్కాం వ మసాఎల్ వ ఫతావా :**

1) ఫతావా ఇబ్నె బాజ్, ఫతావా ఖవాతీన్.

**సీరత్ ఉన్ నబి ﷺ :**

1) రహ్మతుల్ ఆలమీన్.

2) మహర్ నబువ్వత్.

3) రహమత్ ఎ ఆలం.

4) సీరత్ ఉన్ నబి ﷺ .

5) అర్ రహీఖుల్ మఖ్తూం.

**సియార్ వ తారీఖ్ :**

1) సియరల్ సహాబా.

2) ఉస్వాహ్ సహాబా

3) ఉస్వాహ్ సహాబియాత్.

**ఇతర లాభదాయకమైన పుస్తకాలు :**

షేఖ్ ఇబ్నె తైమియహ్, షేఖ్ ఇబ్నె ఖయ్యిం, షేఖ్ ఇబ్నె బాజ్, షేఖ్ ఇబ్నె ఉసైమిన్, షేఖ్ అల్బానీ, షేఖ్ సాలెహ్ ఫౌజాన్ ఇత్యాది.

## 72. 4 – ఇంట్లో cassette లైబ్రరీ

Tape Recorder మంచి మరియు చెడు పనుల కోసం ఉపయోగించవచ్చు. మనము దీన్ని అల్లాహ్ ఇష్టానుసారం వాడుదాం. ఉలమాల, ఖుర్రాల, వక్తల ప్రసంగాల cassette మరియు cd లు వినాలి.

తరావీహ్ నమాజ్ లో కొందరు ఉలమా, ఖారీలు చాలా మంచి స్వరంతో ఖుర్ఆన్ పఠిస్తారు. అవి వినడం వల్ల వినేవారిపై మంచి ప్రభావం పడుతుంది. ఖుర్ఆన్ ఆయతుల అనువాదపు ప్రభావం, నిరంతరంగా వినడం వల్ల కంటస్తం చేసే అవకాశం, ఖుర్ఆన్ వినడం వల్ల షైతాన్ చేష్టల (పాటలు నృత్యాల) నుండి రక్షించబడతారు. ఎందుకంటే అల్లాహ్ వచనాల ముందు షైతాన్ చేష్టలు పనిచేయవు.

“ఆయన కారుణామయుడు. కావాలంటే (ఆయన వైభవాన్ని గురించి) తెలిసిన వానిని అడుగు.” **(సూరా ఫుర్ఖాన్:59)**

## 73. 5 – వృద్ధులు (పెద్దలు), పుణ్యాత్ములు మరియు జ్ఞానం అర్జించే వారిని ఇంటికి పిలవాలి :

అల్లాహ్ ఖుర్ఆన్ లో సెలవిచ్చాడు : “నా ప్రభూ! నన్నూ, నా తల్లిదండ్రులను, విశ్వసించి నా ఇంట్లో ప్రవేశించిన వారందరినీ, విశ్వాసులైన సమస్త పురుషులను, స్త్రీలను క్షమించు. దుర్మార్గులకు వినాశంలో తప్ప మరెందులోనూ వృద్ధినోసగకు.” **(సూరా నూహ్:28)**

ధార్మిక విద్వాంసుల ఇండ్లకు వెళితే మరియు వారితో మాట్లాడితే, ఈమాన్ లో వృద్ధి అవుతుంది. వీరితో సంభాశిస్తే మరియు ప్రశ్నలు అడిగి తెలుసుకుంటే చాలా లాభం కలుగుతుంది. సువాసన అమ్మే వారితో కూర్చుంటే, మనకు కూడా సువాసన తగులుతుంది. స్త్రీలు వీరితో పరదా చాటున మాట్లాడి అనేక విషయాలు తెలుసుకోగలరు.

- ఎవరివద్దనైనా ధార్మిక పుస్తకాలు లేకుంటే వారు ఏం చేయాలి?

## 74. O. ఇంటి ధార్మిక చట్టాలను తెలుసుకోవాలి

ఈ విషయంలో కొన్ని ముఖ్యమైన వాటిని తెలుసుకోవాలి :

పురుషుల గురించి దైవప్రవక్త ﷺ ప్రవచనం : ఫర్జ్ నమాజ్ తరువాత ఇంట్లో చదవబడే నమాజ్ చాలా మంచిది.”
**(రవాహుల్ బుఖారీ:ఫత్హుల్ బారి:731)**

స్త్రీల నమాజ్ గురించి దైవప్రవక్త ﷺ ప్రవచనం : "స్త్రీల ఉత్తమ నమాజ్ వారి ఇంట్లో చేసేది." **(రవాహుల్ తబ్రీ, సహీహుల్ జామె:3311)**

## 75. అనుమతి కోరడం :

"ఓ విశ్వాసులారా! మీరు మీ ఇళ్ళల్లోకి తప్ప ఇతరుల ఇళ్ళల్లోకి – వారి అనుమతి పొందనంతవరకూ, అక్కడున్న వారికి 'సలాం' చేయనంతవరకూ – ప్రవేశించకండి. ఇదే మీ కొరకు మేలైన పద్ధతి. మీరు గుర్తుంచుకునేందుకుగాను (ఈ విధంగా బోధపరచబడింది). మరి మీకు అక్కడ ఎవరూ కనిపించకపోతే (అప్పటికీ) అనుమతి లేకుండా లోనికి ప్రవేశించకండి. తిరిగి వెళ్ళిపొమ్మని ఒకవేళ మీతో అనబడితే, మీరు (సంస్కారవంతుల్లా) తిరిగి వెళ్ళిపొండి. అదే మీ కొరకు ఎంతో పవిత్రమైనది. మీరు చేసేదంతా అల్లాహ్ కు తెలుసు." **(సూరా నూర్:27,28)**

"మీరు మీ ఇండ్లల్లోకి వాకిళ్ళ నుండే ప్రవేశించండి." **(సూరా బఖరహ్:189)**

## 76. ఎవరూ లేని ఇంట్లో, ఎవరి సామానైనా ఉంటే, అనుమతి లేకుండా ఆ ఇంట్లో ప్రవేశించవచ్చు :

"అయితే ఎవరూ నివసించని ఇండ్లలో, మీకు చెందినా ప్రయోజనకరమైన వస్తు సామగ్రి ఏదైనా ఉన్నప్పుడు మీరు

వాటిలోకి ప్రవేశిస్తే అందులో తప్పులేదు. మీరు బహిర్గతం చేసేదీ, గోప్యంగా ఉంచేదీ – అంతా అల్లాహ్ కు తెలుసు."
**(సూరా నూర్:29)**

## 77. బంధువులు మరియు స్నేహితులు, ఒకవేళ వారు ఇష్టపడితే వారి ఇండ్లలో తినడంలో ఎలాంటి అభ్యంతరం లేదు :

గుడ్డివానిపై గానీ, కుంటివానిపై గానీ, వ్యాధిగ్రస్తునిపై గానీ, స్వయంగా మీపైన గానీ – మీ ఇండ్లలో నుంచి అయినా లేదా మీ తండ్రుల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ తల్లుల ఇళ్ళ నుంచి అయినా, లేదా మీ అన్నదమ్ముల ఇళ్ళనుంచి అయినా లేదా మీ అక్కాచెల్లెళ్ళ ఇళ్ళ నుంచి అయినా, లేదా మీ పినతండ్రుల ఇళ్ళ నుంచి అయినా, లేదా మీ మేనత్తల ఇళ్ళ నుంచి అయినా, లేదా మీ మేనమామల ఇళ్ళ నుంచి అయినా లేదా మీ పినతల్లుల ఇళ్ళ నుంచి అయినా లేదా తాళపు చెవులు మీ అధీనంలో ఉన్న ఇళ్ళ నుంచి అయినా లేదా మీ స్నేహితుల ఇళ్ళ నుంచి అయినా – ఏమైనా (ఆహార వస్తువులు) తీసుకొని తింటే అది అభ్యంతరకరం ఏదీ కాదు. మీరంతా కలిసి భుజించినా, లేక వేర్వేరుగా భుజించినా తప్పులేదు."
**(సూరా నూర్: 61)**

## 78. పిల్లలు మరియు సేవకులు, తల్లిదండ్రుల పడకగదిలో, పడుకునే ప్రత్యేక సమయాల్లో వారి

## అనుమతి లేకుండా ప్రవేశించకూడదు అని ఆజ్ఞాపించాలి :

"ఓ విశ్వాసులారా! మీ అధీనంలో ఉన్న మీ బానిసలు గానీ, ఇంకా ప్రాజ్ఞవయస్సుకు చేరని మీ పిల్లలు గానీ, మూడు వేళల్లో మాత్రం మీ అనుమతి పొందిన మీదటే మీ వద్దకు రావాలి – 1. ఫజ్ర్ నమాజుకు పూర్వం, 2. మధ్యాహ్నం

(జుహర్) వేళ మీరు మీ బట్టలు విడిచి ఉన్నప్పుడు, 3. ఇషా నమాజు తరువాత. ఈ మూడు వేళలు మీరు ఏకాంతం (పరదా) లో ఉండే వేళలు. ఈ మూడు వేళల్ని మినహాయిస్తే, (రాకపోకలు సాగించటంలో) మీపై గానీ, వారిపై గానీ ఎలాంటి దోషం లేదు. (ఎందుకంటే) మీరు తరచూ ఒండొకరి దగ్గరకు వస్తూ పోతూ ఉండవలసిన వారే. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను మీకు స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు." **(సూరా నూర్:58)**

## 79. అనుమతి లేకుండా ఇతరుల ఇండ్లలో చూడకూడదు :

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఎవరైనా ఇతరుల ఇంటిలో తొంగి చూస్తే, అతని కన్ను పై పొడిచిననూ ఎలాంటి దోషం లేదు." **(ముస్నద్ అహ్మద్:5/385, సహీహుల్ జామె:6046)**

## 80. విడాకులు ఇవ్వబడిన స్త్రీను ఇద్దత్ (నిర్ణయించబడిన సమయం) పూర్తయ్యే వరకు వారి

## తిండి మరియు ఇతర అవసరాలను తీర్చడం తప్పనిసరి, ఇద్దత్ పూర్తయ్యే వరకు ఆమె ఇంటి నుండి బయటకు వెళ్ళడం, వెళ్ళగొట్టబడడం సరికాదు :

"ఓ ప్రవక్తా! (నీ అనుచర సమాజానికి చెప్పు) మీరు మీ స్త్రీలను విడాకులు ఇస్తున్నప్పుడు వారి గడువు (ఇద్దత్) ప్రకారం విడాకులివ్వండి. గడువు (ఋతువు)ను లెక్కిస్తూ ఉండండి. మీ ప్రభువైన అల్లాహ్ కు భయపడుతూ ఉండండి. మీరు వారిని వారి ఇండ్ల నుండి గెంటివేయకండి. వారు సయితం వెళ్లి పోకూడదు. ఒకవేళ వారు బాహాటంగా ఏదైనా నీతిబాహ్యమైన చేష్టకు ఒడిగడితే (అప్పుడు వెళ్ళగొట్టవచ్చు). ఇవి అల్లాహ్ నిర్ధారించిన హద్దులు. ఎవరైతే అల్లాహ్ విధించిన హద్దులను అతిక్రమిస్తాడో అతడు తన స్వయానికే అన్యాయం చేసుకున్నవాడవుతాడు. నీకు తెలీదు – బహుశా అల్లాహ్ దీని తరువాత ఏదైనా కొత్త పరిస్థితిని కల్పిస్తాడేమో."
**(సూరా తలాఖ్:1)**

## 81. మనిషి తన చెడు నడవడిక భార్యతో ఇస్లామీ చట్టం ప్రకారం ఇంట్లో లేదా ఇంటి బయట సంబంధం త్రెంచుకోవచ్చు :

ఇంట్లో సంబంధం త్రెంచుకునే ఆధారం ఖుర్ఆన్ లో ఉంది : "ఏ స్త్రీలు అవిదేయతకు పాల్పడతారని మీకు

భయం ఉంటుందో వారికి నచ్చజెప్పండి. (అవసరమైతే) పడక దగ్గర వారిని వేరుగా ఉంచండి." **(సూరా నిసా:34)**

## 82. ఇంట్లో ఒంటరిగా రాత్రి గడపరాదు :

ఇబ్నె ఉమర్ రజిఅల్లాహుఅన్హు కథనం, మనిషి ఒంటరిగా రాత్రి గడపడాన్ని మరియు ఒంటరిగా ప్రయాణం చేయడాన్ని దైవప్రవక్త ﷺ వారించారు. **(ముస్నద్ అహ్మద్:2/91)**

దీనికి కారణం, ఒంటరితనంలో కొత్తదనం మరియు భయం ఉంటుంది. విరోధి ఎదురుపడవచ్చు లేదా దొంగ ఎదురుపడవచ్చు లేదా అస్వస్థతకు గురి కావచ్చు. ప్రయాణంలో ఒకరు తోడుగా ఉండడం వల్ల విరోధి మరియు దొంగ భయం ఉండదు. మరియు అస్వస్థతకు గురైతే అతడు సహాయపడతాడు." **(అల్ ఫత్హుల్ రబ్బానీ:5/64)**

## 83. చుట్టూ గోడలు లేని ఇంటి కప్పుపై పడుకోరాదు, ఎందుకంటే ఇంటి కప్పుపై నుండి పడిపోయే అవకాశం ఉంటుంది :

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "నలుమూలలకు గోడలు లేని ఇంటి కప్పుపై పడుకున్న వ్యక్తికి ఎవరూ బాధ్యులు కారు." **(సునన్ అబూ దావూద్:5041)**

## 84. ఇంటి పిల్లులు కంచెంలో నుండి నీళ్ళు త్రాగినా లేదా అన్నం తిన్నా అవి ఎంగిలి కావు :

అబ్దుల్లాహ్ బిన్ అబీ ఖతాదా రజిఅల్లాహుఅన్హు తండ్రి కథనం ప్రకారం, ఆయన కోసం వజూ చేయడానికి నీళ్ళు ఉంచబడ్డాయి. పిల్లి అందులో నోరు వేసింది (ఎంగిలి చేసింది). ఆయన ఆ నీళ్ళతో వజూ చేయసాగారు, అప్పుడు ప్రజలు ఇలా అన్నారు : "ఓ అబూ ఖతాదా! పిల్లి ఇందులో నోరు వేసింది. ఆయన ఇలా అన్నారు : నేను దైవప్రవక్త ﷺ ఇలా అంటూ ఉండగా విన్నాను : పిల్లి ఇంటిది మరియు అది మీ వద్దకు తరచూ వస్తూ ఉంటుంది. **(ముస్నద్ ఇమాం అహ్మద్:309/5)**

మరో ఉల్లేఖనంలో ఉంది : "అది (ఇంటి పిల్లి) అపవిత్రం కాదు, అది మీపై తరచూ వస్తూ పోతూ ఉంటుంది." **(సహీహుల్ జామె:2437)**

## 85. ఇంటిలో సభలు :

ఇంటి (పరివారపు) విషయాలు చర్చించడానికి ప్రత్యేక సభలు ఏర్పాటు చేయాలి :

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "వారి (ప్రతి) పని పరస్పర సలహా సంప్రతింపుల ద్వారా జరుగుతుంది." **(సూరా అష్ షూరా:38)**

ఒకవేళ పరివారపు విషయాలను చర్చించేందుకు అందరినీ కలిపి కూర్చోపెడితే వారి మధ్య బంధాలు గట్టి పడతాయి, ఒకరినొకరు సహాయపడే భావన ఉత్పన్నమవుతుంది. పరివారపు పెద్దకు నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. కాని ఇతరులకు కూడా ఆ హక్కు ఇవ్వాలి. ప్రత్యేకంగా పెద్ద పిల్లలకు, దీని ద్వారా వారిలో బాధ్యత వస్తుంది. వారిని కూడా సంప్రదిస్తున్నారని వారికి ఆనందం కలుగుతుంది.

## 86. పిల్లల ముందు ఇంటివారి మనస్పర్థలను చర్చించరాదు :

ప్రతి ఇంట్లో కొన్ని మనస్పర్థలు ఉంటాయి. వాటిని పరిష్కరించాలి. మంచి వైపు మరలడం చాలా పెద్ద విషయం.

పిల్లల ముందు తల్లిదండ్రులు జగడమాడితే, వారిపై అది చాలా ప్రభావం చూపుతుంది. పిల్లలపై మానసిక ప్రభావం పడుతుంది. కావున మనస్పర్థలు రాకుండా చూసుకోవాలి, ఒకవేళ అయిననూ వాటిని పిల్లల నుండి దాచే ప్రయత్నం చేయాలి.

## 87. ఎవరి ధార్మిక భావనపై మీకు అనుమానం ఉందో, వారిని ఇంటిలోనికి రానివ్వకూడదు :

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "చెడు సహవర్తుల ఉదాహరణ భట్టీ వాడి లాంటిది." **(సునన్ అబీ దావూద్:4829)**

"కమ్మరవాడి వద్ద కూర్చుంటే, మీ శరీరం లేదా మీ బట్టలు కాలిపోతాయి లేదా మీలో దుర్వాసన వస్తుంది." **(రవా ఉల్ బుఖారీ, అల్ ఫతహ్:323/4)**

## 88. సాధ్యమైనంత వరకు ఇంటిలో ఉండే ప్రయత్నం చేయండి :

ఇంటి పెద్ద ఇంట్లో ఉంటే అన్ని విషయాలు చక్కబడతాయి. కొందరు ఎక్కువగా ఇంటి బయట ఉంటారు. ఇది తప్పు.

## 89. ఇంటివారిపై క్షుణ్ణంగా దృష్టి పెట్టాలి :

1 – మీ కొడుకుల స్నేహితులు ఎవరు?

2 − వారి గురించి మీకు తెలుసా?

3 – వారి ద్వారా మీ కొడుకులు / కూతుళ్ళు ఇంట్లో ఏం తెస్తున్నారు? వారి గదుల్లో, పడక క్రింద ఇత్యాది స్థలాల్లో ఏమున్నాయో చూస్తూ ఉండాలి?

4 – మీ కూతురు ఎవరితో ఎక్కడకు వెళ్తుంది?

తమ పిల్లల వద్ద చెడు చిత్రాలు, బ్లూ ఫిలిమ్స్ ఉన్నాయని అనేక తల్లిదండ్రులకు తెలియదు. కొందరి వద్దనైతే మద్యపానీయాలు కూడా ఉంటాయి. కొందరు పిల్లలు చెడు స్నేహితుల ప్రభావం వల్ల చెడు అలవాట్లకు బానిస అవుతారు. వారి తల్లిదండ్రులు ప్రళయ దినాన అల్లాహ్ ముందు జవాబు ఇవ్వవలసి ఉంటుంది అని తెలుసుకోవాలి. అల్లాహ్ ప్రతి ఒక్కరితో వారి బాధ్యతల గురించి ప్రశ్నిస్తాడు. దైవప్రవక్త ﷺ ప్రవచనం: "నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి ఒక్కరితో వారి బాధ్యతల గురించి ప్రశ్నిస్తాడు. అతడు / ఆమె తన బాధ్యతను నిర్వంతించారా లేదా?" **(నసాయి:292)**

ప్రతి మనిషితో అతని భార్యాబిడ్డల గురించి ప్రశ్నించడం జరుగుతుంది.

కొన్ని ముఖ్యమైన సూచనలు :

5 – వారిపై నిఘా వారికి తెలియకుండా చేయాలి.

6 – వారిని భయపెట్టడానికి కాకూడదు.

7 – వారిపై నమ్మకం చేయడం లేదని వారికి అనిపించకూడదు.

8 –వారి తప్పును వారి వయస్సు, సామర్ధ్యం ప్రకారం చూడాలి.

9 – నెగెటివ్ ఆలోచన తో పిల్లలను చూడరాదు.

- ఒక నిదర్శన పరివారం కోసం అవసరమైన విషయాలు ఏమిటి?

- ఎలాంటి వారిని మన ఇంటికి రానివ్వాలి తెలుపండి?

## 90. P. ఇంట్లో పిల్లలపై శ్రద్ధ చూపాలి

1) ఖుర్ఆన్ హిఫ్జ్ (కంఠస్తం) చేయించాలి మరియు ఇస్లామీ కథలు వినిపించాలి :

తండ్రి తన పిల్లలను ఒకచోట కూర్చోబెట్టి ఖుర్ఆన్ చదివించడం మరియు దాని వివరణ ఇవ్వడం మరియు వారు కంఠస్తం చేసినచో వారికి బహుమతి ఇవ్వడం కంటే మేలైనది ఇంకేది?

తండ్రి ప్రతి శుక్రవారం సూరా కహఫ్ చదివినప్పుడు విని కొందరు పిల్లలు కంఠస్తం చేసుకుంటారు. తండ్రి పిల్లలకు ఇస్లామీ అఖీదా నేర్పించాలి. హదీసులో ఇలా ఉంది : "మీరు అల్లాహ్ ను గుర్తుపెట్టుకోండి, అల్లాహ్ మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతాడు."షరయీ (ఇస్లామీ చట్టం) విధానాలు మరియు దుఆలు నేర్పించాలి. ఉదాహరణకు : తినే, త్రాగే, నిద్రించే, మేల్కొనే, తుమ్మితే చదివే దుఆలు. సలాం చేసే, అనుమతి కోరే విధానాలు పిల్లలకు బోధించాలి. వారికి ఇస్లామీ కథలు వినిపించాలి. ఉదాహరణకు : నూహ్ అలైహిస్సలాం మరియు ఆయన జాతిపై వచ్చిన తుఫాను సంఘటన, ఇబ్రాహీం అలైహిస్సలాం శిలలను పడగొట్టిన మరియు అగ్నిలో వేయబడిన సంఘటన, మూసా అలైహిస్సలాం జాతి వారు ఫిరౌన్ నుండి రక్షణ పొందిన మరియు అతడు సముద్రంలో ముంచివేయబడ్డ సంఘటన, యూనుస్

అలైహిస్సలాం చేప కడుపులో ఉన్న సంఘటన, యూసుఫ్ అలైహిస్సలాం గారి సంఘటన, దైవప్రవక్త ﷺ గారి జీవిత గాధను తెలపాలి. దైవప్రవక్త ﷺ జీవిత చరిత్రలో – ఆయన జన్మ గురించి, హిజ్రత్ గురించి, బదర్ మరియు ఖందఖ్ యుద్ధాల గురించి తెలియజేయాలి. తన ఒంటెను ఆకలితో ఉంచి, దాని ద్వారా కష్టతరమైన పనులు చేయించుకునే మనిషితో దైవప్రవక్త ﷺ ప్రవర్తన సంఘటన మరియు సంధి చేయించిన సంఘటనలు. అస్హాబుల్ అఖ్దూదా సంఘటన, సూరా 'నూన్' మరియు సూరా 'కహఫ్' లో తోట వారి సంఘటన, ఇంకా ఎన్నో సంఘటనలు ఉన్నాయి, వాటిని పిల్లలకు క్లుప్తంగా వినిపించాలి. ఈ సంఘటనల వల్ల మన అఖీదా కూడా మెరుగుపడుతుంది. ఇతర కథలు వినిపించినచో, పిల్లల మానసిక పరిస్థితిపై ప్రభావం పడుతుంది.

## 91. (2) పిల్లలు ప్రతి ఒక్కరితో వెళ్ళకుండా ఆపాలి :

పిల్లలు బయట నుండి చెడు పదాలు మరియు చెడు లక్షణాలు నేర్చుకుంటారు. అందువల్ల తెలిసిన వారి పిల్లలను, ఉత్తమ లక్షణాలు గల పిల్లలను ఇంటికి పిలిచి మన పిల్లలతో ఆడుకోనివ్వాలి.

## 92. (3) పిల్లల కొరకు మంచి ఆటలు మరియు లక్ష్యం గల ఆటలపై దృష్టి పెట్టాలి :

ఆటల కొరకు ఒక ప్రత్యేక గది కేటాయించాలి. తన ఆట వస్తువులను పెట్టుకోవడానికి ఒక అల్మారా ఇవ్వాలి. షరీయత్ కు విరుద్ధమైన ఆటలు ఆడనివ్వకూడదు. అంటే, మ్యూజిక్ లాంటివి.

యుక్త వయసు పిల్లల కోసం వారి ఇష్టానికి తగిన వాటిని ఇంటిలో సమకూర్చాలి. వారిని కూడా షరీయత్ కు విరుద్ధమైన ఆటల, ఇష్టాల నుండి ఆపాలి.

## 93. (4) – మగపిల్లలు మరియు ఆడపిల్లల పడక గదులు వేరుగా ఉండడం తప్పనిసరి :

దీని వల్ల ఇస్లామీ పరివారం మరియు ఇస్లామీయ పరివారం కాని (ఈ విషయంపై దృష్టి పేతాని వారు) వారి మధ్య వ్యత్యాసం తెలిసిపోతుంది.

## 94. (5) – పరిహాసము :

దైవప్రవక్త ﷺ పిల్లలతో పరిహాసం చేసేవారు. వారి తలపై చేతితో నిమిరేవారు. వారిని తన వద్దకు పిలిచేవారు. పిల్లల్లో అందరికంటే చిన్నవారికి ముందుగా ఫలం ఇచ్చేవారు. అప్పుడప్పుడు వారిని తనతో పాటు తీసుకెళ్ళేవారు. హసన్ బిన్ అలీ రజిఅల్లాహుఅన్హు కొరకు తన నాలుకను బయటకు తీసేవారు, హసన్ బిన్ అలీ రజిఅల్లాహుఅన్హు ఆయన ﷺ నాలుక రంగును చూసేవారు మరియు

నాలుకను పట్టి లాగడానికి ప్రయత్నించేవారు. **(అఖ్లాఖ్ నబీ వ షమాఎలా – అబూ అష్ షేఖ్ : అల్ సిల్సిలతుల్ సహీహా: 70)**

యాలా బిన్ ముర్రహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, మేము దైవప్రవక్త ﷺ తో పాటు వెళ్ళాము. మమ్మల్ని ఒక చోట భోజనానికి పిలవడం జరిగింది. దారిలో హసన్ రజిఅల్లాహుఅన్హు ఆడుతూ కనిపించారు. అందరి ముందు నుంచే దైవప్రవక్త ﷺ ఆయన వద్దకు వెళ్ళి రెండు చేతులు చాచారు. దైవప్రవక్త ﷺ ఆయనను నవ్వించసాగారు. ఆ తరువాత దైవప్రవక్త ﷺ ఆయనను పట్టుకొని, ఒక చేయిని ఆయన chin క్రింద పెట్టారు మరియు రెండో చేతిని తలపై పెట్టారు మరియు కౌగిలించుకున్నారు. **(అల్ అదబ్ అల్ ముఫ్రద్ ఇమాం బుఖారీ, సహీహ్ ఇబ్నె మాజహ్)**

## 95. పడుకునే మరియు తినే సమయాలను నిర్ధారించడం చాలా అవసరం :

కొన్ని ఇండ్ల పరిస్థితి హోటల్ లా ఉంటుంది. ఒకరినొకరు చాలా అరుదుగా కలుస్తారు.

కొందరు పిల్లలు తినాలనిపించినప్పుడు తింటారు, ఇష్టము వచ్చినప్పుడు పడుకుంటారు, రాత్రి అంతా జాగారం చేసి సమయాన్ని వృధా చేస్తారు, పరివారంలోని అందరూ కలిసి భోజనం చేయడం కంటే మంచిది ఏది?

ఒకరినొకరు తెలుసుకునే మరియు మాట్లాడుకునే అవకాశం ఇక్కడే మంచిగా దొరుకుతుంది. కావున ఇంటి పెద్ద దూరదృష్టితో అందరికి అనుకూలమైన సమయం నిర్ణయించాలి. ఎవరికైనా ఆ సమయంలో బయటకు వెళ్ళాల్సి వస్తే అనుమతి తీసుకోవాలి.

## 96. పిల్లల కొరకు సూరా లుఖ్మాన్ ఆధారంగా కొన్ని బోధనలు :

నిశ్చయంగా మేము లుఖ్మానుకు వివేచనను ప్రసాదించి, "నువ్వు అల్లాహ్ కు కృతజ్ఞుడవై ఉండు" అని చెప్పాము. కృతజ్ఞతా పూర్వకంగా మసలుకునే ప్రతి ఒక్కడు తన (మేలు) కొరకే కృతజ్ఞుడవుతాడు. మరెవరైనా కృతఘ్నతకు పాల్పడితే, అల్లాహ్ అక్కరలు లేనివాడు, ప్రశంసనీయుడు (అన్న సంగతిని అతను తెలుసుకోవాలి). లుఖ్మాన్ తన కుమారునికి హితబోధ చేస్తూ ఇలా అన్నాడు : "ఓ నా ముద్దుల పుత్రుడా! అల్లాహ్ కు భాగస్వాములను కల్పించకు. నిస్సందేహంగా అల్లాహ్ కు భాగస్వాముల్ని కల్పించటం (షిర్క్ చేయటం) ఘోరమైన అన్యాయం. మరి మేము మానవునికి అతని తల్లిదండ్రుల విషయంలో గట్టిగా తాకీదు చేశాము – అతని తల్లి అతన్ని ప్రయాసపై ప్రయాసకు ఓర్చుకుంటూ తన గర్భంలో మోసింది. మరి అతని పాలను విడిపించటానికి రెండు సంవత్సరాలు పట్టింది. (కనుక ఓ మానవుడా!) నువ్వు నాకూ నీ తల్లిదండ్రులకూ కృతజ్ఞుడవై ఉండు. (ఎట్టకేలకు

మీరంతా) మరలి రావలసింది నా వద్దకే. ఒకవేళ నీకు తెలియని వారినెవరినైనా నాకు భాగస్వాములుగా నిలబెట్టమని వారిద్దరూ నీపై ఒత్తిడి తీసుకువస్తే మటుకు నువ్వు వారి మాట వినకు. ప్రపంచంలో మాత్రం వారి యెడల ఉత్తమరీతిలో మసలుకో. అయితే (మార్గానుసరణ విషయంలో మాత్రం) నా వైపు మరలి ఉన్న వానినే ఆదర్శంగా తీసుకో. ఆ తరువాత మీరంతా నా వైపుకే మరలి రావలసి ఉంటుంది. అప్పుడు నేను మీకు, మీరు చేస్తూ ఉండిన కర్మలన్నింటినీ తెలియపరుస్తాడు. (లుఖ్మాన్ తన కుమారునికి ఇలా బోధిపరిచాడు) "నాయనా! ఏదైనా వస్తువు ఆవగింజంత ఉన్నా, అది ఏ రాతి బండలో ఉన్నా, లేక అది ఆకాశాలలో ఉన్నా లేదా భూమిలో ఉన్నా దాన్ని అల్లాహ్ తప్పకుండా తీసుకువస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ సూక్ష్మ విషయాలను ఎరిగినవాడు, అన్నీ తెలిసినవాడు. "ఓ (ప్రియమైన) కుమారా! నువ్వు నమాజును నెలకొల్పుతూ ఉండు. సత్కార్యాల గురించి ఆజ్ఞాపిస్తూ ఉండు. చెడు పనుల నుండి వారిస్తూ ఉండు. ఏ ఆపద వచ్చిపడినా సహనం పాటించు. నిశ్చయంగా ఇవి ఎంతో గట్టిగా ఆజ్ఞాపించబడిన పనులు. "జనుల ముందు (గర్వంతో) మోహం తిప్పుకొని మాట్లాడకు. భూమిపై నిక్కుతూ నడవకు. ఎట్టి పరిస్థితిలోనూ అల్లాహ్ డాబులు చెప్పుకునే గర్విష్ఠిని ఇష్టపడడు. "నీ నడకలో మధ్యే మార్గం అవలంబించు. నీ కంఠ స్వరాన్ని కాస్త తగ్గించు. నిశ్చయంగా స్వరాలన్నింటిలోకి అత్యంత కఠోరమైనది గాడిదల స్వరం." **(సూరా లుఖ్మాన్:12-19)**

## 97. Q. ఇంటి బయట స్త్రీలు పని చేసే తీరు :

ఇస్లామీయ చట్టంలో ఒక దానితో రెండోది ముడిపడి ఉంటుంది. అల్లాహ్ స్త్రీల గురించి ఇలా సెలవిచ్చాడు : "మీరు మీ ఇండ్లలోనే ఆగి ఉండండి." **(సూరా అహ్జాబ్:33)**

తండ్రి మరియు భర్త రూపంలో స్త్రీలపై ఖర్చు చేసే వాడిగా చేశాడు. అత్యంత తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే స్త్రీ ఇంటి బయటకు వెళ్లి పని చేయాలి. ఉదాహరణకు, మూసా అలైహిస్సలాం గారు ఒక పుణ్యాత్ముని ఇద్దరు కూతుళ్ళు బావి వద్ద మేకలను నీళ్ళు త్రాగించడానికి వేచి ఉండడం చూసి ఇలా అన్నారు : "ఇంతకీ మీ సమస్య ఏమిటి? అని మూసా దర్యాప్తు చేయగా, "ఈ పశువుల కాపరులు తిరిగిపోనంతవరకూ మేము (మా పశువులకు) నీరు త్రాగించలేము. మా నాన్నగారేమో మరీ ముసలివారు" అని ఆ పడతులు చెప్పారు. **(సూరా ఖసస్:23)**

వారిద్దరూ బయట రావడానికి కారణం చూపారు. తండ్రి ముసలి వాడు కావడం వల్ల వారికి తప్పనిసరిగా బయటకు రావాల్సి వచ్చిందని తెలిసింది.

ఆ ఇద్దరు అమ్మాయిలలో ఒకామె, "ఓ నాన్నా! ఈయన్ని జీతంపై పెట్టుకోండి. ఎందుకంటే, మీరు జీతంపై నియమించుకునే వారిలో బలవంతునిగా, నమ్మకస్థునిగా ఉండేవాడే ఉత్తముడు" అని అన్నది. **(సూరా ఖసస్:26)**

ఆ వనిత తన మాటల ద్వారా ఇంట్లో ఉండాలని ఆశ వ్యక్తం చేసింది. దీని వల్ల బయట పని చేసే ఒత్తిడి మరియు బాధ నుండి రక్షణ కోరింది.

రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత జనాభాలో పురుషుల సంఖ్య తగ్గిపోయింది. అప్పుడు అవిశ్వాసులకు స్త్రీల అవసరం పడింది. యూదులు స్త్రీల హక్కు మరియు స్త్రీల స్వాతంత్రం అని వారిని పెడద్రోవ పట్టించారు. నేడు స్త్రీ బయట వెళ్ళి పనిచేయడం సర్వసాధారణం అయిపోయింది.

ఇస్లామీ సమాజం స్త్రీను రక్షిస్తుంది. వారి ఖర్చులు పురుషులు భరిస్తారు. కాని నేటి సమాజపు ప్రభావం వల్ల ముస్లింలు కూడా తమ ఆడబిడ్డలను చదివించడానికి బయటకు పంపిస్తున్నారు మరియు చదువు పూర్తయ్యాక ఉద్యోగం చేయిస్తున్నారు. కొన్ని రంగాల్లో ప్రత్యేకంగా విద్యారంగం మరియు వైద్యరంగంలో స్త్రీలను ఇస్లామీ చట్టంకు లోబడి పని చేయించవచ్చు. కొందరు స్త్రీలు అకారణంగా పని చేయడానికి బయటకు వెళ్తారు. జీతం తక్కువ అయిననూ మరియు పని చేసే చోటు ఇస్లామీ చట్టానికి వ్యతిరేకంగా ఉన్ననూ, స్త్రీలు పనిచేయడానికి ఉత్సుకత చూపుతున్నారు. తత్కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

## 98. స్త్రీ ఇంటి బయట పని చేయడం వల్ల కలిగే నష్టాలు :

- ఇస్లామీ చట్టానికి (షరియత్) కు విరుద్ధమైన అనేక పనులు జరిగే అవకాశం ఉంది, ఉదాహరణకు – పురుషులతో కలవడం, వారి ముందు అందాన్ని

ప్రదర్శించడం ఇత్యాది వల్ల తప్పుడు పనులు జరిగే అవకాశం ఉంటుంది.

❖ భర్త హక్కును నెరవేర్చకపోవడం, ఇంటి పనుల్లో అవ్యవస్థ, పిల్లల హక్కును హరించడం లాంటివి జరుగుతాయి.

❖ కొందరు స్త్రీలు భర్త పెద్దరికాన్ని నిరాకరిస్తున్నారు. స్త్రీలు సంపాదించడం ప్రారంభించాక భర్తను గౌరవించరు. దీనివల్ల ఇంటి వ్యవస్థ మొత్తం దెబ్బతింటుంది.

❖ స్త్రీలు బయట పని చేయడం వల్ల కలిగే లాభాలు మరియు నష్టాలు వివరించాక, మేము ఇలా అంటున్నాము : అల్లాహ్ భయం (దైవభీతి) అవలంబించాలి మరియు ఈ విషయాన్ని షరియత్ (ఇస్లామీ చట్టం) లో తూచాలి. ఈ విధంగా స్త్రీ ఏ పరిస్థితుల్లో బయటకు వెళ్లి పని చేయవచ్చో, ఎప్పుడు చేయకూడదో నిర్ణయించాలి. ప్రాపంచిక ప్రయోజనాల కోసం గుడ్డిగా నడిచి మార్గభ్రష్టతకు లోను కారాదు.

❖ స్త్రీ బయటకు వెళ్లి పని చేయాలంటే, మూడు షరతుల్లో అనుమతి ఇవ్వవచ్చు : 1. పని చేసే చోటు మరియు అక్కడ జరిగే కార్యకలాపాలు హలాల్ అయి ఉండాలి, 2. పరదా తప్పకుండా పాటించాలి,

3. ____________

- ముస్లిం స్త్రీ బయటకు వెళ్లి పని చేయడానికి ఎన్ని షరతులు పూర్తి చేయాలి?

## 99. ఇంటి రహస్యాలను గోప్యంగా ఉంచాలి :

ఇవి కొన్ని విషయాలపై ఆధారపడి ఉన్నాయి :

- ❖ భార్యతో గడిపిన మధుర ఘడియలను ఇతరుల ముందు చెప్పరాదు.
- ❖ భార్యాభర్తల మనస్పర్ధలను ఇతరుల ముందు తెలుపకూడదు.
- ❖ మన పరివారపు వ్యక్తీ ప్రత్యేకతలను ఇతరుల ముందు వ్యక్తపరచినచో, పరివారానికి లేదా ఆ వ్యక్తికి హాని కలిగే అవకాశం ఉంటే దాన్ని సార్వజనికం చేయకూడదు.

## 100. ఇంటి రీతులు

ఇంటివారిలో మృదుత్వాన్ని పెంపొందించాలి :

ఆయిషా రజిఅల్లాహుఅన్హా కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : అల్లాహ్ ఏ ఇంట్లో మంచిని చేయదలచుకున్నాడో, ఆ ఇంటి వారిలో మృదుత్వాన్ని నింపుతాడు.” **(ముస్నద్ అహ్మద్:71/6, సహీహ్ జామె:303)**

## 101. ఇంటి పనుల్లో ఇంటి వారి సహాయం చేయాలి:

అనేక మంది ఇంటి పనులు చేయడం చిన్నతనం అనుకుంటారు.

కాని దైవప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు : "తన బట్టలను తానే కుట్టుకునే వారు, తన కాళ్ళజోళ్ళను కూడా కుట్టుకునేవారు, ఇతరులు చేసినట్లు ప్రతి పనిని తానే చేసేవారు." **(ముస్నద్ అహ్మద్:121/6, సహీహుల్ జామె:4927)**

## 102. ఇంటివారితో పరిహసించడం :

భార్యా పిల్లలతో పరిహసిస్తే ఇంటిలో ప్రేమానురాగాల వాతావరణం నెలకొంటుంది. దైవప్రవక్త ﷺ జాబిర్ రజిఅల్లాహుఅన్హు గారికి కన్యను పెళ్లి చేసుకోవాలి అని బోధిస్తూ ఇలా అన్నారు : "దైవప్రవక్త ﷺ నాతో, జాబిర్! నీవు పెళ్లి చేసుకున్నావా? ఔను, అని నేను అన్నాను. ఆయన ﷺ అన్నారు, కన్యతో లేదా వివాహితురాలితో? వివాహితురాలితో, అని నేను జవాబిచ్చాను. నీవు కన్యతో ఎందుకు పెళ్లి చేసుకోలేదు, అని ఆయన ﷺ ప్రశ్నించారు. నీవు ఆమెతో ఆడుకునేవాడివి, ఆమె నీతో ఆడుకునేది. నీవు ఆమెతో పరిహసించేవాడివి మరియు ఆమె నీతో పరిహసించేది." **(సహీహ్ బుఖారీ:5367)**

## 103. ఇంటివారి చెడు వ్యవహారాన్ని మార్చాలి :

పరివారపు కొందరిలో అనైతిక అలవాటు ఉంటుంది. ఉదాహరణకు, అసత్యం పలకడం, చాడీలు చెప్పడం ఇత్యాది. ఇలాంటి చెడు అలవాటులను సరిదిద్దాలి.

దీనికి శారీరక శిక్ష మాత్రమే ఉపచారం అని కొందరు భావిస్తారు. కాని ప్రవక్త ﷺ చూపిన మార్గమే అవలంబించాలి.

## 104. ఇండ్లలో జరిగే అధార్మిక పనులు :

- భర్త ఇంట్లో లేని సమయంలో మహ్రం కాని బంధువులను స్త్రీలు ఇంటి లోపలి రానివ్వకూడదు.
- పరివారపు సభల్లో స్త్రీలు పురుషులకు వేరుగా ఉండాలి.
- ఇంటి పని మనుషులు మరియు డ్రైవర్ లాంటి వారితో జాగ్రత్తగా ఉండాలి.
- ఇంట్లో సమలైంగిక వారిని ఉంచకూడదు.
- టీవీ చెడుల నుండి దూరంగా ఉండాలి.
- మొబైల్ ఫోన్ చెడులకు దూరంగా ఉండాలి.
- అవిశ్వాసుల ధార్మిక కట్టుబాట్లకు సమానమైన విషయాల నుండి దూరంగా ఉండాలి.
- గుర్తు కోసం తీసుకునే ఫోటోల పరంపరను విడిచిపెట్టాలి.
- ఇంటిలో సిగరేట్ త్రాగకూడదు.
- ఇంట్లో కుక్కలు పెంచరాదు.

- సోషల్ మీడియా మరియు మొబైల్ నష్టాల నుండి సురక్షితంగా ఉండాలి.

## 105. ధర్మమైన బంధాలు (సూరా నిసా:23)

| సంఖ్య | స్త్రీ కొరకు | పురుషుని కొరకు |
|---|---|---|
| 1 | తండ్రి | తల్లి |
| 2 | తాత | నాయనమ్మ |
| 3 | తాత | అమ్మమ్మ |
| 4 | కొడుకు | కూతురు |
| 5 | మనవడు | మనవరాలు |
| 6 | మనవడు | మనవరాలు |
| 7 | సోదరుడు | సోదరి |
| 8 | చిన్నాన/పెద్దనాన్న | మేనత్త |
| 9 | మామ | చిన్నమ్మ, పెద్దమ్మ |
| 10 | సోదరుని కొడుకు | సోదరుని కూతురు |
| 11 | సోదరి కొడుకు | సోదరి కూతురు |
| 12 | ఇలాంటి (రజయీ) బంధువులు | ఇలాంటి (రజయీ) బంధువులు |
| 13 | భర్త తండ్రి | భార్య తల్లి |
| 14 | అల్లుడు | కోడలు |

| | | |
|---|---|---|
| 15 | రబీబ్ (సంభోగం జరిపిన భర్త కొడుకు) | రబీబ్ (సంభోగం జరిపిన భార్య కూతురు) |

## 106. పరదా పాటించాల్సిన బంధువులు :

| | | |
|---|---|---|
| బాబాయి కొడుకు/కూతురు | సోదరి భర్త | భర్త ఫూపా |
| మేనత్త కొడుకు / కూతురు | ననద్ భర్త | భర్త ఖాలూ |
| మేన మామ కొడుకు / కూతురు | మేనత్త భర్త | భర్త భతీజా |
| పిన్ని కొడుకు / కూతురు | పిన్ని భర్త | భర్త భాంజ |
| భర్త తమ్ముడు | భర్త బాబాయి | వీరు కాక ఇతర నా మహ్రం బంధువులు |
| భర్త అన్న | భర్త మామ | వీరు కాక ఇతర నా మహ్రం బంధువులు |

(కేవలం బాజార్ కు వెళ్ళేటప్పుడు పరదా చేయడం అల్లాహ్ ఆజ్ఞకు విరుద్ధం).

## 107. వీలునామా

ఎవరి దగ్గర అయితే, వీలునామా రాసేటంతటి వస్తువు ఉన్నదో వాడిపై వీలునామా రాయడం తప్పనిసరి.

మహోన్నతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "మీలో ఎవరికైనా మరణ ఘడియలు సమీపించి, వారి వద్ద ఆస్తి పాస్తులు ఉన్నట్లయితే, వారు తమ తల్లిదండ్రుల, సమీప బంధువుల పేర ఉత్తమరీతిలో వీలునామా వ్రాసిపోవటం విధిగా చేయబడింది." **(సూరా బఖరహ్:180)**

వీలునామా సలస్ కంటే ఎక్కువ చేయకూడదు.

ఏ వారసునికి అయినా నష్టం చేకూర్చాలనే ఉద్దేశంతో వీలునామా వ్రాయకూడదు.

వీలునామా వారసుని కోసం ధర్మం కాదు.

వీలునామా అవిధేయత కార్యంలో ధర్మం కాదు.

వీలునామాకు ముందు అప్పులు తీర్చివేయాలి.

## 108. ఆస్తిపాస్తుల భాగం (మీరాస్)

మీరాస్ అంటే మృతుని ఆసిపాస్తుల భాగం. మృతుడు వదలి వెళ్ళిన ఆస్తిపాస్తులపై ఇస్లామీ చట్ట ప్రకారం వారసుడు అయిన వాడు హక్కుదారుడు.

మీరాస్ ను బాధ్యత అని కూడా అంటారు. ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది : "తాల్లాముల్ ఫరాయెజ్" అనివార్యమైన జ్ఞానాన్ని అర్జించాలి.

మీరాస్ జ్ఞానం అనివార్యం.

"అల్లాహ్ మీ సంతానం విషయంలో మీకు ఈ విధంగా ఆజ్ఞాపిస్తున్నాడు : ఒక అబ్బాయి వాటా ఇద్దరు అమ్మాయిల వాటాకు సమానం. ఒకవేళ (మృతునికి) ఇద్దరు కన్నా ఎక్కువ మంది కుమార్తెలు మాత్రమే ఉంటే వారికి వారసత్వ ఆస్తిలో మూడింట రెండొంతుల భాగం లభిస్తుంది. ఒకవేళ ఒకే కూతురుంటే ఆమెకు సగ భాగం దక్కుతుంది. చనిపోయిన వ్యక్తికి గనక సంతానముంటే, అతని తల్లిదండ్రులలో ఒక్కొక్కరికి అతను వదలి వెళ్ళిన ఆస్తిలో ఆరింట ఒక భాగం లభిస్తుంది. ఒకవేళ మృతుడు సంతానం లేని వాడై ఉండి, అతని తల్లిదండ్రులే అతని ఆస్తికి వారసులైనపుడు, అతని తల్లికి మూడింట ఒక భాగం ఇవ్వాలి. ఒకవేళ మృతునికి గనక అనేక మంది అన్నదమ్ములుంటే, అప్పుడు తల్లికి ఆరింట ఒక భాగం మాత్రమే దక్కుతుంది. చనిపోయిన వ్యక్తి వ్రాసిన వీలునామాను అమలు పరచి, అతను చేసి ఉన్న అప్పులను తీర్చిన మీదటే ఈ (ఆస్తి) వాటాలు లభిస్తాయి. మీ తండ్రులలో లేక కుమారులలో – మీకు ప్రయోజనం చేకూర్చటంలో ఎవరు ఎక్కువ సన్నిహితులో మీకు తెలియదు. ఇవి అల్లాహ్ తరఫున నిర్ణయించబడిన వాటాలు. నిశ్చయంగా అల్లాహ్ సర్వజ్ఞాని, పరిపూర్ణ వివేకం గలవాడు. మీ భార్యలకు సంతానం లేని పక్షంలో వారు వదలివెళ్ళిన ఆస్తిలో సగ భాగం మీది. ఒకవేళ వారికి

సంతానముంటే వారు విడిచిపెట్టిన ఆస్తిలో నాల్గో భాగం మీకు చెందుతుంది. వారు వ్రాసిపోయిన వీలునామాను అమలుపరచిన మీదట, లేదా వారు చేసిన అప్పుల్ని తీర్చిన మీదటే ఈ పంపకం జరగాలి. మీకు పిల్లలు లేని పక్షంలో మీరు వదలిపోయే ఆస్తిలో మీ భార్యలకు నాల్గో భాగం లభిస్తుంది. ఒకవేళ మీకు పిల్లలుంటే అప్పుడు మీరు వదలివెళ్ళే ఆస్తిలో మీ భార్యలకు ఎనిమిదో వంతు మాత్రమే లభిస్తుంది. మీరు వ్రాసి వెళ్ళిన వీలునామాను అమలు పరచి, లేదా మీరు చేసి వెళ్ళిన అప్పుల్ని తీర్చిన తరువాతే మిగిలిన ఆస్తిలో పంపకాలు జరుగుతాయి. చనిపోయిన పురుషుడు లేదా స్త్రీ 'కలాలా' అయి ఉండి, (అంటే వారికి తండ్రి గాని కొడుకు గాని లేకుండా ఉండి) వారికి ఒక సోదరుడు లేక ఒక సోదరి ఉన్నట్లయితే, వారిలో ఒక్కొక్కరికి ఆరింట ఒక భాగం చొప్పున లభిస్తుంది. కాని వారు ఒకరికన్నా ఎక్కువ మంది ఉన్నట్లయితే అప్పుడు మొత్తం ఆస్తిలోని మూడో భాగాన్ని వారంతా సమానంగా పంచుకోవాలి. అయితే మృతుడు వ్రాసిన వీలునామాను అమలుపరచి, లేదా అతని అప్పులన్నీ తీర్చిన మీదటే ఈ పంపకం జరగాలి. ఇది ఇతరులకు నష్టకరంగా పరిణమించకూడదు. ఇది అల్లాహ్ తరఫున జరిగిన నిర్ధారణ, అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, సహనశీలుడు."
**(సూరా నిసా:11,12)**

## 109. R. సంపాదనలో వృద్ధి (బర్కత్)

సంపాదనలో వృద్ధి కోసం షరియత్ (ఇస్లామీ చట్టం) లో అనేక విధానాలు, ఉపాయాలు సూచించబడ్డాయి. అందులో కొన్ని క్రింద ఇవ్వబడ్డాయి :

1- తౌబా మరియు ఇస్తిఘ్ఫార్

తప్పుపై సిగ్గుపడాలి. దాన్ని వదలిపెట్టాలి మరియు భవిష్యత్తులో దాన్ని చేయకూడదని ప్రతిజ్ఞ చేయాలి.

అల్లాహ్ ఖుర్ఆన్ లో నూహ్ అలైహిస్సలాం గురించి ఇలా సెలవిచ్చాడు : "నేనిలా అన్నాను – క్షమాపణకై మీ ప్రభువును వేడుకొండి. నిశ్చయంగా ఆయన అమితంగా క్షమించేవాడు. ఆయన ఆకాశం నుంచి మీపై ధారాపాతంగా వర్షం కురిపిస్తాడు. మీ సిరిసంపదల్లోనూ, పుత్ర సంతతిలోనూ పురోభివృద్ధిని వొసగుతాడు. మీ కొరకు తోటల్ని ఉత్పన్నం చేస్తాడు. ఇంకా మీ కోసం కాలువలను ప్రవహింపజేస్తాడు." **(సూరా నూహ్:10-12)**

ఇంకా హూద్ అలైహిస్సలాం గురించి సెలవిచ్చాడు : "ఓ నా జాతివారలారా! మీ పోషకుని (అంటే అల్లాహ్) సమక్షంలో మీ తప్పుల మన్నింపుకై ప్రార్థించండి. ఆయన సన్నిధిలో పశ్చాత్తాపం చెందండి. ఆయన మీపై (ఆకాశం నుండి) ధారాపాతంగా వర్షం కురిపిస్తాడు. మీకున్న బలిమికి మరింత శక్తినీ, బలాన్నీ చేకూరుస్తాడు. మీరు మాత్రం అపరాధులుగా తిరిగిపోకండి." **(సూరా హూద్:52)**

## 2 – ఉదయాన్నే (పెందలాడే) సంపాదార్జన కోసం వెళ్ళాలి :

ఆ సమయంలో సమృద్ధి కోసం దైవప్రవక్త ﷺ ప్రత్యేకంగా దుఆ చేశారు. దైవప్రవక్త ﷺ ప్రవచనం : ఓ అల్లాహ్ ! నా జాతి వారికి ఉదయం పూట సమృద్ధి వొసగు." **(సహీహ్ ఇబ్నె మాజహ్:1832)**

**3 – దైవభీతి (తఖ్వా) :**

అన్ని వేళలా అల్లాహ్ కు భయపడుతూ ఉండాలి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ఎవడైతే అల్లాహ్ కు భయపడుతూ మసలుకుంటాడో, అతనికి అల్లాహ్ (ఈ సంక్షోభం నుండి) బయటపడే మార్గం కల్పిస్తాడు. అతను ఊహించనయినాలేని చోటు నుండి అతనికి ఉపాధిని సమకూరుస్తాడు." **(సూరా తలాఖ్:2,3)**

మరో చోట అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ఈ బస్తీలో నివసించే వాళ్ళే గనక విశ్వసించి, భయభక్తులతో మెలగి ఉన్నట్లయితే మేము వాళ్ళ కోసం భూమ్యాకాశాల శుభాల (ద్వారాలను) తెరచేవాళ్ళం. కాని వాళ్ళు ధిక్కారానికి పాల్పడ్డారు. అందువల్ల వారి (చెడు) సంపాదనకు కారణంగా మేము వాళ్ళను పట్టుకున్నాము." **(సూరా ఆరాఫ్:96)**

**4 – పాపాల నుండి దూరంగా ఉండాలి :**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "ప్రజలు చేజేతులా చేసుకున్న (పాప) కార్యాల మూలంగానే భూమిలోనూ, సముద్రంలోనూ, కల్లోలం వ్యాపించింది. వారు చేసుకున్న కొన్ని చేష్టల ప్రతిఫలం అల్లాహ్ వారికి చవి చూపించటానికి (ఇలా జరిగింది). బహుశా వారు (దీనివల్ల) దారికి తిరిగి రావచ్చేమోనని (కూడా ఈ విధంగా జరిగింది)." **(సూరా రూమ్:41)**

## 5 – అల్లాహ్ పై నమ్మకం :

ప్రపంచంలో ప్రతి విషయం – సృష్టించడం (తఖ్లీఖ్), అన్నపానీయాలు (రిజ్ఖ్), లాభం, నష్టం, వ్యాధి, మరణం మరియు జీవితం – అన్నీ అల్లాహ్ ఆదేశం పైనే జరుగుతాయి. అల్లాహ్ ఆదేశం : "అల్లాహ్ పై భారం మోపిన వానికి అల్లాహ్ యే చాలు. అల్లాహ్ తన కార్యాన్ని చేసి తీరుతాడు. అల్లాహ్ ప్రతి విషయానికీ ఒక లెక్కను నిర్ధారించాడు." **(సూరా తలాఖ్:3)**

ఉమర్ ఖత్తాబ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : "అల్లాహ్ పై విశ్వాసం చేసే విధంగా విశ్వాసం చేస్తే, పక్షులకు ఉపాధి కల్పించిన విధంగానే, అల్లాహ్ మీకూ ఉపాధి కల్పిస్తాడు. పక్షులు ఉదయం ఖాళీ కడుపుతో వెళ్ళి సాయంత్రం నిండిన కడుపుతో వస్తారు." **(సహీహ్ ఇబ్నె మాజహ్:3377)**

## 6 – అల్లాహ్ ఆరాధన కోసం సమయం తీయాలి :

అల్లాహ్ ఆరాధన ఆనందంగా, భక్తితో చేయాలి. అల్లాహ్ ఆరాధనను అన్ని పనులపై ప్రాముఖ్యత ఇవ్వాలి. దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఓ ఆదం పుత్రులారా! నా ఆరాధన కోసం సమయం కేటాయించండి (అంటే పూర్తి ధ్యానంతో, ఆరాధన చేయాలి). నేను నీ వినడాన్ని బలపరుస్తాను మరియు నీ అవసరాలను తీర్చుతాను. నీవు ఇలా చేయనిచో, నేను నిన్ను నిమగ్నం చేస్తాను మరియు నీ అవసరాలను తీర్చను." **(సహీహ్ ఇబ్నె మాజహ్:3331)**

## 7 – హజ్ మరియు ఉమ్రహ్ చేయడంలో తొందర పడాలి :

దైవప్రవక్త ﷺ ప్రవచనం : "హజ్ మరియు ఉమ్రహ్ చేయడంలో తొందరపడండి. ఎందుకంటే, నిప్పుగూడు ఇనుమును, బంగారాన్ని, వెండిని ఎలా శుద్ధం చేస్తుందో, హజ్ ఉమ్రహ్ కూడా పేదరికాన్ని, పాపాలను అలాగే శుద్ధపరుస్తాయి. హజ్ మబ్రూర్ (స్వీకరించబడిన హజ్) ప్రతిఫలం స్వర్గం తప్ప మరేది కాదు. **(సహీహ్ బుఖారీ:2352)**

## 8 – అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి :

మనిషి డబ్బును ప్రేమిస్తాడు, అదే డబ్బును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తే, అల్లాహ్ అతని సంపాదనలో సమృద్ధి వొసగుతాడు.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "(అల్లాహ్ మార్గంలో) మీరు ఏది ఖర్చు చేసినా ఆయన దానికి (సంపూర్ణ) ప్రతిఫలం ఇస్తాడు. ఆయన అందరికన్నా ఉత్తమ ఉపాధి ప్రదాత." **(సూరా సబా:39)**

దైవప్రవక్త ﷺ ప్రవచనం : అల్లాహ్ సెలవిస్తున్నాడు : ఓ ఆదం సంతానం ! నీవు ఖర్చు చేయి, నీపై ఖర్చు చేయబడుతుంది." **(ముస్లిం:993)**

## 9. ధార్మిక విద్య అభ్యసించే వారిపై ఖర్చు చేయండి :

అనస్ ఇబ్నె మాలిక్ రజిఅల్లాహుఅన్హు కథనం : దైవప్రవక్త ﷺ కాలంలో ఇద్దరు సోదరులు ఉండేవారు. ఒకడు (విద్య అభ్యసించడానికి) దైవప్రవక్త ﷺ వద్దకు వస్తాడు. రెండో వాడు సంపాదించడానికి కష్టపడతాడు. సంపాదన కోసం కష్టపడేవాడు తన తమ్ముని గురించి దైవప్రవక్త ﷺ ముందు ఫిర్యాదు చేస్తాడు. అప్పుడు ఆయన ﷺ ఇలా అన్నారు : బహుశా అతని వల్లే నీవు సంపాదించగలుగుతున్నావు." **(సహీహ్ తిర్మిజి:2345)**

## 10. దయ, ఆప్యాయత చూపాలి :

తల్లిదండ్రులు మరియు భార్య బంధువులతో ఉత్తమంగా మెలగాలి, వారితో ప్రేమగా ఉండాలి మరియు వారిని పట్టించుకోవాలి.

అనస్ బిన్ మాలిక్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : ఎవరైతే తన సంపాదనలో సమృద్ధి మరియు వయసులో వృద్ధి కోరుకుంటాడో, అతడు ఉత్తమ రీతిలో, ప్రేమానురాగాలతో మెలగాలి." **(బుఖారీ:2067, ముస్లిం:2557)**

## 11. బలహీనులు మరియు వృద్ధుల సహాయం చేయాలి మరియు గౌరవించాలి :

తన వద్ద ఉన్న బలహీనులపై తనకు పట్టు ఉందని సాద్ భావించేవారు. దీనిపై దైవప్రవక్త ﷺ ఇలా అన్నారు : నీకు సహాయం మరియు జీవనోపాధి, ఈ బలహీనుల వల్లే లభిస్తుంది. **(బుఖారీ:2896)**

అల్లాహ్ ఏ జాతిపై నైనా వారిలోని బలహీనుల వల్ల వారికి సహాయపడతాడు, వారి దుఆ (ప్రార్థన), వారి నమాజులు మరియు వారి సద్భావము వల్ల. **(సహీహ్ సునన్ నసాయి:2978)**

## 12. కృతజ్ఞత చూపాలి :

“మీరు గనక కృతజ్ఞులుగా మెలిగితే, నేను మీకు మరింత అధికంగా అనుగ్రహిస్తాను.” **(సూరా ఇబ్రాహీం:7)**

## 13. ఖుర్ఆన్ మరియు సున్నత్ (దైవప్రవక్త ﷺ ఆచరణలు)పై అమలు చేయాలి :

“వారు గనక తౌరాతుకూ, ఇంజీలుకూ, తమ ప్రభువు తరఫున తమ వద్దకు పంపబడిన దానికి కట్టుబడి ఉంటే, వారు తమపై నుంచీ, క్రింది నుంచీ పుష్కలంగా ఉపాధిని పొందుతూ, హాయిగా తినేవారు. వారిలో ఒక వర్గం మాత్రం మధ్యేమార్గం అవలంబిస్తుంది. కాని వారిలోని అత్యధికులు చేసే పనులు చాలా చెడ్డవి.” **(సూరా మాయిదా:66)**

## 14. తౌహీద్ (ఏకదైవారాధన) మరియు ఇత్తెబా (అనుసరణ) :

“మీలో ఎవరు విశ్వసించి, మంచి పనులు చేశారో వారికి అల్లాహ్, వారి పూర్వీకులకు భూమికి ప్రతినిధులుగా చేసినట్లు గానే వారికి కూడా తప్పకుండా ప్రాతినిధ్యం వొసగుతానని, తాను వారి కోసం సమ్మతించి ఆమోదించిన ధర్మాన్ని వారి కొరకు పటిష్ఠం చేసి, దానికి స్థిరత్వాన్ని

కల్పిస్తానని, వారికి ఉన్న భయాందోళనల శాంతిభద్రతల స్థితిని కల్పిస్తానని వాగ్దానం చేసి ఉన్నాడు. వారు నన్నే ఆరాధిస్తారు. నాకు సహవర్తులుగా ఎవరినీ కల్పించరు. ఇంత జరిగిన తరువాత కూడా ఎవరైనా విశ్వాస ఘాతుకానికి పాల్పడితే ముమ్మాటికీ వారు అవిధేయులవుతారు." **(సూరా నూర్:55)**

## 15. నమాజ్, జకాత్ చెల్లించాలి :

"(ఈ విశ్వాసులు ఎలాంటి వారంటే) మేము గనక వారికి భూమిపై అధికారాన్ని ప్రసాదిస్తే వారు ఖచ్చితంగా నమాజును నెలకొల్పుతారు. జకాతు (అనే విద్యుక్త దానధర్మాన్ని) చెల్లిస్తారు. మంచి పనులు చేయమని ఆజ్ఞాపిస్తారు. చెడు పనుల నుంచి ఆపుతారు. సమస్త వ్యవహారాల ఫలితం అల్లాహ్ ఆధీనంలోనే ఉంది." **(సూరా హజ్:41)**

- **ఇంటిలో బర్కత్ (సమృద్ధి) అవతరణ కోసం మనము ఏం చేయాలి?**
- **ఉత్తమ వ్యవహారంపై గల హదీసును దాని ఆధారంతో తెలియజేయండి?**

## 110. S. ఇంటి సమస్యల పరిష్కారం :

ఆయతుల్ సకీనహ్

ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ కథనం : ఇబ్నె తైమియహ్ రహిమహుల్లాహ్ పై ఏదైనా కష్టం వస్తే, ఆయన ఆయత్ సకీనహ్ చదివేవారు. (మదారిజుల్ సాకీన్:2/470)

"వారి ప్రవక్త వారికి మళ్ళీ ఈ విధంగా నచ్చజెప్పాడు : అతని రాజరికానికి సంబంధించిన బహిరంగ నిదర్శనం ఏమిటంటే (అతని ఏలుబడిలో) మీ వద్దకు ఆ (శుభసూచకాల) పెట్టె తిరిగి వస్తుంది. అందులో మీ ప్రభువు తరఫున మీకు గుండె నిబ్బరం ఉంది. మూసా, హారూన్ కుటుంబీకులు వదలి వెళ్ళిన అవశేషాలు కూడా అందులో ఉన్నాయి. దాన్ని దూతలు మోసుకువస్తారు. మీరే గనక విశ్వసించిన వారైతే ఇందులో మీ కొరకు స్పష్టమైన సూచన ఉంది." **(సూరా బఖరహ్:248)**

"తన తరఫున మీకు నిశ్చింతను ప్రసాదించేందుకు అల్లాహ్ మీపై నిద్ర మత్తును అవతరింపజేసిన సందర్భాన్ని కూడా ఓ సారి జ్ఞాపకం చేసుకోండి. మిమ్మల్ని శుభ్రపరచటానికి షైతాను ప్రేరణలను మీ నుండి పాలద్రోలటానికీ, మీకు గుండె దిటువును కలిగించడానికి, మీ కాళ్ళకు నిలకడను ప్రసాదించటానికి ఆయన (ఆ సందర్భంగా) మీపై ఆకాశం నుంచి వర్షం కురిపించాడు." **(సూరా అన్ఫాల్:11)**

"అ తరువాత అల్లాహ్ ప్రవక్తపై, విశ్వాసులపై తన తరఫు నుంచి స్థిమితాన్ని అవతరింపజేశాడు. మీకు కానరాని సేనలను పంపించాడు. సత్య తిరస్కారులను శిక్షించాడు.

సత్యాన్ని తిరస్కరించేవారిని లభించవలసిన ప్రతిఫలం ఇదే." **(సూరా తౌబా:26)**

మీరు గనక అతనికి (ప్రవక్తకు) తోడ్పడకపోతే (పోనివ్వండి), అవిశ్వాసులు దేశం నుంచి అతనిని వెళ్ళగొట్టినప్పుడు – అతను ఇద్దరిలో రెండవవాడు. వారిద్దరూ గుహలో ఉన్నప్పుడు, అతను తన సహచరునితో, "బాధపడకు. నిశ్చయంగా అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు" అని ఓదార్చినప్పుడు అల్లాహ్ యే వారికి తోడ్పడ్డాడు. (ఆ సమయంలో) అల్లాహ్ తన తరఫు నుంచి అతనిపై ప్రశాంతతను అవతరింపజేశాడు. మీకు కానరాని సైన్యాలతో అతన్ని ఆదుకున్నాడు. ఆయన అవిశ్వాసుల మాటను అట్టడుగు స్థితికి దిగజార్చాడు. అల్లాహ్ వాక్కు మాత్రమే సర్వోన్నతమైనది, సదా పైన ఉండేది. అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేకవంతుడు. **(సూరా తౌబా:40)**

విశ్వసించిన వారి హృదయాలు అల్లాహ్ స్మరణ ద్వారా తృప్తి చెందుతాయి. తెలుసుకోండి! అల్లాహ్ స్మరణ ద్వారానే హృదయాలు నేమ్మదిస్తాయి. **(సూరా రాద్:28)**

విశ్వాసుల హృదయాలలో నెమ్మదిని (ప్రశాంతతను, నిబ్బరాన్ని) వేసినవాడు ఆయనే. వారి విశ్వాసంతో పాటు మరింత విశ్వాసం పెంపొందడానికి, భూమ్యాకాశాలలోని సైనిక దళాలన్నీ అల్లాహ్ వే. అల్లాహ్ జ్ఞాన సంపన్నుడు, వివేకవంతుడు. **(సూరా ఫతహ్:4)**

(ఓ ప్రవక్తా!) విశ్వాసులు చెట్టు క్రింద నీతో (విధేయతా) ప్రమాణం చేస్తున్నప్పుడు అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారి హృదయాలలో ఉన్న దాన్ని ఆయన తెలుసుకున్నాడు. అందువల్ల వారిపై ప్రశాంత స్థితిని (స్థిమితాన్ని) అవతరింపజేశాడు. ఇంకా సమీపంలోనే లభించే విజయాన్ని కూడా అనుగ్రహించాడు. **(సూరా ఫతహ్:18)**

"సత్య తిరస్కారులు తమ హృదయాలలో అహంభావాన్ని, అందునా అజ్ఞాన కాలపు అహంభావాన్ని పెంచుకున్న ఆ (క్లిష్ట) తరుణంలో అల్లాహ్ తన ప్రవక్తపై, విశ్వాసులపై తన తరఫున ప్రశాంతస్థితిని అవతరింపజేశాడు. ఇంకా, అల్లాహ్ ముస్లింలను భక్తి (తఖ్వా) వాక్కుకు కట్టుబడి ఉండేలా చేశాడు. వారు దానికి తగినవారు, హక్కుదారులు కూడా. అల్లాహ్ ప్రతీదీ బాగా తెలిసినవాడు. **(సూరా ఫతహ్:26)**

## 111. ఆయతుష్ షిఫా

వారితో యుద్ధం చేయండి. అల్లాహ్ మీ చేతుల మీదుగా వారిని దండిస్తాడు. వారిని అవమానపరుస్తాడు. వారికి వ్యతిరేకంగా మీకు సాయం చేసి, విశ్వాసుల గుండెలను చల్లబరుస్తాడు. **(సూరా తౌబా:14)**

ప్రజలారా! మీ ప్రభువు తరఫు నుంచి మీ దగ్గరకు హితోపదేశం వచ్చింది. అది హృదయాలలో ఉన్న వ్యాధుల నుంచి స్వస్థత నొసగేది. నమ్మేవారి కోసం మార్గదర్శకం, కారుణ్యం. **(సూరా యూనుస్:57)**

అన్ని రకాల పండ్లను తిను, నీ ప్రభువు సులభతరం చేసిన మార్గాలలో విహరిస్తూ ఉండు. వాటి కడుపుల్లో నుంచి పానకం ఒకటి వెలువడుతుంది. దాని రంగులు వేర్వేరుగా ఉంటాయి. అందులో ప్రజలకు స్వస్థత ఉంది. ఆలోచించే వారి కోసం ఇందులో (గొప్ప) సూచన ఉంది. **(సూరా నహ్ల్:69)**

మేము అవతరింపజేసే ఈ ఖుర్ఆన్ విశ్వాసుల కొరకు అసాంతం స్వస్థత, కారుణ్య ప్రదాయినీ. అయితే దుర్మార్గులకు (దీని వల్ల) నష్టం కలగటం తప్ప మరే వృద్ధీ జరగదు. **(సూరా బనీ ఇస్రాయీల్:82)**

ఆయనే నన్ను తినిపిస్తున్నాడు, త్రాగిస్తున్నాడు. నేను జబ్బు పడినప్పుడు ఆయనే నన్ను నయం చేస్తున్నాడు. **(సూరా అష్ షూరా:79,80)**

## 112. ఒక ముస్లింపై మరో ముస్లిం హక్కులు

అబూ హురైరహ్ రజిఅల్లాహుఅన్హు కథనం, దైవప్రవక్త ﷺ ప్రవచనం : ఒక ముస్లింకు మరో ముస్లింపై ఆరు హక్కులు ఉన్నాయి. ఓ దైవప్రవక్తా! అవి ఏంటి? అని ప్రవక్త ﷺ ను అడగడం జరిగింది. దైవప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు : ఒక ముస్లింను మరో ముస్లిం కలిసినప్పుడు సలాం చేయాలి, విందు ఇస్తే స్వీకరించాలి, ఎవరైనా సలహా కోరితే మంచి సలహా ఇవ్వాలి, తుమ్మినతను 'అల్హందులిల్లాహ్' అంటే నీవు 'యర్హముకల్లాహ్' అనాలి, వ్యాధికి గురి అయితే అతన్ని పరామర్శించడానికి వెళ్ళాలి, మరణిస్తే అతని శవయాత్రలో పాలుపంచుకోవాలి.

## 113. సలాం

ఎవరినైనా కలిసినప్పుడు సలాం చేయాలి.

అయితే మీరు ఇండ్లలో ప్రవేశించేటప్పుడు మాత్రం మీ స్వయానికి సలాం చేసుకోండి. ఇది అల్లాహ్ తరఫు నుంచి అవతరించిన, మేలు కొరకు చేయబడే ప్రార్థన, శుభకరమైనది, పవిత్రమైనది. **(సూరా నూర్:61)**

సలాం ను సర్వ సాధారణం చేయండి, ఇది ఇస్లాం అమలుల్లో చాలా ఉన్నతమైనది.

సలాం ను సర్వ సాధారణం చేస్తే స్వర్గం యొక్క శుభవార్త ఉంది.

దీని గురించిన కొన్ని నియమాలు :

1. చిన్నవారు పెద్దవారికి సలాం చేయాలి.

2. చిన్న సమూహం పెద్ద సమూహానికి సలాం చేయాలి.

3. వాహనంపై ఉన్నవాడు క్రింద ఉన్న వానికి సలాం చేయాలి.

4. నడిచేవాడు కూర్చున్నవాడికి సలాం చేయాలి.

5. ఇంట్లో ప్రవేశించేవాడు ఇంటివారిని సలాం చేయాలి.

6. దైవప్రవక్త ﷺ రాత్రిపూట ఇంట్లో ప్రవేశించేటప్పుడు, నిద్రపోయిన వారి నిద్ర భంగం కాకుండా మరియు మేల్కొని ఉన్నవారికి వినిపించేలా సలాం చేసేవారు.

7. ఒకవేళ దూరంగా ఉంటే, సలాం చేస్తూ, సైగ కూడా చేయాలి.

8. సలాం లో త్వరపడేవారు అల్లాహ్ కు దగ్గరగా ఉంటారు.

9. చిన్న పిల్లలకు సలాం చేయాలి.

10. పురుషుడు తన భార్యకు లేదా మహ్రం స్త్రీకి మరియు ఎలాంటి ఉపద్రవం లేనిచో, మహ్రం కాని స్త్రీకి కూడా సలాం చేయవచ్చు. ఇదే షరతుతో స్త్రీ కూడా పురుషునికి సలాం చేయవచ్చు.

11. అవిశ్వాసికి సలాం చేయడంలో త్వరపడకూడదు. వారు సలాం చేస్తే, 'వ అలైకుమ్ సలాం' అని జవాబు ఇవ్వాలి. మనము సలాం చేస్తే ఇలా అనాలి, 'అస్సలాము అలా మన్ ____

సలాం పదాలు : అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహు

సలాం జవాబు పదాలు : వ అలైకుమ్ సలాం వ రహ్మతుల్లాహి వ బరకాతుహు.

వ బరకాత్ తరువాత వ మఘ్ఫిరహ్ కూడా అనవచ్చు. **(సహీహుల్ జామె:1449)**

సలాం జవాబు ఇవ్వడం వాజిబ్ (తప్పనిసరి) మరియు ఒక ముస్లింకు మరో ముస్లిం పై గల హక్కు.

## 114. ముసాఫా (చేయి కలపడం)

ఇద్దరు కలిసినప్పుడు చేయి కలపడాన్ని ముసాఫా అంటారు. ఇస్లామీ చట్టం (షరీయత్) లో దీనికి చాలా ప్రాధాన్యత ఉంది. దైవప్రవక్త ﷺ ప్రవచనం : "ఇద్దరు ముస్లింలు కలిసినప్పుడు, చేయి కలిపితే, వారు విడిపోయే ముందు వారికి ముక్తి, మోక్షం లభిస్తుంది." **(సునన్ అబూ దావూద్:5212)**

రెండు చేతులతో చేయి కలపడం (ముసాఫా చేయడం) సరికాదు.

అపరిచిత స్త్రీతో చేయి కలపడం హరాం. ఇలాగే అపరిచిత పురుషునితో చేయి కలపడం కూడా హరాం.

చేయి కలిపేటప్పుడు "యఘ్ఫిరుల్లాహ్ లన వలకుం" అనడం సహీహ్ హదీసు ద్వారా నిరూపితం అయినది.

## 115. ముఆ'నకహ్ (కౌగిలించుకోవడం, ఆలింగనం)

ఇది సున్నత్ ద్వారా నిరూపితమైనది.

ఇది సంతోషానికి సూచన. ఈద్ (పండుగ) సమయంలో, ప్రయాణం నుండి తిరిగి వచ్చిన తరువాత లేదా చాలా రోజుల తరువాత కలిసినప్పుడు ఆలింగనం చేసుకుంటారు.

ఈద్ రోజున ఆలింగనం చేసుకోవడాన్ని బిదత్ అనడం షరియత్ కు విరుద్ధం. ఎందుకంటే ఇది ఆరాధనగా భావించి చేయరు, అలవాటుగా సంతోషంతో చేస్తారు. **(ఫతావా ఇబ్న్ ఉసైమిన్ రహిమహుల్లాహ్)**

మరో అభిప్రాయం ప్రకారం, చాలా రోజుల తరువాత కలిస్తే లేదా ప్రయాణం నుండి తిరిగి వచ్చిన సందర్భంలో మాత్రమే ఆలింగనం చేయడం పుణ్యం. రోజూ కలిసే వారు ఆలింగనం చేసుకోకూడదు, కావున ఈద్ రోజు ఆలింగనం చేయడం ఈ హదీసుకు విరుద్ధం.

మరో అభిప్రాయం ప్రకారం, ఆలింగనానికి త్వరపడటం సరి కాదు.

## అర్బయీనె ఉస్రియహ్

1. పరస్పరం సలాం చేసుఇకోవాలి. **(ముస్లిం:54)**

2. బంధువులతో కలవడానికి వెళ్ళాలి. **(ముస్లిం:2567)**

3. వారితో కలిసి కూర్చునే అలవాటు చేసుకోవాలి. **(లుఖ్మాన్:15)**

4. వారితో మాట్లాడాలి. **(ముస్లిం:2560)**

5. వీరితో ప్రేమానురాగాలతో మెలగాలి. **(సునన్ తిర్మిజి:1924)**

6. పరస్పరం బహుమతులు ఇస్తూ ఉండాలి. **(సహీహుల్ జామె:3004)**

7. వారు విందుకు పిలిస్తే వెళ్ళాలి. **(ముస్లిం:2162)**

8. వారు అతిథులుగా వస్తే వారికి అతిథి మర్యాదలు చేయాలి. **(తిర్మిజి:2485)**

9. వారి గురించి ప్రార్థించాలి (దుఆ చేయాలి). **(ముస్లిం:2733)**

10. పెద్దవారిని గౌరవించాలి. **(సునన్ అబూ దావూద్:4943)**

11. చిన్న వారిపై దయ చూపాలి. **(సునన్ అబూ దావూద్:4943)**

12. వీరి సుఖం మరియు దుఃఖంలో పాలుపంచుకోవాలి. **(సహీహ్ బుఖారీ:6951)**

13. ఏదైనా విషయంలో వారికి సహాయం అవసరమైతే, వారికి సహాయపడాలి. **(సహీహ్ బుఖారీ:6951)**

14. ఒకరికొకరు శ్రేయోభిలాషి కావాలి. **(సహీహ్ ముస్లిం:55)**

15. వారు సలహా అడిగితె మంచి సలహా ఇవ్వాలి. **(సహీహ్ ముస్లిం:2162)**

16. పరస్పరం సంప్రదించుకోవాలి. **(ఆలె ఇమ్రాన్:159)**

17. చాడీలు చెప్పకూడదు. **(అల్ హుజురాత్:12)**

18. పరస్పరం నిందించుకోకూడదు. **(అల్ హుమజహ్:1)**

19. ఒకరి వెనుక వారి గురించి తప్పుగా మాట్లాడకూడదు. **(అల్ హుమజహ్:1)**

20. చాడీలకు దూరంగా ఉండాలి. **(సహీహ్ ముస్లిం:105)**

21. సగం పేరుతో పిలవకూడదు. **(అల్ హుజురాత్:11)**

22. లోపాలు వెతకకూడదు. **(సునన్ అబూ దావూద్:4875)**

23. పరస్పరం కష్టాలను దూరం చేసే ప్రయత్నం చేయాలి. **(సునన్ అబూ దావూద్:4946)**

24. ఒకరిపై ఒకరు దయ చూపాలి. **(సునన్ తిర్మిజి:1924)**

25. ఇతరులకు కష్ట పెట్టి సంతోషపడరాదు. **(సూరా ముతఫ్ఫిఫీన్ బోధన)**

26. అనైతిక పోలిక చేయకూడదు, ఇతరులతో పోల్చి చిన్నచూపు చూడకూడదు. **(సహీహ్ ముస్లిం:2963)**

27. పుణ్య కార్యాల్లో ముందు ఉండడం మంచిది. కాని దీని కారణంగా అహంకారం చూపడం సరికాదు. **(ముతఫ్ఫిఫీన్:26)**

28. దురాశ, పేరాశ నుండి దూరంగా ఉండాలి. **(అత్ తకాసుర్:1)**

29. త్యాగం మరియు బలిదానం యొక్క భావన ఉండాలి. **(అల్ హషర్:9)**

30. స్వయం కన్నా ఎదుటి వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. **(అల్ హషర్:9)**

31. హాస్యం లో కూడా ఎవరినీ కష్టపెట్టకూడదు. **(అల్ హుజురాత్:11)**

32. ఇతరులకు లాభం చేకూర్చే వారిగా ఉండాలి. **(సహీహ్ ఉల్ జామె:3289)**

33. ఎదుటివారికి మర్యాద ఇచ్చి మాట్లాడాలి, మాట్లాడేటప్పుడు కఠినంగా వ్యవహరించకూడదు. **(ఆలె ఇమ్రాన్:159)**

34. ఒకరి వెనుక వారి గురించి మంచిగా మాట్లాడాలి. **(తిర్మిజి:2737)**

35. కోపాన్ని అదుపులో ఉంచుకోవాలి. **(సహీహ్ బుఖారీ:6116)**

36. ప్రతీకారం భావనను విడిచిపెట్టాలి. **(సహీహ్ బుఖారీ:6853)**

37. ఎవరినీ తక్కువగా అంచనా వేయకూడదు. **(సహీహ్ ముస్లిం:91)**

38. అల్లాహ్ తరువాత ఇతరులకు కూడా ధన్యవాదాలు తెలపాలి. **(సునన్ అబూ దావూద్:4811)**

39. వ్యాధికి గురైతే పరామర్శించడానికి వెళ్ళాలి. **(తిర్మిజి:969)**

40. ఎవరైనా మరణిస్తే వారి శవ యాత్రలో పాల్గొనాలి. **(ముస్లిం:2162)**

- **ఉత్తమ వ్యవహారం పై దైవప్రవక్త ﷺ గారి బోధనలు :**

- ఉత్తమంగా వ్యవహరించని వాడు స్వర్గంలో ప్రవేశించలేడు. **(సహీహ్ బుఖారీ:5984)**
- ఉత్తమ వ్యవహార శైలికి అవసరమైన గుణాలను నేర్చుకోండి. ఎందుకంటే, దీని వల్ల పరివారంలో ప్రేమ పెరుగుతుంది, సంపాదనలో వృద్ధి అవుతుంది, వయసు పెంచే సాధనం అవుతుంది. **(సహీహుల్ జామె:1051)**
- మీ బంధువు ఎవరైనా మీతో బంధం తెంచుకుంటే, నీవు అతనితో బంధం జోడించే ప్రయత్నం చేయాలి, ఇదే అసలు సిసలైన ఉత్తమ వ్యవహారం. నీతో బంధం తెంచుకున్న వానితో నీవు కూడా బంధం తెంచుకోవడం సరి కాదు. **(సహీహ్ బుఖారీ:5991)**
- ఎవరైతే ఇతరులపై దయ చూపడో, అల్లాహ్ కూడా అతనిపై దయ చూపడు. **(సహీహ్ బుఖారీ:7376, సహీహ్ ముస్లిం:2319)**

నోట్ : ఇబ్నె ఖయ్యిం రహిమహుల్లాహ్ కథనం : సంబంధాల్లో సమస్య సృష్టించే రోగాలు (విషయాలు) నాలుగు ఉన్నాయి : అహంభావం, అసూయ, చాడీలు మరియు వ్యామోహము. ఈ రోగాలు అన్ని రకాల కీడులకు మూలము. వీటితో ఎంత దూరంగా ఉంటే, జీవితం అంత ఆనందంగా ఉంటుంది.

మీరు కూర్చున్న చోటు నుండి లేచి వెళ్ళాక కూడా మీ సువాసన అక్కడ ఉండాలి, పూళ్ళను తీశాక కూడా దాని సువాసన మిగిలి ఉంటుంది. చెడు మనిషి ఉదాహరణ ఎలాంటిదంటే, చెత్త లేపాక కూడా దాని దుర్వాసన వస్తూ ఉంటుంది. మీరు కూడా సువాసన వెదజల్లే వారిగా మెలగండి, దుర్వాసన వెదజల్లే వారిగా కాదు.

## ఇస్లామీ పెళ్లి విధానం

స్థోమత ఉన్న ప్రతి ఒక్కరు పెళ్లి చేసుకోవాలని ఆజ్ఞాపించబడింది. పెళ్లిని సున్నత్ విధానంగా చేయడం కూడా ఆవశ్యకం. పెళ్లి అయ్యాక భార్యాభర్తలు ఒకరి హక్కులు మరొకరు నెరవేర్చాలి.

## పెళ్లి ప్రాధాన్యత మరియు విశేషాలు :

- పెళ్లి చేసుకున్నవాడు తన ఈమాన్ (విశ్వాసం) ను పూర్తి చేస్తాడు. అతడు మిగిలిన సగ ఈమాన్ గురించి అల్లాహ్ కు భయపడుతూ ఉండాలి. **(సహీహహుల్ జామె:6148)**
- పెళ్లి చేసుకోవడం నా సున్నత్, నా సున్నత్ పై అమలు చేయనివాడికి నాతో ఎలాంటి సంబంధం లేదు. **(సహీహుల్ జామె:6807)**

**పెళ్లి వివేచనాలు :**

1. ఇస్లామీ పెళ్ళిలో మానవతా దృక్పథం కనిపిస్తుంది.

2. బాధ్యతల జ్ఞానము.

3. సమాజం పెద్ద పెద్ద వ్యాధుల నుండి రక్షించబడుతుంది.

4. పరిశుద్ధత.

5. మనోవాంఛలకు దూరం.

6. వంశాల రక్షణ.

7. మానవత్వం సంరక్షణ.

8. ముస్లిముల సంఖ్యలో వృద్ధి.

9. భర్తపై ఖర్చు బాధ్యత.

10. భార్యాభర్తల మధ్య ప్రేమానురాగాలు.

**పెళ్లిను ప్రోత్సహించాలి :**

1. పెళ్లి ద్వారా పేదరికం అంతమవుతుంది. **(నూర్:33)**

2. పెళ్లి వల్ల శాంతి లభిస్తుంది. **(రూమ్:22)**

3. పెళ్లి పూర్వపు ప్రవక్తల సున్నత్. **(రాద్:38)**

4. పెళ్లి దైవప్రవక్త ﷺ సున్నత్. **(సహీహుల్ జామె:6807)**

5. ఎలాంటి ధార్మిక అడ్డంకులు లేకుండా పెళ్లి చేసుకోని వారితో తనకు సంబంధం లేదని ప్రకటించిన దైవప్రవక్త ﷺ. **(బుఖారీ:5063)**

6. పెళ్లి వల్ల ఈమాన్ (విశ్వాసం) సగ భాగం పూర్తవుతుంది. **(సహీహుల్ జామె:430)**

7. పవిత్ర ఉద్దేశంతో పెళ్లి చేసుకున్న వానికి అల్లాహ్ సహాయం లభిస్తుంది. **(తిర్మిజి:1655)**

8. పెళ్లి ప్రేమానురాగాలను పెంచే ఉత్తమ సాధనం. **(ఇబ్నె మాజహ్:1847)**

9. ఉత్తమ భార్య దొరకడం ప్రపంచంలోని పెద్ద విషయాల్లో ఒకటి. **(ముస్లిం:1467)**

10. ఉత్తమ భార్య లభించడం మనిషి అదృష్టం. **(సహీహుల్ తర్గీబ్:1914)**

## పెళ్లి మూలస్థంభాలు :

1. వధూవరులు హాజరు అనివార్యం, పెళ్లిని రద్దు చేసే అన్ని రకాల విషయాలకు దూరం.

2. మీరు స్వీకరించారా? అంటే - హుసూలె ఇజాబ్,

మరియు వధువు తరఫు పెద్ద మనిషి, తన నోటి ద్వారా, ఈ బాలికను నీకు ఇచ్చి వివాహం చేస్తున్నాను అని పలకడం.

3. అవును నేను స్వీకరించాను అని సమ్మతించాలి. అంటే – హుసూలె ఖుబూల్ మరియు వరుడు లేక అతని తరఫు పెద్ద మనిషి ఇలా అనాలి – నేను ఈ పెళ్లిని స్వీకరించాను. **(అల్ ములఖస్ అల్ ఫిఖ్ – సాలెహ్ ఫౌజాన్)**

**పెళ్లి షరతులు :**

1. వలీ (వధువు పెద్ద) అంగీకారం. **(అబూ దావూద్:2085)**

2. ఇద్దరు న్యాయపరమైన సాక్షులు ఉండాలి. **(సహీహుల్ జామె:7557)**

**పెళ్లిలో అనివార్యపు కార్యాలు :**

- మహర్ (వధు కట్నం). **(నిసా:4)**
- వలీమా (విందు భోజనం). **(సహీహ్ బుఖారీ:5155)**

**పెళ్లిలోని అడుగులు (step by step) :**

1. ధార్మిక వరుడు మరియు వధువును ఎంచుకోవడం.

2. సంబంధం కుదిరే ముందు ఒక సారి చూసుకోవాలి.

3. మహర్ (వధుకట్నం) అప్పటికప్పుడే ఇవ్వడానికి ప్రయత్నించాలి. మహర్ తన స్థోమత కు మించి ఉండకూడదు.

4. పెళ్లి గురించి ప్రకటించాలి.

5. వలీ (పెళ్లి పెద్ద) మరియు ఇద్దరు సాక్షుల సమక్షంలో పెళ్లి అయిపోతుంది.

6. ఈజాబ్ వ ఖుబూల్ (అంగీకారం) తర్వాత ఇస్లామీ చట్ట ప్రకారం (షరియత్ ప్రకారం) ఖుత్బా ఎ నికాహ్ (పెళ్లి ప్రసంగం) ఇవ్వాలి.

7. వలీమా విందు స్థోమతకు తగ్గట్టుగా చేయాలి. అనవసర ఖర్చు చేయకూడదు.

8. వలీమా విందు భోజనం మాత్రమే చట్ట ప్రకారమైనది, పెళ్లి భోజనం ధర్మంలో కొత్త పోకడ (బిదత్).

9. అసత్యానికి దూరంగా ఉండాలి, ఎట్టి పరిస్థితుల్లో దైవభీతిని వదలకూడదు. **(అహ్జాబ్:70)**

**భర్త హక్కులు :**

1. సంసారిక హక్కును నెరవేర్చాలి. **(తిర్మిజి:1160)**

2. భర్త ఇంటి పెద్ద అని స్వీకరించాలి. **(నిసా:34, తిర్మిజి:1159)**

3. భర్తకు విధేయత చూపాలి (ఇస్లామీ చట్ట ప్రకారం). **(ఇబ్నె హిబ్బాన్:4163)**

4. భర్తకు సేవ చేయడం (ఇస్లామీ చట్ట ప్రకారం). **(తిర్మిజి:1163)**

5. భర్త లేనప్పుడు అతని గౌరవం మరియు అతని సంపాదనను రక్షించాలి. **(హాకిం:2682)**

6. భర్త అనుమతి లేకుండా అతని సంపాదనను ఖర్చు చేయరాదు. **(తిర్మిజి:670)**

7. తన సంపాదనను ఖర్చు పెట్టేటప్పుడు కూడా భర్త అనుమతి తీసుకోవడం మంచిది, దీని వల్ల ఇంటి వాతావరణం మంచిగా ఉంటుంది. **(అబూ దావూద్:3547)**

8. భర్తకు నచ్చని వారిని ఇంటి లోపల రానివ్వకూడదు. **(బుఖారీ:304)**

10. భర్త అనుమతి లేకుండా నఫిల్ (ఐచ్చిక) ఉపవాసాలు ఉండకూడదు. **(బుఖారీ:5195)**

11. ఇంటి నుండి బయటకు వెళ్ళే ముందు భర్తకు తెలియజేయాలి. **(అల్ అహ్జాబ్:33)**

12. భర్త ఇల్లు మారితే, అతనితో పాటు భార్య కూడా వెళ్ళాలి. **(తలాఖ్:6)**

13. ఒకేసారి నలుగురు భార్యలను ఉంచుకునే హక్కు భర్తకు ఉంది. **(నిసా:3)**

14. భార్య శిక్షణ కోసం (ఆమె ఏదైనా పెద్ద తప్పు చేస్తే) ముందుగా ఆమెకు నచ్చజెప్పాలి, వినకపోతే ఆమె పడక

వేరు చేయాలి మరియు ఈ విధానం కూడా పనిచేయకపోతే, ఆమెకు చిన్నగా కొట్టే హక్కు ఉంది (కొట్టే హక్కు పెద్ద తప్పు లేదా పెద్ద అవిధేయతకు పాల్పడితేనే లభిస్తుంది). **(నిసా:34, తిర్మిజి:1163)**

**నోట్ :** గాయం కాకుండా, దెబ్బ చిన్నదిగా ఉండాలి. ఇది కాస్త కష్టమైన పని, కాని పూర్తి జాగ్రత్త వహించాలి.

15. విడాకుల హక్కు (అత్యాచారం జరిగే పరిస్థితుల్లో ఇస్లామీ పరిష్కారం). **(తలాఖ్:1)**

16. వీలునామా లో హక్కు. **(నిసా:12)**

**భార్య హక్కులు :**

1. సంసారిక హక్కు నెరవేర్చడం. **(బుఖారీ:1975)**

2. బహిష్టు కాలంలో సంభోగం చేయరాదు. **(బఖరహ్:222)**

3. రమజాన్ నెలలో కూడా సంభోగానికి దూరంగా ఉండాలి. **(బుఖారీ:1937)**

4. వెనుక భాగంలో సంభోగం చేయరాదు. **(అబూ దావూద్:1894)**

5. మహర్ (వధు కట్నం) చెల్లించాలి. **(నిసా:4)**

6. నివసించడానికి ఇల్లు సమకూర్చాలి. **(తలాఖ్:6)**

7. ఆహారాన్ని సమకూర్చాలి. **(తలాఖ్:7)**

8. ఉత్తమంగా మెలగాలి. **(నిసా:19)**

9. భార్య గౌరవాన్ని, మానాన్ని కాపాడాలి. **(సహీహుల్ జామె:3314)**

10. భార్యకు ఇస్లామీ శిక్షణ ఇప్పించాలి. **(తహ్రీం:6)**

11. ఒకటి కంటే ఎక్కువ భార్యలు ఉంటే వారి మధ్య న్యాయం చేయాలి. **(నిసా:3)**

12. కోపంలో (అసంతోశంలో) ఉన్నప్పుడు భార్యను కేవలం ఇంట్లో వదలిపెట్టాలి. **(ఇబ్నె మాజహ్:1850)**

13. ఖులా హక్కు (అత్యాచారం అయినప్పుడు భర్తతో భార్య విడిపోయే హక్కు). **(బుఖారీ:5273)**

14. వీలునామాలో హక్కు. **(నిసా:12)**

**పెళ్లి (మొదటి) రాత్రి ఆచారాలు :**

1. భార్యకు ఏదైనా బహుమతి ఇవ్వాలి. **(ఇర్వా అల్ ఘలీల్:1601)**

2. భార్యను సంతోషపెట్టడానికి ఏదైనా తినిపించాలి,

త్రాగించాలి (ముఖ్యంగా పాలు). **(అహ్మద్:27591)**

3. భార్య తలపై చేయి పెట్టి బర్కత్ (సమృద్ధి) కోసం దుఆ చేయాలి. **(అబూ దావూద్:2160)**

4. ఇద్దరు కలిసి సామూహికంగా నమాజు చేయాలి (భార్య వెనుక మరియు భర్త ముందు ఉండాలి). **(షైబహ్:17156)**

5. సంభోగం చేసేటప్పుడు దుఆ చదవాలి. **(బుఖారీ:141)**

6. రెండోసారి సంభోగం చేసే ముందు వజూ చేయాలి.

7. సంభోగం తరువాత స్నానం (ఘుస్ల్) చేసి లేదా వజూ చేసి పడుకోవాలి. **(ఆదాబ్ అల్ జిఫాఫ్ ఉల్ అల్బానీ)**

## వధు వరులకు కొన్ని సూచనలు :

1. భార్యతో ఉత్తమంగా వ్యవహరించాలి.
2. భార్యను గౌరవించాలి, ఆదరించాలి.
3. భార్య బంధువులతో కూడా ఉత్తమంగా మెలగాలి.
4. భార్యకు విశ్రాంతి కలిగించాలి.
5. భార్య, భర్త సేవ మరియు హక్కుల బాధ్యతను కూడా నెరవేర్చాలి.
6. అనవసర సందేహాలకు దూరంగా ఉండాలి.
7. భార్య గౌరవం భర్తతో ఉంది.
8. కోపంలో ఉన్నప్పుడు నోరు తెరవరాదు.
9. శుభ్రత, అందం, తయారవడం, సువాసన వాడడం – వీటిపై శ్రద్ధ వహించాలి.
10. ఇంట్లో ఇత్తర్ (సువాసన) వాడాలి.
11. పరిశుభ్రతలో వీటి ప్రాధాన్యత చాలా ఉంది. హదీసు పుస్తకాల్లో దీని గురించి వివరించబడింది – ఖత్నా (సున్నతి), నాభి క్రింద వెంట్రుకలు తీయడం, మీసాలు

కత్తిరించడం, గోళ్ళు కత్తిరించడం, చంక వెంట్రుకలు తీయడం.

## కొన్ని ప్రముఖ విషయాలు :

1. భార్యాభర్తల మధ్య సంధి చేయడానికి అసత్యం పలికే అనుమతి ఉంది. కాని దీన్ని అలవాటు చేసుకోరాదు. కేవలం అవసరం ఉన్నప్పుడే అసత్యం పలకాలి (వ్యాధిలో ఔషధాన్ని వాడినట్టుగా వాడాలి, ఆహారంలా కాదు). **(ముస్లిం:1605)**

2. భార్యా భర్తల పై ఖర్చు చేయడం ఉత్తమం.

**(ముస్లిం:995)**

3. ఇతరుల పెళ్లి సంబంధంపై మన సంబంధం పంపడం హరాం (అధర్మం). **(బుఖారీ:5142)**

4. వధూవరులకు ఈ పదాలతో దుఆ ఇవ్వాలి.
______________________________**(అబూ దావూద్:2130)**

5. మంచి స్థితిలో మంచిని పొందండి, చెడు స్థితిలో కీడు నుండి సురక్షితంగా ఉండండి మరియు మంచిపై ఇద్దరూ నిలకడగా ఉండాలి.

6. పెళ్ళిలో ఆలస్యం చేయడం మంచిది కాదు.

7. వీలైనంత తక్కువ ఖర్చులో పెళ్లి చేయడం ఉత్తమం.

8. నేడు పెళ్ళిళ్ళు లక్షల్లో అవుతున్నాయి, కాని వాస్తవానికి కొద్దిపాటి మహర్ మరియు సంక్షేపంగా వలీమా విందు చేస్తే, చాలా చిన్న మొత్తంలో అయిపోతుంది.

9. వధూవరులు తమ మామగారి పరివారం తో ఉత్తమంగా వ్యవహరించాలి. దీని వల్ల వయసులో మరియు సంపాదనలో సమృద్ధి అవుతుంది మరియు అల్లాహ్ దయకు అర్హులు అవుతారు.

10. పురుషుడు స్త్రీ హాని నుండి సురక్షితంగా ఉండడానికి (ఇస్లామీ హద్దులో ఉండి) తన సంరక్షణ ఎలా చేసుకుంటాడో, స్త్రీ కూడా పురుషుని హాని నుండి సురక్షితంగా ఉండడానికి ఇస్లాం పరిష్కారం చూపిస్తుంది. అది ఏమిటంటే స్త్రీ తన మాటను పెద్దల ముందు లేదా ఖాజీ ముందు ఉంచవచ్చు.

11. దైవప్రవక్త ﷺ తన జీవితంలో ఎన్నడూ ఏ భార్యనూ కొట్టలేదు. "అద్ దిఫా అఫ్ షదీద్" పదం హదీసులో ఉంది, దీని అర్థం గట్టిగ కొట్టడం, హాని కలిగించడం కాదు. దైవప్రవక్త ﷺ ఎన్నడూ తిట్టలేదు.

12. శిక్షణ ఇవ్వడానికి పది రకాలు తెలుపబడ్డాయి. కాని ప్రజలు దీన్ని వదలిపెట్టి తిడతారు లేదా హాని కలిగేలా కొడతారు మరియు ఖుర్ఆన్ లో ఆజ్ఞాపించబడింది అంటారు, కాని దీని భావార్థం సరి కాదు.

## ఖుత్బే నికాహ్ (పెళ్లి ధర్మోపదేశము)

ఖుత్బా ఎ నికాహ్ కేవలం వధూవరులకు సంబోధించడం కాదు, అక్కడ ఉన్న వారందరికీ సంబోధించి చేసే ధర్మోపదేశం. ఇది ఒక ఆరాధన లాంటిది.

ఖుత్బా ఎ నికాహ్ జీవితం అంతా పాటించాల్సిన ఉపదేశం. రెండు కొత్త పరివారాలను కలిపే పునాది.

## ఖుత్బా ఎ నికాహ్ లో పఠించే ఆయాతులు మరియు వాటి భావార్థం :

“ఓ విశ్వాసులారా! అల్లాహ్ కు ఎంతగా భయపడాలో అంతగా భయపడండి. ముస్లిములుగా తప్ప మరణించకండి.” **(ఆలె ఇమ్రాన్:102)**

“మానవులారా! మిమ్మల్ని ఒకే ప్రాణి నుంచి పుట్టించి, దాన్నుంచే దాని జతను కూడా సృష్టించి, ఆ ఇద్దరి ద్వారా ఎంతో మంది పురుషులను, స్త్రీలను వ్యాపింపజేసిన మీ ప్రభువుకు భయపడండి. ఎవరి పేరుతో మీరు పరస్పరం మీకు కావలసిన వాటిని అడుగుతారో ఆ అల్లాహ్ కు భయపడండి. బంధుత్వ సంబంధాల తెగత్రేంపులకు దూరంగా ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ మీపై నిఘా వేసి ఉంచాడు.” **(నిసా:1)**

“ఓ విశ్వాసులారా! అల్లాహ్ కు భయపడండి. మాట్లాడితే సూటిగా మాట్లాడండి (సత్యమే పలకండి). తద్వారా అల్లాహ్ మీ ఆచరణలను చక్కదిద్దుతాడు. మీ పాపాలను

మన్నిస్తాడు. ఎవరైతే అల్లాహ్ కు, ఆయన ప్రవక్తకు విధేయత కనబరచాడో అతను గొప్ప విజయం సాధించాడు." **(అహ్జాబ్:70,71)**

1. ఖుత్బా ఎ నికాహ్ లోని మూడు ఆయాతుల్లో నాలుగు సార్లు తఖ్వా (దైవభీతి) గురించి తాకీదు చేయబడింది. ఇలాంటి శుభ సమయంలో కూడా తఖ్వా గురించి తాకీదు చేయడానికి కారణం, అత్యంత సంతోషంలో కూడా మనిషి మనసు, బుద్ధి, శరీరం మరియు ప్రాణం అల్లాహ్ కు విధేయత చూపుతూ ఉండాలి.

షైతాన్ మరియు అతని అనుచరుల ఆగడాలకు లోబడకూడదు. ఇంకా రాబోయే జీవితంలో పురుషుడు స్త్రీ హక్కుల గురించి మరియు స్త్రీ పురుషుని హక్కుల గురించి అల్లాహ్ కు భయపడ్తూ జీవితం గడపాలి.

2. ఈమాన్ (విశ్వాసం) మరియు తఖ్వా (దైవభీతి) తో

పెళ్ళికి చాలా దగ్గర సంబంధం ఉంది. (ఇత్తఖుల్లాహ్)

3. తౌహీద్, రిసాలత్ మరియు ఆఖిరత్ పునాదులపై శిక్షణ ఇవ్వడం, తఖ్వా ఉద్దేశం.

4. "వలా తమూతున్న ఇల్లా వ అంతుం ముస్లిమూన్" (మరణం వస్తే అల్లాహ్ ప్రసన్నత స్థితిలో రావాలి, అల్లాహ్ అప్రసన్నత స్థితిలో రాకూడదు, ఇస్లాం మరియు విధేయత స్థితిలో రావాలి).

5. సూరా నిసా మొదటి ఆయతులో "రబ్" లక్షణాలు గుర్తు చేయబడ్డాయి. దుఃఖంలో మరియు కలతలో ఉన్న

యువకులు పెళ్లి చేసుకోరు. అల్లాహ్ యే తినిపించేవాడు మరియు త్రాగించేవాడు అని వారు గుర్తుంచుకోవాలి.

6. జీవితపు సమస్యలు మరియు కష్టాల్లో అల్లాహ్ సహాయం కోరాలని బోధించబడింది. ఎందుకంటే అల్లాహ్ పోషించేవాడు (రబ్బుకుముల్లజీ _____)

7. "మన్ నఫ్సిన్ వాహిదహ్" మీరు మీ రంగు, జాతి లేదా భాషపై గర్వ పడరాదు. అందరి తల్లిదండ్రులు ఒకరే. అహంకారం, పొగరు మరియు జాత్యఅహంకారం వల్లే నేటి సమాజంలో యుద్ధాలు జరుగుతున్నాయి మరియు ఉగ్రవాదం పెరుగుతుంది. ఇస్లాం బోధనల వల్ల ఈ విషపు వృక్షాన్ని వేళ్ళతో పెకిలివేయబడింది.

8. సంబంధాలు అల్లాహ్ అనుగ్రహాలు, వాటిని జోడించి ఉంచండి. (_____________)

9. "__________________" ఏ అల్లాహ్ పేరుపై ఉపయోగిస్తున్నావో, ఆ అల్లాహ్ పేరును ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలి. ఎలాంటి బంధువులపైననూ అత్యాచారం చేయకూడదు. అల్లాహ్ ఎల్లప్పుడూ చూస్తున్నాడు, ప్రళయ దినాన జవాబు ఇవ్వాల్సి ఉంటుంది.

10. మహోన్నతుడైన అల్లాహ్ మనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాడు, ఇది మనకు గుర్తుండాలి. (--------)

11. "----------------" నేను చెప్పిందే చేయాలి అని భర్త అంటాడు, నా మాటే నెగ్గాలి అని భార్య అంటుంది, కాదు కాదు కేవలం అల్లాహ్ మరియు దైవప్రవక్త ﷺ మాటే చెల్లాలి.

అల్లాహ్ మనల్ని చూస్తున్నాడు అనే భావన, మనల్ని అత్యాచారం నుండి ఆపుతుంది.

12. "---------------" పెళ్ళిలో అనేక అసత్యాలు చెప్పబడతాయి, సత్యాన్ని దాచిపెడతారు – రంగు, రూపం, దైవభీతి ఇత్యాది. కాని ఎలాంటి లోపం అయినా తెలియజేయాలి, నష్టం వాటిల్లిననూ సరే. దీని వల్ల పనులు సరి అవుతాయి, చెడిపోవు.

## పెళ్లి కేవలం అర్ధ గంట కార్యం :

1. ఖాజీ ద్వారా paper work ముందుగానే పూర్తి చేసుకున్నచో, కేవలం అర్ధ గంటలో పెళ్లి తతంగం ముగుస్తుంది.

2. (పెళ్ళికూతురు తరఫు) పెళ్లి పెద్ద అంగీకారం, ఇద్దరు

సాక్షులు, వధూవరుల అంగీకారం, ఇవన్నీ కేవలం అర్ధ గంటలో పూర్తి అవుతాయి.

3. ఇంషా అల్లాహ్ కేవలం అర్ధ గంటలో పెళ్లి కార్యాలు ముగించవచ్చు.

## పెళ్లికి ముందు మరియు తరువాత జరిగే తప్పులు :

## పెళ్ళికి ముందు జరగకూడని తప్పులు :

1. తప్పుడు ఆచారాలు (సాన్చక్, మెహంది ....)

2. వరకట్నం

3. అసత్యం (సాధారణంగా వధూ వరుల సామర్ధ్యం గురించి).

4. ఫోటోలు (దీనిలో రూపురంగులను ఎక్కువ చేసి చూపిస్తారు).

5. దుబారా ఖర్చు.

6. షిర్క్, బిదత్ మరియు హరాం పనుల నుండి ఎల్లప్పుడూ దూరంగా ఉండాలి.

7. దైవదాసుల హక్కులను నెరవేర్చాలి.

## పెళ్లి సమయంలో చేయకూడని కార్యాలు :

1. ఫోటోలు తీయడం.

2. నృత్యం.

3. పాటలు.

4. సంగీతం.

5. పెళ్లి కొడుకు బంగారం ధరించడం.

6. మద్యం సేవించడం.

7. పురుషులు స్త్రీల మరియు స్త్రీలు పురుషులను అనుకరించడం.

8. స్త్రీ పురుషులు కలసిపోవడం.

9. దుబారా ఖర్చు.

## పెళ్లి తరువాత గుర్తుపెట్టుకోవాల్సిన విషయాలు :

1. వలీమా (విందు) చేయడం.

2. సంసారిక హక్కు నెరవేర్చడం.

3. బంధువుల హక్కులు నెరవేర్చడం.

4. అన్ని రకాల బంధువులతో ఉన్నతంగా మెలగడం.

5. మహ్రం మరియు మహ్రం కాని వారితో ఇస్లామీ విధానంగా మెలగడం.

6. పరదా తప్పనిసరిగా పాటించాలి.

## ఆలోచించాల్సిన విషయాలు మరియు పాఠాలు :

మనము సులువైన దాన్ని కష్టతరం చేసుకున్నాము. పెళ్ళిలో అనవసర ఆచారాలు పాటించి, దుబారా ఖర్చు చేసి తీసుకున్న అప్పును తీర్చడానికి అనేక సంవత్సరాలు కష్టపడటం.

**ప్రశ్నలు :**

- పెళ్లి విధానాలు మరియు షరతులు ఇస్లామీయ చట్ట ప్రకారం వివరించండి?
- భార్యాభర్తల హక్కులు ఆధారాలతో తెలియజేయండి?

**కొన్ని ముఖ్య అంశాలు**

ఒకవేళ తల్లిదండ్రులు సున్నత్ మరియు సిఫారసు చేయబడ్డ విషయాల నుండి ఆపితే, వారికి విధేయత చూపాలా?

తల్లిదండ్రుల విధేయతను షరీయత్ (ఇస్లామీ చట్టం) అనివార్యం చేసింది. అలాగే వారి అవిధేయతను హరాం (అధర్మం) చేసింది. కాని తల్లిదండ్రుల విధేయత షరతులతో కూడి ఉన్నది. అది ఎలాగంటే, తల్లిదండ్రులు న్యాయమైన, ధర్మమైన విషయం చెబితే దాన్ని పాటించాలి, కాని అల్లాహ్ మరియు దైవప్రవక్త ﷺ కు విరుద్ధమైన ఆజ్ఞ ఇస్తే, తల్లిదండ్రుల ఆజ్ఞను నిరాకరించాలి మరియు అల్లాహ్, దైవప్రవక్త ﷺ కు విధేయత చూపాలి.

**షరతులు**

1. వారి విధేయత అనుమతించబడ్డ పనుల్లో చేయాలి. వారించబడ్డ పనుల్లో చేయరాదు.

2. ఏ విషయాలకైతే ఆజ్ఞాపిస్తున్నారో దానిలో వారి లాభం లేదా షరయీ అవసరం ఉండాలి.

3. ఆదేశించబడిన విషయంలో సంతానానికి నష్టం వాటిల్లకూడదు.

పిల్లలు తల్లిదండ్రుల విధేయతతో పాటు నవాఫిల్ మరియు ముస్తహబాత్ ను కూడా చేయాలి.

## పరిపక్వత (యుక్త వయసు) నిదర్శనాలు

బాలుడు మరియు బాలిక యుక్త వయసుకు చేరిన నిదర్శనాలు కానవస్తాయి. బాలుడు పరిపక్వత చెందాడనడానికి మూడు నిదర్శనాలు ఉన్నాయి, అవి :

1. మణి రావడం.

2. మర్మాంగాల చుట్టూ ఘనమైన వెంట్రుకలు రావడం.

3. పదిహేను సంవత్సరాల వయసుకు చేరడం.

4. బాలికకు ఈ మూడు నిదర్శనాలతో పాటు మరో నిదర్శనం కూడా కానవస్తుంది, అది ఏమిటంటే – బాలికకు ఋతుస్రావం మొదలవుతుంది.

ఇవన్నీ వెలువడటం షరతు కాదు. ఇందులో నుంచి ఒకటి వెలువడినా సరే. **(అష్ షర్హుల్ ముమత్తీ:202/6)**

## ఫర్జ్ నమాజ్ సామూహికంగా చేసేటప్పుడు తల్లిదండ్రులు పిలిస్తే :

తల్లిదండ్రుల పిలుపుకు జవాబు ఇవ్వడం కన్నా, ఫర్జ్ నమాజ్ దాని నిర్ధారిత సమయంలో చేయడం అనివార్యం. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజిఅల్లాహుఅన్హు కథనం, నేను దైవప్రవక్త ﷺ ను, ధర్మంలో (ఇస్లాంలో) ఏ కార్యం ఉత్తమమైనది అని అడిగాను. ఆయన ﷺ ప్రవచనం : “నిర్ధారిత సమయంలో నమాజ్ చేయాలి.” దాని తరువాత అని నేను అడిగాను. “తల్లిదండ్రులతో ఉత్తమంగా వ్యవహరించాలి,” అని దైవప్రవక్త ﷺ అన్నారు. దాని తరువాత అని నేను మళ్ళీ అడిగాను. “దైవమార్గంలో పోరాడాలి,” అని జవాబిచ్చారు. ఆ తరువాత నేను దైవప్రవక్త ﷺ ను ఇంకా ఏమీ అడగలేదు. కాని అడిగితే ఆయన దానికి సమాధానమిచ్చేవారు. **(సహీహ్ బుఖారీ:2782)**

ఇమాం అహ్మద్ రహిమహుల్లాహ్ : సామూహిక నమాజు చేయడం మరియు హజ్ తొందరగా చేయడం, తల్లిదండ్రుల కోసం వదలరాదు. కాని నఫిల్ (ఐచ్ఛిక) నమాజు పై తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

## జ్ఞానం అర్జించడానికి తల్లిదండ్రులు అనుమతి తీసుకోవాలి :

- రెండు రకాల జ్ఞానం (విద్య) ఉంది. ఫర్జ్ ఎ ఐన్ (అనివార్యపు) విద్య – అఖీదా సరిచేయడం, సరిఅయిన విధంగా ఆరాధన చేయడం మరియు ప్రాపంచిక కార్యాల్లో హలాల్ మరియు హరాం ల మధ్య వ్యత్యాసం చేయడం. విద్యలోని రెండో రకం, ఫర్జ్ ఎ కిఫాయా (అభ్యసిస్తే మంచిది) – అన్ని ధార్మిక విషయాలను వివరంగా ఆధారాలతో తెలుసుకోవాలి.
- ఫర్జ్ ఎ ఐన్ (అనివార్యపు విద్య) గురించి తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి కాదు. ఒకవేళ వారు నిరాకరించిననూ, వారికి విధేయత చూపించాల్సిన అవసరం లేదు. అదే ఫర్జ్ ఎ కిఫాయా విద్య కోసం తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి.
- షరయీ విద్య (ఇస్లామీ విద్య) తో ఘ్రుణ కారణంగా తల్లిదండ్రులు నిరాకరిస్తే, వారికి అవిధేయత చూపవచ్చు.
- విద్య అభ్యసించడానికి దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తే, తల్లిదండ్రులను చూసుకోవడానికి ఎవరూ లేని స్థితిలో, వారి అనుమతి అనివార్యం.

## తల్లిదండ్రులకు అవిధేయత చూపమని భర్త ఆదేశిస్తే ఏం చేయాలి? (షేఖ్ సాలెహ్ అల్ ఫౌజాన్ హఫిజహుల్లాహ్)

తల్లిదండ్రుల సేవ చేయకూడదని భర్త ఆదేశిస్తే, ఈ విషయంలో భర్త ఆజ్ఞను శిరసావహించకూడదు. ఎందుకంటే భర్త హక్కు కన్నా తల్లిదండ్రుల హక్కు పెద్దది. అంతేకాదు, అల్లాహ్ హక్కు తరువాత తల్లిదండ్రుల హక్కు వస్తుంది. మరియు తల్లిదండ్రుల అవిధేయత పెద్ద అపరాధం. ------------------------------------------------------------- **(ముస్నద్ అహ్మద్:66/5, అల్ సిల్సిలతుల్ సహీహా:179, సహీహుల్ జామె:7520), ----------------------(సహీహ్ బుఖారీ:7527).**

### వృద్ధుల ఆశ్రమం (Old Age Home)

- ఇస్లాంలో వృద్ధుల మరియు పెద్ద వయసు వారి స్థానం చాలా గొప్పది. క్రింద ఆ విషయాలు తెలిజేయడం జరిగింది :
- మేము సృష్టించిన ఎన్నో సృష్టితాలపై వారికి ఆధిక్యతను ఇచ్చాము. **(సూరా బనీ ఇస్రాయీల్:70)**. ఈ ఆయతులో వృద్ధులు సూచించబడ్డారు.
- “అటుపిమ్మట, విశ్వసించి పరస్పరం సహనబోధ చేసుకుంటూ, ఒండొకరికి దయా దాక్షిణ్యాల

గురించి తాకీదు చేసుకునేవారై పోవాలి." **(సూరా అల్ బలద్:17-18, సహీహ్ ముస్లిం:2586)**

- ఇస్లామీ సమాజం సహజమైన సమాజం. **(అల్ తర్గీబ్ వల్ తర్హీబ్:2623, సహీహ్ ముస్లిం:2699)**
- షరీయత్ (ధర్మాన్ని) పాటించే వృద్ధుల స్థానం అల్లాహ్ వద్ద చాలా ఉత్తమమైనది. **(ముస్లిం:2682)**
- దైవప్రవక్త ﷺ ప్రవచనం : మీరు దీనిపై ఎందుకు ఆశ్చర్యపడుతున్నారు? ఇస్లాం ధర్మంపై నిలకడగా పెద్ద వయస్సు పొందినవాడు అందరికంటే ఉత్తముడు. **(ముస్నద్ అహ్మద్:1404)**
- వృద్ధులను గౌరవించడం ఇస్లామీ సమాజపు గుర్తింపు. **(సునన్ అబూ దావూద్:4853)**

## ఇస్లాం ధర్మంలో వృద్ధులను చూసుకునే కొన్ని సూచనలు :

- తల్లిదండ్రులతో ఉత్తమ రీతిలో వ్యవహరించాలి అని ఆజ్ఞాపించబడింది, ప్రత్యేకంగా వారు వృద్ధాప్యానికి చేరినప్పుడు. **(సూరా బనీ ఇస్రాయీల్:23, సహీహ్ బుఖారీ:527)**
- తల్లిదండ్రుల మరణం తరువాత వారి మిత్రులతో ఉత్తమ ప్రవర్తన. **(అల్ సిల్సిలతుల్ సహీహా:2303)**
- పూర్వపు పుణ్యపురుషులు దీన్ని ఎంతగా ప్రాధాన్యత ఇచ్చే వారంటే, వారు దూరపు

ప్రదేశాలకు పయనించి, తల్లిదండ్రుల మిత్రులను కలిసి పరామర్శించేవారు. **(ముస్నద్ అహ్మద్:26998)** అంటే ఇస్లామీ సమాజంలో వృద్ధులను కలిసి, వారి బాగోగులు చూడడాన్ని ఇస్లాం ప్రబోధించింది.

- దీనికి విరుద్ధంగా ఇస్లాంను పాటించని సమాజంలో వృద్ధులను భారంగా భావిస్తారు. జర్మనీ దేశంలోని ఒక విభాగం 1993 రిపోర్ట్ ప్రకారం, 440000 వృద్ధులు తమ బంధువుల, సంబంధీకుల ద్వారా యాతన అనుభవిస్తున్నారు.

## భార్యను ఇండియా లో వదలిపెట్టి భర్త వేరే దేశంలో ఎన్ని నెలలు ఉండాలి?

షేఖ్ ఇబ్నె ఉసైమిన్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు : "శాంతి భద్రతకు అపాయం లేని చోట ఉంటే, భర్త భార్యను వదలి విదేశాలకు వెళ్ళడంలో ఎలాంటి తప్పు లేదు. అలాగే భార్య 6 నెలల కన్నా ఎక్కువ రోజులు ఉండే అనుమతి ఇస్తే, భర్త బయట ఉండడంలో ఎలాంటి తప్పు లేదు. కాని భార్య తన హక్కును కోరి భర్తను తిరిగి వచ్చేయాలి అని అంటే, 6 నెలల కన్నా ఎక్కువ బయట ఉండకూడదు.

కానీ ఏదైనా బలమైన కారణం ఉంటే, ఉదాహరణకు – అనారోగ్యం లేదా వేరే ఏదైనా కారణం ఉంటే, ప్రత్యేక షరతులు ఉన్నాయి.

మొత్తానికి ఇది భార్య హక్కు, ఆమె అనుమతిపై ఆధారపడి ఉంది. ఆమె అనుమతించి, శాంతి భద్రతలు గల సమాజంలో ఉంటే, భర్తపై ఆమెకు దూరంగా ఉండడంలో ఎలాంటి దోషం లేదు. **(ఫతావా అల్ ఉలమా ఫీ అశ్రతున్ నిసా:106)**

షేఖ్ ఇబ్నె బాజ్ రహిమహుల్లాహ్ ఇలా అన్నారు : "భర్త భార్యకు దూరంగా ఉండే విషయంలో ఎలాంటి నిర్ధారిత సమయం లేదు. కాని భర్త భార్య విషయంలో అల్లాహ్ కు భయపడుతూ ఉండాలి, ఆమె చెడు దారులకు లోనయ్యే అంత సమయం ఆమెకు దూరంగా ఉండరాదు. ఉత్తమమైనది ఏమిటంటే, భర్త భార్యతో కలిసి ఒకే చోట ఉండి, పని చేయాలి లేదా వ్యాపారం చేయాలి. ఇలా వీలు కానిచో, ఒక నిర్ధారిత సమయంలో భార్య వద్దకు వస్తూ ఉండాలి. ఉమర్ రజిఅల్లాహుఅన్హు గారు దైవమార్గంలో పోరాడే వారిని (ముజాహిదీన్ లను) 6 నెలల కాలాన్ని నిర్ధారించారు. పరిస్థిని బట్టి సమయాన్ని నిర్ధారించాలి అని కొందరు ఉలమాలు అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా నేటి అశాంతి, అభద్రత కాలంలో, భర్త భార్యకు ఎంత దగ్గరగా ఉంటే అంత మంచిది. భర్త భార్యను వదలి వెళ్ళేటప్పుడు శాంతి భద్రతలు ఉన్న చోట, భార్య మహ్రం (దగ్గరి బంధువులు) వద్ద వదలి వెళ్ళాలి.

## తల్లిదండ్రులు మరియు సోదరుల విధేయత పై భర్త విధేయత ప్రధానమైనది

ఖుర్‌ఆన్ మరియు సున్నత్ ప్రకారం భర్తకు భార్యపై చాలా హక్కులు కలిగి ఉన్నాయి. భార్య భర్తకు విధేయంగా ఉండాలి మరియు ఉత్తమ రీతిలో మెలగాలి అని ఆజ్ఞాపించబడింది. భార్య తన తల్లిదండ్రులు మరియు సోదరుసోదరీమణులపై తన భర్తకు ప్రాముఖ్యత ఇవ్వాలి అని ఆజ్ఞాపిచబడింది. భర్త  భార్యకు స్వర్గం లేదా నరకం అవుతాడు. **(సూరా నిసా:34, సహీహ్ బుఖారీ:4899)**

## సరి అయిన పరదా లక్షణాలు

పరదా షరతులు :

1. చూపించబడే భాగాలు తప్ప మిగతా శరీరమంతా కప్పి ఉంచాలి. **(అల్ అహ్జాబ్:59)**

2. ఈ ఆయతులో అపరిచిత పురుషుని ముందు శరీర

భాగాలన్నీ కప్పి ఉంచాలి అని ఉంది. కాని అనుకోకుండా ఏదైనా భాగం కనిపించిన వెంటనే దాన్ని కప్పుకుంటే తప్పులేదు.

3. పరదా చేసిన వస్త్రమే చాలా అందంగా ఉండకూడదు. **(సూరా అహ్జాబ్:33)**

4. పరదా వస్త్రం దట్టంగా ఉండాలి. **(సహీహ్ ముస్లిం:2128)**

5. పరదా వస్త్రం వదులుగా ఉండాలి, శరీరానికి అతుక్కుని ఉండకూడదు – దీని వల్ల శరీర భాగాలు కనిపించే అవకాశం ఉంది. **(అల్ అహాదీస్ అల్ ముఖ్తారహ్:441/1)**

6. పరదా వస్త్రానికి సువాసన పూయకూడదు. **(సహీహ్ ముస్లిం:444)**

7. పరదా వస్త్రం పురుషులు ధరించే వస్త్రంలా ఉండకూడదు. **(సహీహ్ బుఖారీ:5886)**

8. పరదా వస్త్రం అవిశ్వాసుల స్త్రీలు ధరించే వస్త్రంగా ఉండకూడదు. **(సునన్ అబూ దావూద్:4031)**

9. పరదా వస్త్రం గొప్పలు చాటే విధంగా ఉండకూడదు. **(సహీహ్ ఇబ్న్ మాజహ్:2922)**

**నోట్ :** షేక్ బిన్ బాజ్ గారి అభిప్రాయం ప్రకారం, మహ్రం కాని వారి ముందు ముఖం కప్పడం స్త్రీ కొరకు తప్పనిసరి.

షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ గారి అభిప్రాయం ప్రకారం, స్త్రీ తన ముఖాన్ని రెండు షరతులతో కప్పకుండా ఉంచవచ్చు :

1. స్త్రీ భద్రత గట్టిగా ఉన్నప్పుడు (ఈ షరతు భారత దేశంలో వర్తించదు, ఎందుకంటే ఇక్కడ ప్రతి అర్ధ గంటకు ఒక బలాత్కారం జరుగుతుంది).

2. స్త్రీ తన ముఖంపై అలంకరణ చేయని సమయంలో.

షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ముఖం కప్పడం (సిఫారసు చేయబడిందన ముస్తహబ్ అన్నారు. షేఖ్ అనీస్ తాహెర్ ఇండోనేషి, మదీనా విశ్వవిద్యాలయంలోని గురువు గారి భార్య, షేఖ్ అల్బానీ గారి భార్య ముఖాన్ని కప్పి ఉంచే వారని సాక్ష్యమిచ్చారు. అది కూడా బెడ్షీట్ లాంటి దట్టమైన వస్త్రంతో.

భారత దేశంలో ముఖాన్ని కప్పకుండా ఉంచే అనుమతి దొరకడం కష్టం. ఏ సమాజంలోనైతే గట్టి భద్రతా ఉంటుందో మరియు పురుషులు చూపులు క్రింద ఉంచే వారై ఉంటారో, అలాంటి ప్రదేశంలో షేఖ్ అల్బానీ ఫత్వా ప్రకారం అనుమతి ఇవ్వవచ్చు. కాని అనేక మంది ఉలమాలు దీన్ని అంగీకరించలేదు.

## సంపాదించే భార్య పోషణ కూడా భర్తపై ఉంటుంది

భార్య పోషణ భర్త పై అనివార్యం. అది అతని స్థోమతకు తగ్గట్టుగా ఉండాలి. భర్త భార్యను తన ఖర్చులు చూసుకోమని అనలేడు, భార్య ఎంత ధనికురాలైనా సరే. కాని భార్య ఇష్టపూర్వకంగా తన ఖర్చు తాను చేసుకుంటే ఎలాంటి దోషం లేదు.

## పెళ్ళికి ముందు భార్య పని చేస్తానని షరతు పెడితే, భర్త ఒప్పుకున్నప్పుడు

ఒకవేళ భార్య పెళ్ళికి ముందే పని చేస్తానని షరతు పెడితే, దాన్ని భర్త అంగీకరిస్తే, పెళ్లి తరువాత అతడు ఆమెకు పని చేసే అనుమతి ఇవ్వాలి. కాని పని చేసే చోటు మారిపోతే (హరాం అయిపోతే) భర్త భార్యను ఆపవచ్చు. **(సహీహ్ బుఖారీ:2572)**

## భార్య కోసం వేరే నివాసం ఏర్పాటు చేయడం భార్య హక్కులో వస్తుందా?

భార్య కోసం నివాసం ఏర్పాటు చేయడం భర్త బాధ్యత. అది కూడా అతని స్తోమతకు తగ్గట్టుగా. భార్య తనతో పాటు ఇతరులను ఉంచడానికి నిరాకరిస్తే, భర్త ఆమె మాట వినాలి. ఉదాహరణకు – భర్త తన తల్లిదండ్రులను లేదా మరో భార్య సంతానాన్ని ఆమె అనుమతి లేకుండా ఉంచలేడు. ఒకవేళ భర్త తల్లిదండ్రులను చూసుకునే వారు ఎవరూ లేనిచో, అలాంటి స్థితిలో భార్య భర్త తల్లిదండ్రులను చూసుకోవాలి. భర్త తల్లిదండ్రులను చూసుకోవడం, భర్తతో ఉత్తమ వ్యవహారం చేయడానికి సమానం.

## భర్త అనుమతి లేకుండా భార్యను ఆమె ఇంటివారు తీసుకువెళ్ళడం

భర్త అనుమతి లేకుండా భార్య ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదు. దీని గురించి కొందరు విద్యావేత్తలు భర్తకు అవిధేయత తో పోలుస్తారు. దీని గురించి ఖుర్ఆన్ లో కూడా తెలియజేయబడింది. కాని ఏదైనా గట్టి కారణం ఉంటే, ఇంటి బయటకు వెళ్ళవచ్చు.

## ఇంటి ఖర్చుల్లో భర్త భార్య సహాయాన్ని స్వీకరించకూడదు

తన భార్య సంపాదనను ఖర్చు చేయడానికి మరియు ఆమె సహాయం తీసుకోవడానికి నిరాకరించే భర్తలు చాలా తక్కువ. ఇలా చేయడం వల్ల భర్త భార్యపై ఉన్న బాధ్యతను సరిగ్గా నెరవేర్చిన వాడవుతాడు. అల్లాహ్ కూడా ఇలాగే చేయాలని ఖుర్ఆన్ లో ఆదేశించాడు. కాని భార్య ఇష్టపూర్వకంగా భర్తకు తోడ్పడితే, ఎలాంటి తప్పు లేదు. **(సూరా నిసా:4)**

## భర్త నమాజ్ ఫజర్ వదలిపెడుతాడని తెలిసి ఉంటే, భార్య సంభోగానికి నిరాకరించవచ్చా?

అల్లాహ్ కు విధేయత చూపే విషయంలో భార్య భర్త హక్కును నిరాకరించవచ్చు. అతణ్ణి చెడుల నుండి కాపాడే ప్రయత్నం చేయాలి. కాని ఈ విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. భర్త సంభోగం చేద్దామంటే, నిరాకరించడం

సరికాదు. అతడు (ఫజర్ నమాజు వదలిపెడ్తాడని) తప్పు చేస్తాడని తెలిసిననూ, నిరాకరించకూడదు. ఎందుకంటే ప్రతి ఒక్కరిని వారి కార్యాల గురించి అడగడం జరుగుంది. ఎవరి కార్యాల గురించి వారినే ప్రశ్నించడం జరుగుతుంది, ఇతరులను అడగడం జరుగదు.

## భార్య పరదా చేయడం తప్పనిసరి అనుకోనిచో, అప్పుడు భర్త ఆమెను పరదా పాటించమని బలవంతం చేయవచ్చా?

ఉలమాల నిరూపించబడ్డ కథనం ప్రకారం, స్త్రీ అపరిచిత వ్యక్తి ముందు ముఖాన్ని కప్పుకొని ఉండాలి. భర్తపై తన భార్యాపిల్లల రక్షణ భారం ఉంది, కావున అతడు వారిని హరాం నుండి కాపాడాలి. కావున భర్త భార్యను పరదా చేయమని మరియు ముఖాన్ని కప్పి ఉంచమని ఒప్పించాలి. ఆమె నిరాకరించినచో, ఆమెపై వత్తిడి చేయాలి. భార్య ఈ విషయంలో భర్తకు విధేయత చూపాలి.

## స్త్రీ ఇంట్లో తన పిల్లల ముందు ధరించాల్సిన వస్త్రాలు

తన పిల్లల (బాలురు, బాలికల) ముందు స్త్రీ (సతర్) పూర్తి శరీరాన్ని దాయాలి. కేవలం కనిపించే భాగాలు తప్ప. ఉదాహరణకు – ముఖం, రెండు చేతులు, రెండు కాళ్ళు, తల, తల వెంట్రుకలు మరియు మెడ. స్త్రీ తన పిల్లల

ముందు తన ఛాతి, భుజాలు మరియు ఇలాంటి అవయవాలు చూపించకూడదు, వారు మహ్రం అయినా సరే.

ఇంట్లో స్త్రీ సతర్ విషయానికి వస్తే, పూర్తి శరీరం సతర్ లో వస్తుంది. ఆమె దుస్తులు చాలా బిగువుగా ఉండకూడదు. దీనివల్ల ఆమె అవయవాలు కనిపించే అవకాశం ఉంటుంది. తల్లి మరియు కూతురు, కొడుకు ఏడవ ఏట నుండి అతని ముందు శరీరాన్ని కప్పుకొని ఉండాలి.

## అత్తను గౌరవించాలి

భర్త తన భార్య బంధువులతో ఉత్తమంగా వ్యవహరించాలి. ప్రత్యేకంగా అత్త ముందు అన్యోనంగా ఉండాలి. దీని కారణంగా భార్యాభర్తల్లో ప్రేమానురాగాలు పెరుగుతాయి మరియు సాంసారిక జీవితం మంచిగా ఉంటుంది. దైవప్రవక్త ﷺ ప్రవచనం : "తమ ఇంటి వారి కోసం ఉత్తముడైన వాడు మీలో అందరికంటే ఉత్తముడు మరియు నేను మీ అందరిలో కెల్లా నా ఇంటివారికి ఉత్తముణ్ణి." **(సునన్ తిర్మిజి:3895).**

దైవప్రవక్త ﷺ ఉదాహరణ మన ముందు ఉంది. దైవప్రవక్త ﷺ ఖదీజా రజిఅల్లాహుఅన్హా మరణం తరువాత ఆమె స్నేహితురాళ్ళతో చాలా గౌరవంగా మెలిగేవారు. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే, భార్య బంధువులు మరియు స్నేహితులను గౌరవించాలి, ఆదరించాలి. దీనిలో భార్య గౌరవం మర్యాద ఇమిడి ఉన్నాయి.

## అల్ బిర్ర్ (అఖీదా, ఆమాల్, ఫరాయేజ్, నవాఫిల్ – విశ్వాసం, కార్యాలు, అనివార్యమైనవి, ఐచ్ఛికమైనవి) ను స్వీకరించడం

అల్ బిర్ర్ అనగా పుణ్యాలు రెండిటిపై ఆధారపడి ఉంటాయి. విశ్వాసానికి సంబంధించినవి మరియు కార్యాలకు సంబంధించినవి. 'లైసల్ బిర్ర అన్ తువల్లూ వుజూహకుం' – రెండు రకాల పుణ్యాలపై ఆధారపడి ఉన్నాయి. దీని కారణంగానే దైవప్రవక్త ﷺ గారిని దీని (బిర్ర్) గురించి అడిగినప్పుడు, ఆయన ﷺ ఈ ఆయతునే పఠించారు. ఎందుకంటే, ఈ ఆయతులో - విశ్వాసం, కార్యాలు, అనివార్యమైనవి, ఐచ్ఛికమైనవి – అన్నీ ఉన్నాయి. **(తఫ్సీర్ తబ్రీ:94/2)**

"బిర్ర్' అంటే సత్యం కూడా అవుతుంది, ఇది కూడా పుణ్యమే. దీని అర్థం విశాలం కూడా అవుతుంది.

## ఉఖూఖ్

ఇబ్నె అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు గారిని తల్లిదండ్రులపై ఉపకారం గురించి అడిగినప్పుడు, ఆయన ఇలా అన్నారు : ఉపకారం చాలా పెద్దది, ఏమని చెప్పను. ఉఖూఖ్ అర్థాన్ని తెలియజేయండి, అని ప్రజలు అడిగారు. అప్పుడు ఇబ్నె అబ్బాస్ రజిఅల్లాహుఅన్హు ఇలా అన్నారు : ఒకవేళ కొడుకు

తన తండ్రి వైపు తిరిగి, తన బట్టను విదిలిస్తే, ఆ బట్టపై ఉన్న ధూళి తండ్రిపై పడితే, ఇతడు ఆఖ్ (తల్లిదండ్రుల అవిధేయుడు)గా వ్రాయబడుతాడు.

## ఉత్తమ వ్యవహారం (సిలా రహ్మీ)

సిలా : కలిపే, జోడించే అర్థాలు, దీని వ్యతిరేక పదం త్రెంచడం.

రహం : వాస్తవానికి స్త్రీ రహం ను అంటారు. రహం పదం దయ, కరుణ కు వాడుతారు.

సిలా రహ్మీ అర్థం ఏమిటంటే, మనిషి తన బంధువులు మరియు ఆత్మీయులతో ఉత్తమంగా వ్యవహరించడం. వారితో నిమ్మళంగా వ్యవహరించాలి, వారి బాగోగులు తెలుసుకోవాలి. వారు మిమ్మల్ని నిరాకరించిననూ సరే. సిలా రహ్మీ ద్వారా మనిషి బంధువుల మధ్య ప్రేమానురాగాలు ఉత్పన్నమవుతాయి.

## విద్య అభ్యసించడం పెళ్ళికి ఆటంకమా, విద్య అభ్యసించడం ముఖ్యమా లేదా పెళ్లి ముఖ్యమా?

వాస్తవానికి విద్య అభ్యసించడం మరియు పెళ్ళిలో ఎలాంటి ఆక్షేపణ లేదు. విద్య అభ్యసించడం వల్ల పెళ్ళికి ఎలాంటి ఆటంకం లేదు. రెండిటినీ కలపవచ్చు, ఇది వారి

కోసం శ్రేయస్కరం. ఈ విషయంలో ప్రతి మనిషి అతని స్తోమతను బట్టి నిర్ణయం తీసుకోవాలి. ఎవరైతే తన మనోవాంఛలపై నిగ్రహం చేయగలడో, అతడు ముందు విద్య అభ్యసించి తరువాత పెళ్లి చేసుకోవాలి. మనోవాంఛలపై నిగ్రహం లేనివాడు, పెళ్ళికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది ప్రతి మనిషికి వేరుగా ఉంటుంది.

## పిల్లల శిక్షణ – చెక్ లిస్ట్

## పిల్లాడు జన్మించే ముందే అతని శిక్షణ మొదలవుతుంది.

వాస్తవానికి ప్రతి పిల్లాడి శిక్షణ అతని జన్మకు ముందే మొదలవుతుంది. (1) పుణ్యాత్ములైన జోడీని ఎంచుకోవాలి. దీని కోసం దుఆ చేయాలి. (2) పుణ్య సంతానం కోసం కూడా దుఆ చేయాలి.

## సంతానం కలిగాక తల్లిదండ్రుల హక్కులు

1. షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ప్రకారం, అప్పుడే పుట్టిన బిడ్డకు కుడి చెవిలో అజాన్ ఇవ్వడం మరియు ఎడమ చెవిలో ఇఖామత్ ఇవ్వడం సరి కాదు. (----------)

2. షేఖ్ ఇబ్న్ బాజ్ రహిమహుల్లాహ్ ప్రకారం, అప్పుడే పుట్టిన బిడ్డ కుడి చెవిలో అజాన్ ఇవ్వాలి. (ఇందులో ఉల్లేఖించిన హదీసు ప్రామాణికమైనది కాదు. ఇందులో భిన్నమైన వాదనలు ఉన్నాయి. ఎడమ చెవిలో ఇఖామత్

ఇచ్చే విషయానికి వస్తే, దీని హదీసు చాలా చాలా అప్రమాణితమైనది. అంతే కాదు, దీనిని (ఈ హదీసును) మానవుని కల్పన అని అన్నారు. **(ఇర్వాహ్ అల్ ఘలీల్:651/6)**

3. తహ్నీక్, పుణ్యాత్ముడైన వ్యక్తి ద్వారా చేయించాలి.

4. కొడుకు, కూతురు పుట్టుకపై అఖీఖా ద్వారా అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేయాలి.

5. తల వెంట్రుకలు గొరగాలి.

6. మంచి పేరు పెట్టాలి (నామకరణం చేయాలి).

7. సున్నతి చేయించాలి.

8. శిశువు వయసు ప్రకారం వారి ఆహారం అమర్చాలి.

9. పిల్లల కోసం దుస్తులు ఏర్పాటు చేయాలి.

10. మంచి నివాసం ఏర్పరచాలి.

11. పిల్లల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి.

12. పిల్లల మధ్య న్యాయం చేయాలి.

13. ఇంటిలో ఆనందదాయకమైన వాతావరణం ఉంచాలి.

## పిల్లల మానసిక శిక్షణ

1. అఖీదా తౌహీద్ జ్ఞానం.

2. జీవితం గడిపే విధానం నేర్పాలి.

a. తినే త్రాగే విధానం.

b. పడుకునే విధానం.

c. మరుగుదొడ్డికి వెళ్ళే విధానం.

d. ఊదడం మరియు ఆవలింత తీసుకునే విధానం.

e. సలాం చేసే విధానం.

f. సంభాషించే విధానం.

## దుఆ చదివే అలవాటు వేయాలి

దుస్తులు ధరించే దుఆ, ఇంట్లో ప్రవేశించే మరియు బయటకు వెళ్ళేటప్పటి దుఆ, అద్దంలో చూసేటప్పటి దుఆ, ఉపవాసం విరమించే దుఆ ఇత్యాది.

## ఆరాధన ఆజ్ఞ

1. వజూ చేసే విధానం మరియు దాని దుఆ.

2. మిస్వాక్ ప్రాముఖ్యత.

3. నమాజ్ ప్రాముఖ్యత మరియు దాని విధానం.

4. నమాజ్ అయిపోయాక చదివే అజ్కార్ (దుఆలు).

## పిల్లలకు ఆచారాల, మర్యాదల శిక్షణ

1. చెడు కార్యాలకు దూరంగా ఉంచాలి.

2. అసత్యంతో విరక్తి చెందేలా చేయాలి.

3. దొంగతనం, మోసం నుండి దూరంగా ఉండే శిక్షణ.

4. చెడు భాషకు (తిట్లు) దూరంగా ఉంచాలి.

5. పరస్పరం ప్రేమానురాగాలతో మెలిగే శిక్షణ.

6. ఒకరినొకరు అన్ని విషయాల్లో సహాయం చేసుకోవాలి అని బోధించాలి.

7. ప్రతి దాన్ని పరస్పరం పంచుకునే అలవాటు చేయాలి.

8. సరి అయిన సమయానికి పడుకునే లేచే అలవాటు చేయించాలి.

9. పెద్దలను గౌరవించడం మరియు చిన్నవారిపై ప్రేమానురాగాలు కురిపించే అలవాటు చేయాలి.

10. తినే త్రాగే విషయాల్లో దుబారా చేయకూడదు.

11. 7 సంవత్సరాల వయసు తరువాత కొడుకు కూతురు పడకలను వేరు చేయాలి.

## పిల్లల సామాజిక శిక్షణ

1. తల్లిదండ్రుల హక్కు నుండి ప్రారంభించాలి.

2. బంధువుల హక్కుల గురించి తెలియజేయాలి.

3. మిత్రులతో మెలిగే విధానాన్ని తెలియపరచాలి.

4. నేటి ఉపద్రవ కాలంలో మిత్రులను మంచి వైపు మార్గదర్శకం చేయాలి.

5. తోటి వారి హక్కులను తెలియజేయాలి.

6. ఆటల విషయంలో మార్గదర్శకం చేయాలి.

7. దారిలోని మర్యాదలను తెలియజేయాలి.

8. అగత్యపరుల, పేదల హక్కులు బోధించాలి.

9. అతిథులు ప్రత్యేకంగా తల్లిదండ్రుల మిత్రులను గౌరవించాలి, ఆదరించాలి.

10. భర్త హక్కులు తెలియజేయాలి.

11. వృద్ధులతో ఉత్తమంగా మెలిగే విధానం తెలపాలి.

12. ఉలమా పట్ల గౌరవాన్ని నేర్పాలి.

## బాలికల శిక్షణ

1. బాలికలకు పరదా గురించి ఆజ్ఞాపించాలి.

2. ఇంటి నుండి బయటకు వెళ్ళే విధానం మరియు ఇంట్లో

ఉండే విధానాన్ని తెలియజేయాలి.

3. యుక్త వయసుకు చేరిన తరువాత మర్యాదలను బోధించాలి.

## పిల్లల విద్యాభ్యాసం మరియు శిక్షణ

1. విద్య ప్రాముఖ్యత.

2. శిక్షకులను గౌరవించడం.

3. విద్యను అభ్యసించే విధానం.

4. Modern Education హద్దులు మరియు షరతులు.

5. ఖుర్ఆన్ మజీద్ కంఠస్థం చేయడం.

6. హదీసులను కంఠస్థం చేయడం.

7. షరయీ విద్యను నేర్పించడం.

8. దుఆ, అజ్కార్ లను గుర్తు చేసుకోవాలి.

9. మంచి పాఠశాల ను ఎంచుకోవాలి.

10. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక.

11. చదువు పూర్తయ్యాక వారి భవిషత్తు గురించి ఉత్తమ సలహా ఇవ్వడం.

12. వారి career మార్గదర్శకం.

13. ఉద్యోగం, వ్యాపారం విషయంలో ఉత్తమ సలహా ఇవ్వాలి.

## మసాదిర్ మరియు మరాజి


1. సంతానం శిక్షణ – షేఖ్ ముహమ్మద్ మునీర్ ఖమర్ హఫిజహుల్లాహ్.

2. పిల్లల ఇస్లామీ శిక్షణ – మౌలానా ముహమ్మద్ అన్వర్ సలఫీ ఘఫరల్లాహు లహు.

3. తుహ్ఫతుల్ మౌలూద్ బ హుక్కాముల్ మౌలూద్ – హాఫిజ్ ఇబ్న్ ఖయ్యిం రహిమహుల్లాహ్.

4. తర్బియతుల్ ఔలాద్ ఫిల్ ఇస్లాం – షేఖ్ అబ్దుల్లాహ్ నాసెహ్ ఉల్వాన్ ఘఫరల్లాహు లహు.

5. ఇబ్రాహీం అలైహిస్సలాం బ హైసియత్ వాలిద్ – షేఖ్ దఫ్జల్ ఇలా ఘఫరల్లాహు లహు.

6. హం బచ్చో కీ తర్బియత్ కైసే కరే? షేఖ్ అన్సార్ జుబైర్ ముహమ్మది హఫీజహుల్లాహ్.

నోట్ : ఇది కేవలం చెక్ లిస్టు మాత్రమే. దీని ఆధారాలు మీకు ఈ పుస్తకంలోనే వేర్వేరు చోట్ల లభిస్తాయి.

ఆస్క్ ఇస్లాం పీడియా ద్వారా 'ఇస్లామిక్ స్టడీస్' లో మరికొన్ని వివరాలు ఆధారాలతో తెలుసుకోవచ్చు.

## ముస్తెలాహత్

| | | |
|---|---|---|
| 1 | నికాహ్ | నికాహ్ పదం అధ్యాయం ------- తో సంబంధించినది. దీని అర్థం "కూడబెట్టడం మరియు పెళ్లి చేయడం." (అల్ ఖమూస్ అల్ ముహీత్) ఇబ్నె హజర్ |

| | | |
|---|---|---|
| 2 | | రహిమహుల్లాహ్ గారి ప్రకారం నికాహ్ పదం గ్రాంథికంగా “కలవడం మరియు ఒకరిలో ఒకరు ప్రవేశించడం,” అని అర్ధం. షరాలో నిజమైన అర్ధం, వాస్తవంగా పెళ్ళి చేసుకోవడం మరియు సంభోగం చేయడం. (ఫత్హుల్ బారి) |
| 2 | ముతా | స్త్రీతో ఒక నిర్ధారిత సమయం వరకు పెళ్ళి చేసుకోవడాన్ని ముతా అంటారు. ఉదాహరణకు, రెండు రోజులు లేదా మూడు రోజులు ఇత్యాది.<br>ముతా ధార్మికం కాదు. |
| 3 | షింఘార్ | పదం షింఘార్ --------- కు సంబంధించినది. అధ్యాయం -------- (ఫతహ్) “కుక్క ఒక కాలు ఎత్తి మూత్రం చేయడం” (నస్ర్) “దేశ బహిష్కరణ చేయడం.”<br>ఎవరితోనైనా తన సోదరి లేదా కూతురి పెళ్ళి చేసేటప్పుడు, నీ సోదరితో లేదా నీ కూతురితో నా పెళ్ళి చేయాలి అని షరతు పెట్టడాన్ని నికాహ్ షిఘార్ అంటారు.<br>ఇలాంటి నికాహ్ ధార్మికం కాదు. |
| 4 | తలాఖ్ (విడాకులు) | గ్రాంథికంగా తలాఖ్ అంటే, “ముడి విప్పడం.” షరయీ అర్ధం : తలాఖ్, పెళ్ళి బంధాన్ని విప్పడాన్ని అంటారు. |

| | | |
|---|---|---|
| 5 | ఖులా | గ్రాంథిక పరిభాష: ఖులా పదం “ఖులా మరియు సవాబ్” (దుస్తులు తీయడం) ను అంటారు. ఇలా ఎందుకంటే, స్త్రీ పురుషుని కొరకు మరియు పురుషుడు స్త్రీ కొరకు దుస్తులు లాంటి వారు. (దీని ద్వారానే భార్యాభర్తలు వేరు అయిపోతారు, కావున దీన్ని ఖులా అంటారు).<br>ఇస్లామీ పరిచయం : ఖులాలో స్త్రీ మహర్ గా తీసుకున్న దాన్ని భర్తకు తిరిగి ఇచ్చివేసి వేరు అయిపోవాలి. |
| 6 | హలాలా | హలాలా పెళ్ళి అంటే, ఒక వ్యక్తి విడాకులు పొందిన స్త్రీతో కేవలం విడాకుల ఉద్దేశంతో వివాహమాడి, సంభోగం చేసి – ఇలా చేస్తే స్త్రీ మొదటి భర్తకు హలాల్ అయిపోతుంది. ఈ ఉద్దేశంతో పెళ్ళి చేసుకునే వాడిని “మహ్లిల్” (హలాలా చేసేవాడు) అంటారు మరియు ఎవరికోసం అయితే స్త్రీ ను హలాల్ చేస్తున్నాడో అతన్ని “-------” (మొదటి భర్త) అని అంటారు. దైవప్రవక్త ﷺ గారు ఇలాంటి హలాలా పెళ్ళిని నిషేధించారు. హలాలా ధార్మికం కాదు. |
| 7 | ఇయాలహ్ | గ్రాంథిక పరిభాష: “ఈలా” పదం ఆలా యూలి అధ్యాయంతో |

| | | |
|---|---|---|
| | | సంబంధించినది. దీని అర్ధం, "ప్రమాణం చేయడం." ఇస్లామీ పరిచయం : తన భార్యతో నాలుగు నెలల వరకు సంభోగం చేయనని భర్త ప్రమాణం చేయడం. |
| 8 | రజాత్ | తిరిగి కలవడాన్ని రజాత్ అంటారు. దీని అర్ధం భర్త జిహార్ లేదా తలాఖ్ రజయి తరువాత తిరిగి కలవడం. |
| 9 | జిహార్ | "జిహార్" పదం మాట తెలియడం ---------- కు సంబంధించినది. "నీవు నా తల్లి వీపుతో సమానం" అని భర్త తన భార్యను అనడాన్ని అంటారు. |
| 10 | లాన్ | పారిభాశికంగా లాన్ అంటే ------ కు సంబంధించినది. దీని అర్ధం, "ఒకరిపై ఒకరు లానత్ (శపించుట) చేయడం." భర్త తన భార్యపై అక్రమ సంబంధం నింద వేసినపుడు, భార్య దాన్ని ఒప్పుకోనిచో, మరియు భర్త ఆరోపణను వాపసు తీసుకోకపోతే, ఇలాంటి సమయంలో షరీయత్ నిర్ణయించిన విధానాన్ని లాన్ అంటారు. సూరా నూర్ లో ఇలా అనబడింది: ఎవరైనా తమ భార్యలపై (అక్రమ సంబంధం) నింద మోపి, దానికి స్వయంగా తాము తప్ప మరెవరూ సాక్షులు లేని పక్షంలో వారిలో ప్రతి ఒక్కరూ నాలుగు సార్లు అల్లాహ్ పై |

| | | |
|---|---|---|
| | | ప్రమాణం చేసి, తాను చెప్పేది నిజం అని పలకాలి (అదే వారి సాక్ష్యం). అయిదవసారి – 'ఒకవేళ తాను చెప్పేది అబద్ధమైతే తనపై అల్లాహ్ శాపం పడుగాక!' అని చెప్పాలి. ఇక ఆ స్త్రీ శిక్ష నుంచి బయటపడే మార్గం ఏమిటంటే, ఆమె నాలుగు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేసి, 'తన భర్త చెప్పేది అబద్ధం' అని పలకాలి. అయిదవసారి – 'ఒకవేళ అతను (తన భర్త) చెప్పేది నిజమైతే, తనపై అల్లాహ్ ఆగ్రహం పడుగాక!' అని చెప్పాలి. **(సూరా నూర్:6-9)** |
| 11 | ఖజఫ్ | |
| 12 | ఇద్దత్ | |
| 13 | ఇస్తెబ్రాహ్ | |
| 14 | రజాత్ | |
| 15 | హజానా | |
| 16 | నిఫ్ఖాత్ | |
| 17 | మీరాస్ | |
| 18 | తర్క్ | |
| 19 | హద్ | |
| 20 | హుఖూఖ్ వ ఫరాయేజ్ | |
| 21 | సిలా రహ్మా | |
| 22 | అల్ బిర్ర్ | |
| 23 | అస్రఫ్ | |

| | | |
|---|---|---|
| 24 | మహ్రం | |
| 25 | సుసర్ | |
| 26 | వసియత్ | |
| 27 | మీరాస్ | |